ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 54 పేజీలు : 10+4 వెల : 8.00



నన్ను అరెస్టు చేస్తే అమెరికాలో విధ్వంసమే: ట్రంప్
హత్యకేసులో చిలుక సాక్ష్యం.. దోషులకు జీవితఖైదు 5లో


## మొదటిసారి మోడీ కళ్లలో

# భయాన్ని చూశా


శనివారం న్యూఢిల్లీలో మీడియాతో రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 25:** సూరత్‌కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ చెప్పిన తీర్పు వెలువడిన మరుసటిరోజే రాహుల్ గాంధీని వాయనాడు ఎంపిగా అనర్హతవేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మొదటిసారిగా మీడియా ముందుకువచ్చారు. ఆదానితో ప్రధాని మోడీకి బిజెపికి ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలన్న తన పోరాటం ఇంతటితో ఆగదని, ప్రజలకోసం పోరాడుతూనే ఉంటానన్నారు. అందువల్లనే మోడీ ప్రభుత్వం ఇలాంటి పద్ధతులను అవలంభిస్తోందన్నారు. మొదటిసారిగా మోడీ కళ్లల్లో భయం కనిపిస్తున్నదని రాహుల్ పేర్కొన్నారు. అంతేకాకుండా తనను ఒబిసి కులాల వ్యతిరేకిని అని చిత్రించడం కూడా ఆదాని వ్యవహారంనుంచి ప్రజలను పక్కదారిపట్టించడానికేనని అన్నారు. తనపేరేమీ వీర్‌సావర్కర్ కాదని రాహుల్ అని క్షమాపణ చెప్పేప్రసక్తేలేదని ఆయన స్పష్టంచేస్తూ ఆదానికి డొల్లకంపెనీలున్నాయని తాను ఒక్కటే ప్రశ్న వేసానని, 20వేల కోట్లు పెట్టుబడులుపెట్టారని, ఈ సొమ్ము ఆదానిది కాదని, ఈ సొమ్ము ఎవరిదన్నదే తానుప్రశ్నించినట్లు రాహుల్ తెలిపారు. అంతేకాకుండా పార్లమెంటులో తాను ఆధారాలను ప్రస్తావించానని ఆదానికి ప్రధాని నరేంద్రమోడీకి ఉన్న సాన్నిహిత్యంపై రుజువులు చూపానని ఆయన అన్నారు. అయితే తన వ్యాఖ్యలు, ప్రసంగాలను రికార్డులనుంచి తొలగించారని స్పీకర్‌కు తాను సమగ్రలేఖను కూడా రాసినట్లు తెలిపారు. ≫2

రూ.20వేల కోట్ల పెట్టుబడులు ఎవరివి?

**అదానీకి డొల్లకంపెనీలు లేవా?**

నాపేరేమీ వీర్‌సావర్కర్ కాదు గాంధీ..

మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత రాహుల్

## నేడు మహారాష్ట్రకు

# సిఎం కెసిఆర్



### లోహా పట్టణంలో బిఆర్ఎస్ బహిరంగ సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి25:** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కంధార్ నియోజకవర్గం లోహా పట్టణంలో 26న బిఆర్ఎస్‌అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగసభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బైల్ బజార్‌లో 15 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణం ముస్తాబవుతున్నది. ప్రధాన రహదారులను గులాబీతోరణాలు,భారీ హోర్డింగ్‌లతో పాటు ముస్తాబు చేస్తున్నారు. బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లను ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి,బోధన్‌ఎమ్మెల్యే షకీల్,కన్నాడ్‌మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ జాదవ్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు. పట్టణంలో కాంగ్రెస్, బిజెపి, శివసేనకాకుండా మరేపార్టీ కూడా ఈ స్థాయిలో సభనునిర్వహించలేదు. దీంతో సభాఏర్పాట్లనుచూసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారని బిఆర్ఎస్‌వర్గాలు పేర్కొన్నాయి. నేతలు బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూనే మరోవైపు తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో కలియ తిరుగుతున్నారు. పర్భణి,లాతూర్,నాందేడ్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఊరూరా ముమ్మర ప్రచారంచేస్తున్నారు. కంధార్, లోహా, కన్నాడ్,డెగులూర్, పూర్ణా, గంగాఖేడ్, ముద్ఖేడ్, ప్రతి, పాలా, చందోలి, చౌక్, మన్వర్, అహ్మదాపూర్, ధర్మాబాద్, బిలోలితోపాటు ఇతర నియోజకవర్గాలు, తాలూకాలను చుట్టివస్తూ.. అక్కడివారితో ముచ్చటిస్తున్నారు. తెలంగాణ పథకాలు,అభివృద్ధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సభకు భారీగా తరలిరావాలని కోరుతున్నారు. లోహా సభఏర్పాట్లు ముగింపుదశకుచేరుకోనున్నాయని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్‌కు మరాఠా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.


శనివారం హైదరాబాద్‌లో బిజెపి 'నిరుద్యోగ మహాధర్నా'లో ప్రసంగిస్తున్న పార్టీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్. చిత్రంలో విజయశాంతి, వివేక్ తదితరులు

# 'లీకేజి'లో అసలు నిందితులు తేలాలి

**నష్టపోయిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.లక్ష ఇవ్వాలి**

మంత్రి కెటిఆర్ వెంటనే రాజీనామా చేయాలి

సిట్ అధికారులను నేనే రమ్మన్నా..

లీకేజిలో కెటిఆర్ పాత్రపై విచారణ జరపాలి

'నిరుద్యోగ మహాధర్నా'లో బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 25 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసులో అసలు నిందితులెవరో తేల్చాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. లీకేజీకి సంబంధం ఉన్న కెసిఆర్ కుమారుడు మంత్రి కెటిఆర్ నౌకరిని ఊడగొడతాం..కెటిఆర్ రాజీనామా చేయాలి లేదంటే సిఎం కెసిఆరే బర్తరఫ్‌చేయాలి,నిరుద్యోగులకు నౌకరీలు వచ్చేదాకా పోరాడతాం.. ≫2

## బిజెపి నేతలే **శాశ్వత నిరుద్యోగులు**

**ధర్నాలు, దీక్షలు ఢిల్లీలో చేయండి: మంత్రి జగదీశ్‌రెడ్డి**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి25:** రాష్ట్రంలో బిజెపి నేతలు శాశ్వత నిరుద్యోగులుగా మిగిలిపోతారని రాష్ట్ర విద్యుత్ మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్ని దీక్షలు చేసినా బిజెపి నేతలకు ఉద్యోగాలు వచ్చే ప్రసక్తేలేదని విమర్శించారు. టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే గాదరి కిశోర్, ఎమ్మెల్సీ రవీందర్‌రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు గతవారం రోజుల నుంచి చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి నేతలు నిరుద్యోగ దీక్ష చేస్తున్నారు. ఎన్ని దీక్షలు చేసినా బిజెపి నేతలకు ఉద్యోగాలు రావని, బండి సంజయ్ ధర్నా, దీక్షలు చేస్తే ఢిల్లీలో చేయాలి ఇక్కడ కాదని ఆయన పేర్కొన్నారు. ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిన మోదీ ప్రభుత్వం కొత్త ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ≫2


శనివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రగతి నివేదన సభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

# యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ?

ప్రధాని మోడీకి మంత్రి కెటిఆర్ సూటి ప్రశ్న


ప్రజల సొమ్మును అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారు..

**హైదరాబాద్ (హయత్‌నగర్), మార్చి 25 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ పాలన దేశానికే ఆదర్శనీయంగా ఉందని.. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేంద్రం, ఇతర రాష్ట్రాలు అమలు చేయడం దీనికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, పురపాలక,ఐటీశాఖామాత్యులు కేటీఆర్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి 63 రోజుల పాటు 95 గ్రామాలలో 771 కిలోమీటర్ల మేర కొనసాగించిన ప్రగతి నివేదన యాత్ర శనివారం ముగిసింది. ఈ సందర్భంగా పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగురోడ్డు సర్కిల్ సమీపంలో సాయంత్రం నిర్వహించిన ప్రగతి నివేదన సభలో కేటీఆర్ మాట్లాడుతూ... అధికార పక్షంలో ఉంటూ ప్రతిపక్ష నాయకుడి వలే ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి పాదయాత్ర చేసిన ప్రశాంత్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో త్వరలో ప్రారంభం కానున్న ఫ్యాక్స్‌కాన్ పరిశ్రమ ఏర్పాటుతో లక్షమందికి ఉపాధి లభిస్తుందన్నారు. 29 లక్షల మందికి వచ్చే ఫించన్లు నేడు 45 లక్షల మందికి ఇస్తున్నామని, 65 లక్షల మందికి రెండు పంటలకు రైతబందును అందిస్తున్నట్లు వివరించారు. వీటితో పాటు లక్షల కోట్లు వ్యయంతో అనేక సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని వివరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలపై వంటగ్యాస్, ఇతర పన్నుల భారాన్ని వేస్తూ ఆదానీ, అంబానీలకు దోచి పెడుతోందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలను ఇస్తామన్న ప్రధాని హామీ ఏమయ్యిందని కేటీఆర్ ప్రశ్నించారు. నిరుద్యోగ మార్చ్ చేస్తామంటున్న రాష్ట్రంలోని బీజేపీ నాయకులు ఢిల్లీలోని ప్రధాని నివాసం మందు చేయాలని సూచించారు. తెలంగాణలో పరీక్షా పత్రాల లీకేజీ ≫7

## పేపర్ లీక్ స్కాంలో మరో అరెస్టు

**రాజశేఖర్ బంధువు ప్రశాంత్‌ను నిర్బంధించిన పోలీసులు**

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో వికెట్ పడింది. ఈ కేసులో శనివారం ఇంకో నిందితుడిని అరెస్టు చేశారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది. ఈ కేసుకు సంబంధించి మొదట టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎగా వున్న జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సిస్టం అడ్మిసిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, మహబూబ్‌నగర్‌లో గురుకుల పాఠశాలలో హింది టీచర్‌గా వున్న రేణుక, ఆమె సోదరుడైన రాజేందర్ నాయక్, వికారాబాద్ జిల్లాలో డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్, వీరి సమీప బంధువులైన మహబూబ్‌నగర్ వాస్తవ్యులు కేతావత్ నీలేష్ నాయక్, కేతావత్‌రాజేశ్వర్, పతివత్ గోపాల్ నాయక్, మేడ్చల్ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా వున్న కేతావత్ శ్రీనివాస్‌లను అరెస్టు చేయగా గురువారం టిఎస్‌పిఎస్‌సిలో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న గ్రూప్ 2 అధికారిణి షమీం (43), డాటా ఎంట్రీ ఆపరేటర్ గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రమేష్ (30), గతంలో టిఎస్‌పిఎస్‌సిలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేసి మానేసిన సురేష్ (34)లను అరెస్టు చేశారు. ఈ ముగ్గు రి అరెస్టుతో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 12కు చేరింది. కాగా ఇదే స్కాంలో శనివారం నాడు రాజశేఖర్ సమీప బంధువు (బావ వరు స) ప్రశాంత్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ప్రశాంత్ మహబూబ్‌నగర్ జిల్లాలోని నవాబ్‌పేట్ మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో ≫2



## మళ్లీ కోరలు చాస్తున్న కరోనా

**ఒక్కరోజులోనే 1590 కేసులు నమోదు**

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారత్‌లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 146 రోజుల్లో ఎన్నడూలేనంతగా ఒక్కసారిగా కొత్తకేసులునమోదవుతుండటంతో కేసుల ఉధృతి ఉన్న రాష్ట్రాలను కేంద్రం మరింత అప్రమత్తంచేసింది. గడచిన 24 గంటల్లో 1590 కొత్తకేసులు నమోదయ్యాయి. దీనికితోడు దేశరాజధానిలో కేసులు మరింతగాపెరుగుతున్నాయి. ఎక్స్‌బిబి.1.16 వేరియంట్ కేసులే ఎక్కువ నమోదవుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ప్రజలు విధిగా కొవిడ్‌ప్రమాణాలను పాటించాలని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అంతేకాకుండా కొవిడ్ బూస్టర్ డోసులను వేసుకోవాలని కూడా మార్గదర్శకాలు జారీచేసింది. ఇందుకోసం వచ్చేనెల 10,11 తేదీల్లో దేశంలోని ఆసుపత్రులన్నింటినీ వైరస్‌పై సన్నద్ధతకోసం మాక్‌డ్రిల్‌చేయించాలని కేంద్రం భావిస్తోంది. ఇదిలా ఉంటే ఈ వైరస్ కారణంగా ఆరుగురుచనిపోయారు. మహారాష్ట్రలోమూడు, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. ఇక రోజువారి పాజిటివిటీరేటు ≫2

# నౌహెరా షేక్‌కు ఇడి షాక్

**రూ.33 కోట్ల ఆస్తుల స్వాధీనం**

రెండేళ్ల వ్యవధిలో రూ.400 కోట్ల ఆస్తుల జప్తు



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** అనేక రకాల స్కీముల పేరిట వరుసగా స్కాములు చేస్తూ అమాయకులను నిండా ముంచి భారత్‌తో పాటు గల్ఫ్ దేశాలలోనూ మోసాలకు తెరలేపి ఐదు వేల కోట్ల రూపాయలను దోచుకున్న హైదరాబాద్ వాసి నౌహెరా షేక్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మరోసారి షాక్ ఇచ్చింది. నౌహెరా షేక్‌తో పాటు ఆమె నెలకొల్పిన హీరా గోల్డ్ సంస్థకు చెందిన 33 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ శనివారం నాడు జప్తు చేసింది. దీంతో గ డచిన రెండేళ్ల వ్యవధిలో నౌహెరా షేక్‌తో పాటు హీరా గోల్డ్‌కు చెందిన 400 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ జప్తు చేసినట్లయ్యింది. ఏపిలోని చిత్తూరు జిల్లా మారుమూల ప్రాంతానికి చెందిన సాంప్రదాయ ముస్లిం మహిళ అయిన నౌహెరా షేక్ మొదట మహిళా సంఘం కార్యకర్తగా ఆ తరువాత నాయకురాలిగా కొంతకాలం పనిచేసింది. ఆ తరువాత 2017లో ఉన్నట్లుండి టక్కుటమార విద్యలను, మోసపూరిత కుట్రలను నేర్చుకుని తన మకాంను హైదరాబాద్ లోని టోలిచౌకికి మార్చింది. హీరా గోల్డ్ అనే సంస్థను ఏర్పాటు చేసి కేవలం బీద, మధ్య తరగతి ముస్లింలను టార్గెట్ చేసుకుని వసూళ్ల పర్వం ప్రారంభించింది. ము స్లింల పవిత్ర గ్రంథం ఖురాన్‌ను కూడా తనకు అనుకూలంగా మార్చుకుని అమాయకుల నుంచి అధిక వడ్డీ ఆశతో వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు డిపాజిట్లుగా స్వీకరించింది. తాను వసూలు చేసే డబ్బులతో వజ్రాల వ్యాపారం చేసి, దీని వల్ల వచ్చే లాభాలను 36 శాతం వడ్డీ రూపంలో చెల్లిస్తానని అమాయకుల ను నమ్మించింది. ఇలా నౌహెరా షేక్ ఒక్క హైదరాబాద్ కాకుండా భారత్‌లోని ముంబాయి సహా పలు నగరాలలో ముస్లింలను నిండా ముంచింది. భారత్‌తో పాటు గల్ఫ్ దేశాలలోనూ నౌహెరా షేక్ మోసాల పరంపరను కొనసాగించింది. గల్ఫ్ దేశాలలో బడా షేక్‌లను భారత్‌లో బీద ముస్లింలను తాను ఆదుకుంటున్నానని, ఇందుకు సహాయం కావాలని కోట్లాది రూపాయలు దండుకున్నట్లు తేలింది. ఇలా సంపాదించిన డబ్బులతో భారత్‌లోని అనేక ప్రాంతాలలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు తేలిం ది. కాగా ఈవిడ లీలలు దాదాపు మూడేళ్ల పాటు యధేచ్ఛగా కొనసాగినా పోలీసు విభాగాలు కానీ కేంద్ర దర్యాప్తు సం స్థలు కానీ ఏమాత్రం పసిగట్టలేక పోవడం విశేషం. అయితే నౌహెరా షేక్ అడ్డగోలుగా తాను సంపాదించిన డబ్బులతో కర్నాటకలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పలుచోట్ల అప్పటికప్పుడు నెలకొల్పిన తన పార్టీ తరపున కొందరిని పోటీలో నిలిపింది. నౌహెరా షేక్ పార్టీకి ఎన్నికల సంఘం వజ్రం గుర్తు కూడా కేటాయించింది. ఇదే సమయంలో తెలంగాణలో ముస్లింలు అధికంగా వున్న చోట పోటీకి రెడీ అయి ప్రచారం చేబట్టింది. అప్పట్లో ఆర్టీసీ బస్సులపై నౌహెరా ≫2

## నేడు షార్ నుంచి ఎల్‌విఎం3 ప్రయోగం


మీడియాతో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), మార్చి 25 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో వాణిజ్య ప్రయోగానికి సిద్ధమైంది. ఆదివారం ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3-ఎం3 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈరాకెట్ ద్వారా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి ≫7


శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు స్వాగతం పలుకుతున్న రేవంత్ తదితరులు

# ఇక బిజెపిపై ఉధృతంగా పోరు

కాంగ్రెస్ నేతలకు సూచించిన ఖర్గే

రేవంత్ ప్రభృతులతో గంటకుపైగా భేటీ

రాష్ట్రంలో పరిస్థితులను వివరించిన నేతలు

**హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానశ్రయంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో టిపిసిసి ముఖ్యనేతలు భేటి అయ్యారు. కర్నాటకలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఢిల్లీకి వెళ్తున్న సమయంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో గంటపాటు ఏయిర్‌పోర్టులో ఉన్నారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున ఖర్గేతో పాటు కర్నాటక పిసిఇస అధ్యక్షులు అధ్యక్షులు డికె శివకుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా ఖర్గేకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మాణికంరావు ఠాక్రేతో పాటు పలువురు ముఖ్యనాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ≫2

**నేడు గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల నిరసన 3లో**



బెంగళూరులో మెట్రో రైలులో ప్రయాణిస్తూ విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# మోడీ కాన్వాయ్‌వైపు దూసుకువచ్చిన ఆగంతకుడు

## పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఎస్‌పిజి కమాండో

**చిక్కబళ్లాపుర, మార్చి 25:** ప్రధాని మోడీ పర్యటనలో ఒక ఆగంతకుడు బారికేడ్లను దాటివచ్చి ప్రధానమంత్రి మోడీవైపునకు దూసుకురావడంతో ఎస్‌పిజి బాడీగార్డులు వెంటనే అప్రమత్తం అయి ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటకలోని దావన్‌గేరేలో జరిగిన ఈసంఘటన సంచలనం కలిగించింది. హుబ్బళి జిల్లాలో ప్రధాన మోడీ పర్యటనలో రెండోసారి ఇలాంటి సంఘటన చోటుచేసుకుంది. ఆగంతకుడు కొప్పల్‌జిల్లాకు చెందినవాడని పోలీసుల విచారణలో వెల్లడించాడు.
సీనియర్‌పోలీస్ అధికారి అలోక్‌కుమార్‌ఈవ్యక్తి బారికేడ్ల ను దాటుకుని ప్రధానివైపునకు రావడంచూసి వెంటనే అప్రమత్తం అయి ఎస్‌పిజిని హెచ్చరించారు.ఎస్‌పిజి కమాండో ఒకరు ఆ ఆగంతకుడి వెంట పరుగెత్తి పట్టుకుని స్థానికపోలీసులకు అప్పగించారు. ఈ ఏడాదిజనవరిలో ప్రధానిమోడీ పర్యటనలో ఇలాంటి సంఘటనే జరిగింది. హుబ్బళి జిల్లాలో ఉన్న పర్య టనలో మోడీ కాన్వాయ్‌వైపునకు ఒకయువకుడు దూసుకుని వచ్చాడు. మోడీకి చేతికందే దూరంలోకి రాగానే ఎస్‌పిజి సిబ్బంది గుర్తించి ఆతడిని పట్టుకుని స్థానికపోలీసులకు అప్పగించారు. ఆనాడు ఈ బాలుడు ప్రధాని మోడీని సత్కరించేందుకు పూలమాలను పట్టుకుని పరుగెత్తుకుంటూ వచ్చాడు. ఎస్‌యువిపై మోడీ హాజరైన ప్రజానీకానికి అభివాదం తెలుపుతున్న సమయంలోనే ఈ యువకుడు పరుగెత్తుకుంటూ వచ్చాడు. దీనితో ఆనాడు కూడా ఎస్‌పిజి సిబ్బంది అప్రమత్తం అయి ఆతడిని వెనక్కినెట్టేసారు. కర్ణాటక అసెంబ్లీ కాలపరిమితి ఈ ఏడాది మే 24వ తేదీతో ముగుస్తున్నది. ఎన్నికల నిర్వహణకు తేదీలను ప్రకటించాల్సి ఉంది.

# శాశ్వత నిరుద్యోగులు

>> ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఈ దేశ యువతను మోడీ మోసం చేశారని మండిపడ్డారు. ముందు దేశంలో ఉద్యోగాలు భర్తీ చేయమని మోడీకి చెప్పి బిజెపి నేతలు ఇక్కడ ధర్నాలు చేయాలని అప్పుడు బిజెపి నేతలకు ఉద్యోగాలు ఇచ్చేది తెలంగాణ ప్రజలు ఆలోచిస్తారని పేర్కొన్నారు.

**నిరుద్యోగులకు నష్టం జరగనివ్వం...**

నిరుద్యోగులకు నష్టం జరగనివ్వమని మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బిజెపి నేతలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగేవి కుంభకోణాలు... తెలంగాణలో మాత్రం స్కీమ్స్ అమలవుతున్నాయని పేర్కొన్నారు. వ్యాపం స్కాంలో మధ్యప్రదేశ్‌లో సాక్షులను చంపిన నీచులు బిజెపి నేతలు అని మండిపడ్డారు. బిజెపి పాలిత రాష్ట్రాలన్నీ కలిపినా తెలంగాణ ఇచ్చినన్ని ఉద్యోగాలు ఇవ్వలేదని, బండి సంజయ్‌కు ఛాలెంజ్ చేస్తున్నానని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కన్నా ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపించ గలరా? అని జగదీశ్‌రెడ్డి సవాల్ చేశారు.

**కెటిఆర్ మీద ఈర్ష్యతోనే బిజెపి నేతలు తప్పుడు ఆరోపణలు**

కెటిఆర్ గురించి మాట్లాడే స్థాయి రాష్ట్ర బిజెపి నేతలకు లేదు అని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల ఐటీ మంత్రుల పేర్లు బిజెపి నేతలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. కానీ తెలంగాణ ఐటి మంత్రి కెటిఆర్‌ను ప్రపంచం మొత్తం గుర్తిస్తుందన్నారు. ఎన్నో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కెటిఆర్‌ది అని స్పష్టం చేశారు. కెటిఆర్ మీద ఈర్ష్యతోనే బిజెపి నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
పేపర్ లీకేజీకి సంబంధించి కెటిఆర్‌పై ఆరోపణలు చేయడం సరికాదని, దమ్ముంటే సిట్‌కు బిజెపి నేతలు ఆధారాలు సమర్పించాల్సి జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిట్ ముందు హాజరయ్యేందుకు బండి సంజయ్ ఎందుకు వెనుకంజ వేస్తున్నారు. బిజెపి నేతలను మాటలను నిరుద్యోగులు నమ్మరు అని పేర్కొన్నారు. దోషులు ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

# మొదటిసారి మోడీ కళ్లలో భయాన్ని చూశా..

>> ఆదానికి ఎయిర్‌పోర్టులు ఇవ్వడానికి నిబంధనలను ఎలా సవరించారని కోరానని అయితే స్పీకర్‌నుంచి స్పందన లేదని ఆయన చెపుతూ తన మొత్తం ప్రసంగాన్నే రికార్డులనుంచి తొలగించారన్నారు. అందుకు బదులుగా మంత్రులు తనపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను ఈ కల్లబొల్లి ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు అనుమతించాలని స్పీకర్‌నుసైతం కోరానని, అయితే తనకు అనుమతివ్వలేదన్నారు. తర్వాత తాను ఆయన్ను కలిసానని, తనను మాట్లాడేందుకు అనుమతించాలని కోరానని, చిరునవ్వే సమాధానంగా స్పీకర్ చెప్పారన్నారు. అంతేకాకుండా తనను మాట్లాడేందుకు అనుమతించలేమని కూడా చెప్పారన్నారు. లండన్‌లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై తాను చేసిన వ్యాఖ్యలపట్ల రాహుల్ స్పందించారు. విదేశీ శక్తుల ప్రమేయం జోక్యంచేసుకోవాలని తానెప్పుడూ ప్రస్తావించలేదని వాస్తవానికి ఇది భారతలో సమస్య అని మేం పరిష్కరించుకోగల సత్తా ఉందని చెప్పానన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ తాను ప్రశ్నలుసంధిస్తూనే ఉంటానని, 20 వేల కోట్లు పెట్టుబడులు ఆదానికి ఎవరిచ్చారని, ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. తనను అనర్హుడిగా ప్రకటించడమే వారి లక్ష్యమని, అయినా కూడా వెనకడుగు వేసే ప్రశ్నేలేదని, తానేమీ పిరికిపందను కానని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులపరిరక్షణకు తానెప్పుడూ సిద్ధంగానే ఉంటానని, జైలుశిక్షలకు భయపడేదిలేదన్నారు. ఒబిసి కులాలను కించపరిచారన్న గుజరాత్‌నేతల వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ అన్ని కులాలు తనకు సమానమేనని భారత్‌జోడో యాత్రలో తన ప్రసంగాలు పరిశీలించుకోవచ్చన్నారు. ప్రతి చోటా కూడా అన్ని కులాలు తనకు ఒక్కటేనని అన్నారు. ఇది ఒబిసి సమస్యకాదని, అసలు ప్రశ్న 20 వేల కోట్లు ఎక్కడివన్నదేనన్నారు. ఆదాని అంశానికి సంబంధించి ప్రధానిమోడీ కలవరపాటుకు గురయ్యారని, ఆయన కళ్లల్లోభయంచూసానని రాహుల్‌పేర్కొన్నారు. ముందు విధ్వంసం సృష్టించారని, ఆ తర్వాత అనర్హత వేటు వారి వ్యూహంలో భాగమేనన్నారు. అనర్హతవేటు నోటిఫికేషన్ తర్వాత స్పందించిన అన్ని విపక్ష పార్టీలకు రాహుల్ ధన్యవాదాలు చెపుతూ సమిష్టిగా కలిసి ముందుకుపోదామని పిలుపునిచ్చారు.

# నౌహేరా షేక్‌కు ఇడి షాక్

>> షేక్ పార్టీ గుర్తు వజ్రం విస్తృతంగా ప్రచారంలో వుండింది. అయితే కర్నా టక ఎన్నికల్లో ముస్లింలు ఎక్కువగా వున్న చోట మజ్లిస్ పార్టీ పోటీచేయగా నౌహేరా షేక్ పార్టీ కారణంగా అందరు ఓడిపోయారు. దీంతో మజ్లిస్ పార్టీ నౌహేరా షేక్ గోల్‌మాల్ వ్యవహారాలపై ఆరాతీయగా టోలిచౌకిలోని ఆమె కార్యాలయం గురించి వెలుగు చూసింది. దీంతో మజ్లిస్ పార్టీ నౌహేరా షేక్ నెల కొల్పిన హీరా గోల్డ్‌లో అక్రమాలపై పోలీసులకు ఫిర్యాదు చేసి, బాధితులను ఏకంగా కమిషనర్ కార్యాలయానికే తీసుకు రావడం సంచలనం రేపింది. దీంతో పాటు హీరా గోల్డ్ బాధితులను ఆదుకునేందుకు మజ్లిస్ పార్టీ ఏకంగా ఓ కేంద్రాన్ని నెలకొల్పి వారికి ఉచిత న్యాయ సహాయం అందించింది. ఇలా పోలీసు విభాగాలు, కేంద్ర దర్యాప్తు సంస్థలు వెలికి తీ యలేని చేయలేని హీరా గోల్డ్ అక్రమాలను మజ్లిస్ పార్టీ రట్టు చేయడం అప్పట్లో మరో సంచలనం రేపింది. దీంతో సిటీ పోలీసులు నౌహేరా షేక్‌ను అరెస్టు చేసి హైద రాబాద్‌లోని ఆమె ఆస్తులను జప్తు చేశారు. వీటి విలువ వంద కోట్ల రూపాయల వరకు వుంటుందని అంచనా. దీని తరువాత మజ్లిస్ పార్టీ తరపున ముంబాయి పోలీ సులకు కూడా నౌహేరా షేక్ గోల్‌మాల్ గురించి ఫిర్యాదు అందగా అక్కడ కూడా ఆమెపై కేసు నమోదయ్యింది. దీని తరువాత ఈడీకి కూడా మజ్లిస్ పార్టీ నౌహేరా షేక్ గురించి ఫిర్యాదు చేసి, ఆమె గోల్‌మాల్ కార్యకలాపాల గురించి పూర్తి సమాచారం అందించింది. దీని తరువాత ఓవైపు తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు నౌరా షేక్‌ను పలుమార్లు అరెస్టు చేసి నెలల తరబడి జైల్లో నిర్బంధించారు. ఇదే సమయంలో రంగంలో దిగిన ఈడీ రెండేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు 377 కోట్ల రూపాయల స్థిరచరాస్తులను జప్తు చేయగా తాజాగా శనివారం నాడు మరో 33 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసింది. నౌహేరా షేక్‌పై నమోదైన కేసులు ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్రలలో విచారణలో వున్నాయి. ఈడీ విచారణ కూడా కొనసాగుతోంది. మరోవైపు తనపై నమోదైన కేసులన్నీ రాజకీయ కుట్రతోనే నమోదయ్యాయనని నౌహే రా షేక్ పలుమార్లు మీడియా ఎదుట వాపోవడం గమనార్హం.

# ఇక బిజెపిపై ఉధృతంగా పోరు

>> నాయకులతో ఖర్గే మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో యాత్ర పాదయాత్ర గురించి పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 31 నియోజకవర్గాలలో పాదయాత్ర చేసినట్లు ఖర్గేకు రేవంత్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం బాగా జరుగుతుందని, ప్రజా స్పందన బాగుందని వివరించారు. పాదయాత్ర క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేసిన అంశాలపై ఖర్గే మాట్లాడారు. బిజెపి నియంత పాలన, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న రాజకీయాలపై క్షేత్రస్థాయిలో పోరాటం మరింత ఉధృతం చేయాలని ఖర్గే నేతలకు చెప్పారు. మోడి, బిజెపి చేస్తున్న అప్రజాస్వామిక పాలనపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి అంశాన్ని ఉపయోగించుకోవాలని నేతలకు సూచించారు. గడిచిన రెండు రోజుల్లో రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను, ఉద్యమాలు ఖర్గేకు రేవంత్‌రెడ్డి వివరించారు. ఖర్గేను కలిసిన వారిలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, రోహిత్ చౌదరి, మధుయాష్కి, సంపత్‌కుమార్, షబ్బీర్ అలీ, రోహిన్‌రెడ్డి, హార్కర వేణుగోపాల్, అనిల్‌యాదవ్‌లు పాల్గొన్నారు.



శనివారం జగ్దల్‌పూర్‌లో సిఆర్‌పిఎఫ్ జవాన్ల గౌరవవందనం స్వీకరిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వారం - వర్జ్యం

**26-3-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
పంచమి సా.06-52; కృత్తిక సా.04-21
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**కర్కాటకం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఓర్పు చాలా అవసరం.

**సింహం:** రుణాలు లభిస్తాయి. శుభ కార్య చర్యలు ఫలించే సూచనలు.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభ సూచన.

**తుల:** సమస్యలు పరిష్కారమవుతాయి. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుపుతారు. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఆకస్మిక ధన ప్రాప్తి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. ఆచి తూచి వ్యవహరించండి.

**కుంభం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగులకు శుభ యోగం.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# మరో అరెస్టు

>> గ్రామీణ ఉపాధి పథ కంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. న్యూజీలండ్‌లో కొంతకాలం వున్న ప్రశాంత్ తనకు సమీప బంధువైన రాజశేఖర్ సలహాతో గత అక్టోబర్‌లో జరిగిన టిఎస్ పిఎస్‌సి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసి 107 మార్కులు సాధించాడు.
ప్రశాంత్ తన సహచరులు ముగ్గురితో కలిసి రాజశేఖర్‌కు 15 లక్షల రూపాయలు చెల్లించి ప్రశ్నా పత్రాన్ని ముందుగానే తెప్పించుకుని బాగా ప్రిఫేర్ అయి మంచి మార్కులు సాధించినట్లు సిట్ అధికారులు తేల్చారు. ప్రశాంత్‌ను రిమాండుకు తరలించారు. ఇతన్ని మరింత విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా ఈ కేసులో రెండవ దఫా అరెస్టయిన షమీం, రమేష్, సురేష్‌ల కస్టడీపై నాంపల్లి కోర్టు సోమవారం విచారణ చేయనుంది. ప్రశాంత్ కస్టడీపై మంగళవారం లేదా బుధవారం విచారించే వీలుంది.

# ‘లీకేజి’లో అసలు నిందితులు తేలాలి

>> టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించేదాకా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. శనివారం ‘మా నౌకరీలు మాగ్గావాలె’ అనే నినాదంతో ఇందిపార్కు వద్ద తెలంగాణ బిజెపి పిలుపునిచ్చినే నిరుద్యోగ మహాధర్నా’ కార్యక్రమం జరిగింది. ధర్నాలో పాల్గొన్న బండి సంజయ్ మాట్లాడుతూ పేపర్ లీక్ కేసులో విచారణ జాప్యంచేస్తూ నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మంత్రి కెటిఆర్ రాజీనామా చేయాలని, లేకపోతే భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగుల భవిష్యత్తును నాశనం చేసి కెసిఆర్ సర్కార్ మెడలు వంచేదాకా బిజెపి పోరు కొనసాగుతుందని అన్నారు. కెసిఆర్ కొడుకును బర్తరఫ్ చేసేదాకా మెడలు పట్టి గెంటివేసేదాకా, సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపేదాకా బిజెపి ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. ఈ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ హైకోర్టు జడ్జ్‌చే విచారణకు అభ్యంతరమేమిటని ప్రశ్నించారు. పేపర్ లీక్ కేసులో ఇద్దరే నిందితులన్న కెటిఆర్, సిట్ 11 మందిని ఎందుకు అరెస్టు చేసిందో సమాధానం చెప్పాలన్నారు. పరీక్ష రాసి నష్టపోయిన అభ్యర్థులందరికి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని, 30 లక్షల నిరుద్యోగుల భవిష్యత్తును కెసిఆర్ అంధకారం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా బిజెపి ఉంటుందని భరోసా ఇచ్చారు. సిట్ అధికారులను తానే రమ్మన్నాని, నోలీసులు కూడా తీసుకున్నానని బండిసంజయ్ పునరుద్ఘాటించారు. కెసిఆర్ కొడుకు కొలువు ఊడగొట్టాలే..మా నౌకరీలు మాకు కావాలె అని బండి సంజయ్ పేర్కొన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఎగ్జామ్ పేపర్ లీకేజీకి కారణమైన మంత్రి కెటిఆర్‌ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కెటిఆర్‌పాత్రపై విచారణ చేయాలని డిమాండ్ చేసింది. టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు రాసి నష్టపోయిన అభ్యర్థులు, నిరుద్యోగులు ఒక్కొక్కరికి రూ.లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, ఉద్యోగాలు వదిలేసి సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకున్నారని, ఇప్పుడు పరీక్ష పేపర్ల లీకేజీల వల్ల అందరు నష్టపోయారని, వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని, అభ్యర్థులందరికీ, నిరుద్యోగులకు లక్ష చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలతో అన్నీ పరీక్షలు రద్దు చేశారని, 30లక్షల మంది నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల బలిదానం, ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితం తెలంగాణరాష్ట్రం సిద్ధించిందని అన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తి కెసిఆర్ అని, కెసిఆర్ పాలనలో బాగుపడలేదు, బ్రతికిచెడ్డామని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం తీసివేస్త అని చెప్పిన కెసిఆర్ ఇంకా కొనసాగిస్తున్నారని, చివరికి టిఎస్‌పిఎస్‌సిని కూడా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల చేతిలో పెట్టారంటే సిగ్గుమాలిన, దుర్మార్గ విధానం లేదన్నారు. కెసిఆర్ రెండవసారి సిఎం అయిన తర్వాత ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వపాలనలో నిజాయితీకి, ధర్మంకు చోటులేదని, కెసిఆర్‌కు ప్రజల గురించి పట్టించుకునే టైం లేదు, ఆయన టైం అంతా రాజకీయం కోసమేనని అన్నారు. నయీమ్ సిట్, ఎమ్మెల్యేల సిట్, డ్రగ్ సిట్ కేసులన్నీ ఏమయ్యాయో ప్రజలందరికి తెలుసునని, మీ చెప్పుచేతుల్లో ఉండే సిట్‌లపై విశ్వాసం లేదని, సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సిటీనటి, బిజెపి జాతీయ కార్యవర్గసభ్యురాలు విజయశాంతి మాట్లాడుతూ సిఎం అంటే క్రిమినల్ మినిస్టర్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీలో కెసిఆర్, కెటిఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. క్రిమినల్ పనులు చేసేది కెసిఆర్‌అని, ఇల్లీగల్‌గా దందాలు చేసేది కూడా కెసిఆర్ అని, ఇది ఆయన నిజస్వరూపమని అన్నారు. కెసిఆర్ చేసేవన్నీ ఫ్రాడ్ పనులు...దాంట్లో మళ్లీ భేరాలు ఆడుతారని, ఆయనకు కావాల్సింది లాభాలు మాత్రమేనని మండిపడ్డారు. కెసిఆర్‌కు సిఎం పదవిలో ఉండే అర్హత లేదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి లీకేజీతో న్యూజిలాండ్ సహా విదేశాల నుంచి వచ్చిన వాళ్ళకు అత్యధిక మార్కులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. గ్లోబరీనా సంస్థ నిర్వాకం వల్లే గతంలో ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. కెసిఆర్ బిడ్డను ఎట్లా కాపాడాలో అని కెసిఆర్ కొడుకు, మంత్రులంతా ఢిల్లీ వెళ్లి అరెస్టు కాకుండా యత్నిస్తున్నారే తప్ప నిరుద్యోగుల గురించి ఆలోచించే ధ్యాసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డికె.అరుణ, తమిళనాడుపార్టీ సహఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్‌ఎస్.ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, బిజెపి ఇండస్ట్రియల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సి.పార్థసారథి, అంబర్‌పేట పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఎం.సోమ్రాజు, కార్పొరేటర్లు రవిచారి, ఎ.పావనీ వినయకుమార్, రచనశ్రీ బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, పద్మావెంకటరెడ్డి, బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీపద్మజ తదితరులు పాల్గొనగా మహాధర్నాకు ఆర్టీసి మాజీ చైర్మన్, గోనెప్రకాశ్‌రావు సంఘీభావం ప్రకటించారు.

# కోరలు చాస్తున్న కరోనా

>> 1.33వాతం కాగా వారం ప్రాతిపదికన పరిశీలిస్తే 1.23శాతంగా ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మొత్తం దేశంలో వైరస్‌రోగులు 5,30,824 మంది చనిపోయారు. కొత్తకేసులతో భారత్‌లో కొవిడ్‌రోగుల సంఖ్య 4,47,02,257కి చేరినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. అలాగే క్రియాశీల కేసులు 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.79 శాతంగా ఉంది. ఇక రికవరీ అయిన వారి సంఖ్య 4,41,62,832 మందివరకూ ఉన్నట్లు వెల్లడించిన ఆరోగ్యశాఖ మరణాలరేటు మొత్తంకేసుల్లో 1.19 శాతంగాఉందని తెలిపింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 220.65 కోట్లమందికి వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు ఆరోగ్యశాఖ తన బులిటెన్‌లో పొందుపరిచింది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 172136
2nd Prize Rs.7000/- 74172
3rd Prize Rs.3500/-
22362 36094 48966 65434 66551
68808 69832 72988 90743 99536
4th Prize Rs.200/-
1159 1395 1625 3670 4236 5292 5465
6590 7186 7503
5th Prize Rs.100/-
2226 2397 2559 2919 4369 4683 5727
7026 7965 9002
6th Prize Rs.50/-
0089 1489 2714 4487 6201 7876 9016
0111 1606 2850 4760 6577 7885 9059
0116 1665 3013 4769 6715 7905 9098
0195 1678 3128 4846 7044 7943 9323
0207 1813 3225 4917 7121 8031 9350
0290 1909 3601 5239 7189 8090 9475
0345 1953 3612 5240 7222 8117 9767
0424 2338 3641 5277 7325 8291 9913
0597 2419 3658 5318 7419 8460 9938
0773 2421 3703 5483 7437 8466 9972
0884 2491 3725 5509 7540 8573
1204 2504 4179 5657 7631 8706
1273 2678 4255 5957 7704 8758
1294 2688 4296 6041 7834 8918
1357 2708 4354 6177 7840 8927

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 589872
2nd Prize Rs.7000/- 46988
3rd Prize Rs.3500/-
09719 13130 14791 16515 29871
38237 38253 66657 91381 99581
4th Prize Rs.200/-
0264 1590 3120 3248 4587 5065 6196
7603 8000 9653
5th Prize Rs.100/-
0159 1005 3202 3554 5154 5427 7082
7303 8916 9434
6th Prize Rs.50/-
0293 2249 3531 4631 5822 7771 9228
0432 2294 3623 4775 5854 8014 9231
0446 2460 3816 4855 5858 8227 9282
0503 2469 3822 5019 5930 8274 9334
0552 2544 3844 5079 6112 8293 9341
0737 2585 3852 5168 6187 8330 9572
1028 2690 3876 5226 6481 8340 9583
1121 2780 4186 5233 6666 8400 9680
1137 2784 4205 5238 6867 8528 9817
1483 2785 4234 5281 6904 8669 9834
1748 2852 4293 5364 7092 8898
1992 2863 4447 5436 7116 8983
2090 3152 4460 5458 7142 9040
2092 3218 4552 5577 7612 9145
2102 3300 4563 5651 7759 9167

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 185638
2nd Prize Rs.7000/- 24577
3rd Prize Rs.3500/-
03053 08402 11176 24778 33775
35847 40505 51095 77911 82424
4th Prize Rs.200/-
0057 0198 1673 2240 3226 4282 4710
4844 6666 7178
5th Prize Rs.100/-
1135 1168 3035 4456 6158 6528 7080
7227 9013 9396
6th Prize Rs.50/-
0153 1472 3688 4693 6199 7831 9204
0399 1580 3767 4702 6414 7841 9233
0498 1691 3903 4928 6488 7870 9235
0599 1775 3943 5044 6839 7893 9263
0641 1844 4049 5109 6903 8015 9348
0672 2206 4060 5112 6948 8018 9366
0772 2612 4068 5121 6992 8081 9407
0824 2759 4171 5463 7002 8249 9489
0856 2858 4317 5509 7135 8340 9491
1151 3104 4354 5522 7147 8411 9827
1154 3117 4355 5542 7162 8474
1195 3139 4470 5608 7296 8655
1264 3223 4515 5652 7317 8708
1285 3531 4671 5816 7368 8822
1373 3653 4685 5837 7819 9172

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 433693
2nd Prize Rs.7000/- 55758
3rd Prize Rs.3500/-
00551 04623 11656 23185 47608
55095 79396 80927 85596 95596
4th Prize Rs.200/-
0498 1501 1897 2890 3070 4074 5246
8380 9255 9792
5th Prize Rs.100/-
0170 0202 0565 0761 2195 2255 3535
4173 5972 9616
6th Prize Rs.50/-
0039 1293 2840 5072 6669 8447 9257
0143 1340 2931 5147 6698 8502 9373
0189 1383 3492 5216 6836 8520 9446
0342 1389 3563 5534 7276 8548 9497
0586 1390 3566 5603 7316 8603 9683
0624 1484 3796 5729 7329 8663 9732
0632 1585 3802 5892 7345 8670 9740
0722 1662 3979 5904 7495 8762 9741
0789 2053 4097 6275 7535 8874 9894
0824 2103 4107 6278 7632 8890 9986
0860 2254 4517 6475 7824 8903
0956 2466 4545 6498 7827 8946
1025 2525 4685 6524 7874 9007
1034 2622 4864 6543 8082 9021
1172 2793 4939 6564 8409 9073

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 321359
2nd Prize Rs.7000/- 00517
3rd Prize Rs.3500/-
26817 30029 39874 45137 46141
70291 70852 73461 81975 84052
4th Prize Rs.200/-
0900 1771 2000 2942 2958 3240 3296
3671 7499 9401
5th Prize Rs.100/-
0413 1537 3655 4144 4542 4622 5375
5795 6546 9049
6th Prize Rs.50/-
0166 1319 2475 3896 5179 7032 8803
0346 1449 2629 4084 5198 7133 8805
0384 1514 2782 4094 5213 7197 9062
0432 1524 2851 4198 5253 7263 9236
0482 1596 2979 4211 5444 7464 9354
0500 1732 3019 4256 5931 7582 9391
0560 1892 3053 4260 6250 7602 9396
0782 1949 3140 4482 6308 7941 9622
0792 2126 3431 4536 6400 7989 9747
0798 2138 3608 4597 6465 8171 9979
0822 2232 3630 4689 6521 8345
0833 2267 3719 4840 6613 8437
0997 2278 3733 4898 6666 8525
1006 2395 3769 4959 6688 8602
1115 2425 3830 5153 6951 8785

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 526318
2nd Prize Rs.7000/- 70756
3rd Prize Rs.3500/-
01671 14433 29924 35553 37907
53911 55565 59834 64799 66568
4th Prize Rs.200/-
1178 1349 3791 5832 6171 6263 6605
7014 7920 9316
5th Prize Rs.100/-
0133 1126 2290 3373 5459 6688 7575
9089 9426 9492
6th Prize Rs.50/-
0023 1976 3307 4770 6120 8166 9306
0027 2379 3386 4998 6224 8333 9416
0062 2633 3517 5195 6366 8351 9436
0088 2707 3832 5291 6384 8391 9670
0148 2713 3907 5322 6690 8515 9731
0153 2722 4072 5402 6730 8638 9790
0495 2770 4104 5424 6918 8675 9806
0678 2772 4326 5659 6964 8769 9959
0843 2854 4523 5865 7299 8828 9961
0941 2949 4596 5897 7301 8858 9967
1266 2985 4610 5901 7530 8997
1417 3117 4643 5935 7604 9156
1623 3125 4726 5958 7763 9166
1624 3201 4756 6069 7812 9176
1937 3202 4763 6073 8009 9249

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 673548
2nd Prize Rs.7000/- 29540
3rd Prize Rs.3500/-
05487 13279 14058 16350 17971
21956 55749 68012 84007 92407
4th Prize Rs.200/-
0260 0368 1383 3462 3497 3942 6121
7064 7598 9158
5th Prize Rs.100/-
0169 1874 3967 4411 5179 6315 6571
8385 9051 9661
6th Prize Rs.50/-
0085 1278 2656 4206 5868 7958 9011
0141 1567 2732 4279 6001 7970 9281
0143 1576 2852 4324 6113 7994 9344
0146 1593 2893 4415 6187 8025 9372
0224 1653 3074 4866 6549 8047 9408
0252 1721 3140 4931 6691 8049 9524
0297 1728 3210 5096 6890 8160 9651
0359 1878 3328 5267 6942 8250 9687
0493 1879 3413 5275 7067 8260 9931
0633 1914 3487 5278 7115 8292 9947
0647 2176 3709 5285 7123 8321
0687 2414 3853 5308 7138 8583
0696 2490 3924 5473 7233 8593
1036 2557 4065 5680 7526 8653
1237 2588 4168 5732 7636 8878

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 249361
2nd Prize Rs.7000/- 14410
3rd Prize Rs.3500/-
13912 26327 30018 42668 46016
51708 62033 72701 82358 84009
4th Prize Rs.200/-
2102 2385 2652 4147 5651 5918 6912
6965 7262 9966
5th Prize Rs.100/-
0240 1724 4114 5902 6863 6999 8185
8898 9102 9933
6th Prize Rs.50/-
0162 1234 2563 4037 5869 7290 9055
0190 1272 2584 4171 5872 7383 9138
0212 1438 2696 4302 6048 7510 9227
0228 1465 2706 4746 6083 7723 9273
0250 1583 2772 4783 6264 7774 9376
0304 1631 2859 4869 6386 7995 9446
0339 1702 2865 5057 6395 8026 9873
0582 1759 2949 5120 6621 8283 9900
0598 1822 2954 5197 6790 8317 9926
0644 1994 3069 5345 6802 8437 9942
0870 2119 3083 5399 6831 8467
0891 2174 3291 5581 6936 8517
0991 2235 3580 5721 6997 8887
1014 2467 3595 5768 7086 8905
1227 2527 3655 5776 7104 9020

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 469394
2nd Prize Rs.7000/- 29716
3rd Prize Rs.3500/-
14526 16001 21267 60530 67814
68038 79449 80210 82305 99027
4th Prize Rs.200/-
1066 3690 3932 4909 5673 5744 5813
7216 7626 9317
5th Prize Rs.100/-
1107 2594 4182 4313 4820 6472 6662
7485 8540 9794
6th Prize Rs.50/-
0028 1139 2707 4274 5768 7472 9041
0057 1161 2747 4458 5943 7584 9441
0121 1266 2885 4477 5952 7721 9687
0127 1271 3171 4709 6138 7980 9718
0141 1443 3229 4948 6177 8021 9753
0543 1467 3271 4966 6305 8046 9766
0616 1559 3382 5048 6516 8180 9809
0731 1609 3491 5050 6664 8332 9824
0810 1672 3536 5070 6964 8396 9930
0869 1735 3809 5271 6966 8572 9996
0871 1932 3813 5277 7011 8611
0934 2017 4010 5343 7029 8669
0936 2075 4091 5668 7242 8795
1028 2081 4101 5719 7287 8827
1125 2344 4237 5766 7392 8847

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 134467
2nd Prize Rs.7000/- 73648
3rd Prize Rs.3500/-
19787 35579 56981 57737 58132
69300 77253 86106 87523 88445
4th Prize Rs.200/-
0515 0536 1044 2212 2621 3569 6604
7371 7476 7754
5th Prize Rs.100/-
1197 1618 1960 3651 4375 4873 6321
7527 8129 9816
6th Prize Rs.50/-
0046 1277 3309 5140 6299 7685 8685
0069 1282 3374 5202 6319 7703 8790
0093 1472 3464 5280 6391 7718 8854
0104 1727 3580 5305 6428 7751 9115
0145 1933 3586 5331 6558 7830 9287
0368 2218 3771 5397 6608 7834 9425
0464 2246 3839 5677 6793 8010 9525
0646 2615 3841 5731 6825 8012 9661
0740 2712 4033 5936 6858 8059 9796
0850 2770 4053 5941 6953 8396 9828
0860 2822 4626 6022 7016 8420
0957 2963 4868 6045 7113 8446
1121 3233 4908 6076 7407 8474
1224 3238 5037 6145 7545 8502
1232 3245 5114 6168 7604 8621

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 685852
2nd Prize Rs.7000/- 46439
3rd Prize Rs.3500/-
15796 16429 18598 26890 36857
68904 69681 75279 89534 98368
4th Prize Rs.200/-
0211 1673 1942 1955 2276 3520 6320
9331 9538 9691
5th Prize Rs.100/-
1742 2261 2505 2650 3029 3497 3664
6185 7742 8807
6th Prize Rs.50/-
0092 1281 2981 4507 5614 7525 9147
0112 1308 3043 4528 5624 7573 9151
0158 1804 3140 4529 5656 7622 9183
0253 1990 3203 4600 5671 7629 9199
0493 2022 3332 4677 5755 7694 9440
0513 2095 3396 4836 5877 7790 9502
0613 2147 3469 4863 6139 7799 9657
0615 2207 3492 4890 6297 7929 9810
0655 2371 3527 4981 6328 8008 9813
0728 2375 3625 5004 6580 8254 9994
0768 2380 3635 5128 6681 8271
0802 2491 3688 5141 6722 8322
0963 2592 3722 5181 6791 8546
0988 2754 4115 5225 7020 8652
1114 2855 4379 5334 7192 8758

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 449793
2nd Prize Rs.7000/- 57942
3rd Prize Rs.3500/-
13685 15789 24854 36278 42705
51352 67955 71259 85679 90632
4th Prize Rs.200/-
0959 1940 2380 2530 4331 5089 6094
6525 8519 9102
5th Prize Rs.100/-
0225 0293 0349 0956 1541 4326 4914
7332 7427 9278
6th Prize Rs.50/-
0192 2132 4055 5248 6762 8098 9236
0255 2181 4193 5361 6861 8153 9269
0417 2185 4294 5410 6864 8297 9475
0500 2231 4299 5613 6899 8339 9526
0742 2464 4315 5812 6957 8390 9530
0784 2552 4325 5942 6973 8457 9563
0925 2805 4381 5985 7282 8545 9653
0961 2879 4399 6095 7352 8686 9698
1647 3751 4541 6135 7497 8866 9893
1662 3764 4783 6180 7498 8930 9905
1665 3792 4797 6218 7562 8950
1856 3807 4833 6302 7600 9009
1906 3828 4906 6501 7652 9041
1926 3899 5058 6529 7834 9042
2022 3927 5063 6567 8067 9120

# భారతీయ భాషలపై పార్టీల ఓటుబ్యాంకు రాజకీయాలు

## బిజెపితోనే స్థానిక భాషల్లో వైద్యవిద్య బోధన

### కర్ణాటకలో ప్రధాని మోడీ



**చిక్కబళ్లాపుర, మార్చి 25:** భారతీయ భాషలనుప్రోత్సహించడంలో రాజకీయ పార్టీలు సవ్యదిశలో కృషిచేయడంలేదనిప్రధాని మోడీధ్వజమెత్తారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి, స్వార్థం కోసం భారతీయ భాషలపైనా రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ పార్టీలకు గ్రామసీమలనుంచి విద్యార్థులు పెరగడం ఇష్టంలేదని, నిరుపేదలు, వెనుకబడిన తరగతుల కుటుంబాలు ఇంజనీర్లు, డాక్టర్లు కావడం ఇలాంటిపార్టీలకు ఇష్టం లేకపోవడం వల్లనే భారతీయ భాషలకు మద్దతివ్వడంలేదన్నారు. గ్రామాల్లోని యువత ఇప్పటికీ ఇతర రాష్ట్రాల్లో భాషా సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికీ వారు వైద్యవృత్తిలో సవాళ్లనే ఎదుర్కొంటున్నారని చెప్పినమోడీ బిజెపి ప్రభుత్వం ఈ సమస్యలను గుర్తించి భారతీయ భాషల్లోనే వైద్యవిద్య బోధనను ప్రవేశపెట్టిందని, వాటిలో కన్నడ భాష కూడా ఉందని మోడీ గుర్తుచేసారు. వైద్యవృత్తిలో ఈ భారతీయ భాషల ప్రవేశం వల్లనే ఇపుడు గ్రామాలనుంచి వచ్చే విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించేందుకు వీలుకలుగుతున్నదన్నారు. శ్రీ మధుసూదన్‌సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సంస్థను ప్రారంభించిన అనంతరం మోడీ మాట్లాడారు. కొన్ని పార్టీలు భాషలను అమలు చేయడంలోకూడా రాజకీయం చేస్తున్నాయని, వాటి స్వలాభం స్వార్థంకోసమే తపిస్తున్నాయని ధ్వజమెత్తారు. భారతీయ భాషలపై ఓటు బ్యాంకు రాజకీయాలు ఉండకూడదని, నిస్వార్థస్ఫూర్తితో వారు ఈ భాషా మాధ్య మాలకు మద్దతివ్వడంలేదని అన్నారు. కన్నడ భాష ఒక సమున్నతమైన భాష అని దేశప్రతిష్టను ఇనుమడించే భాష అని అన్నారు. అంతకుముందున్న ప్రభుత్వాలు సాంకేతిక, వైద్య, ఇంజనీరింగ్ విద్యాకోర్సుల్లో కన్నడభాషా మాధ్యమం అమలుకు కృషిచేయలేదని విమర్శించారు. గ్రామీణప్రాంత బిడ్డలు ఉన్నతస్థాయికి వెళ్లడం ఈపార్టీలకు ఇష్టంలేదన్నారు. అదే తమ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషిచేస్తోందని, వైద్యవిద్యను ముందుగా భారతీయభోషల్లో బోధించేందుకు అనుమతించిందని అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై రాష్ట్ర ఆరోగ్యమంత్రి కె.సుధాకర్, మదుసూధన్‌సాయి ఇతరప్రముఖులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు. సుదీర్ఘకాలంగా దేశంలో నిరుపేదలందరినీ కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకే వాడుకుంటున్నారని మోడీధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత పేదల సంక్షేమమే గురుతరబాధ్యతగా కృషిచేస్తున్నదన్నారు. సామాన్య మధ్యతరగతిప్రజల సంక్షేమం ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా పనిచూస్తూ వారికోసమే జన ఔషధికేంద్రాలనుప్రారంభించామని గుర్తుచేసారు. చిక్కబళ్లాపుర జిల్లాలోని ముద్దెనహళ్లివద్ద సత్యసాయి గ్రామలో ఏర్పాటుచేసిన ఈ కొత్త వైద్య సంస్థ పూర్తిగా ఉచితంగానే బోధన, చికిత్సలు అందిస్తున్నది. ఈసంస్థను సత్యసాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్సెలెన్స్ సంస్థ ఏర్పాటుచేసింది. ఈ విద్యాసంవత్సరంనుంచే ఈ సంస్థ పనిచేస్తుందని అధిపతి మధుసూధన్‌సాయి వెల్లడించారు.

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం

## నేటి సిట్ విచారణకు బండి సంజయ్ గైర్హాజర్

### తనకు బదులుగా హాజరుకానున్న లీగల్ టీం

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంకు సంబంధించి సిట్ అధికారులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు శనివారం నాడు మరోసారి నోటీసులు ఇచ్చి ఆదివారం నాడు విచారణకు హాజరు కావాలని కోరారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంకు సంబంధించి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ పలు ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ ఆరోపణలకు తగిన ఆధారాలు ఇవ్వాలని సంజయ్‌ను సిట్ అధికారులు కోరారు. వాస్తవానికి బండి సంజయ్ శుక్రవారం నాడే సిట్ ఎదుట విచారణకు హాజరు కావాల్సివున్నా పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో తాను మరోసారి హాజరవుతానని సమాచారం పంపారు. దీంతో సిట్ అధికారులు శనివారం ఉదయం బండి సంజయ్ ఇంటికి వెళ్లి నోటీసులు ఇచ్చి ఆదివారం నాడు విచారణకు రావాలని కోరుతూ నోటీసును ఆయన నివాసానికి వెళ్లి అందించారు. అయితే ఆదివారం నాటి విచారణకు తాను రాలేనని, తన బదులు లీగల్ టీం హాజరవుతుందని బండి సంజయ్ సిట్ అధికారులకు సమాచారం పంపారు. ఆదివారంనాడు బండి సంజయ్ కర్ణాటకలో బిజెపి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు బీదర్‌కు వెళ్తున్నారు. ఆదివారం నాటి విచారణలో బండి సంజయ్ తరపున లీగల్ టీంను సిట్ అధికారులు ఏ ఏ అంశాలపై విచారణ జరుపుతారో...? చూడాల్సి వుంది.

## ఢిల్లీలో అమృత్‌పాల్‌సింగ్?

### 20న అమృత్‌సర్‌లో ఉన్నట్లు సిసిటివి ఫుటేజ్

### అక్కడి నుంచి కురుక్షేత్రకు.. ఆ తర్వాత ఢిల్లీకి

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు, 'వారిస్ పంజాబ్ దే' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ ప్రస్తుతం ఢిల్లీకి చేరుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. అతడి కదలికలకు సంబంధించిన మరో ఆధారం పోలీసులకు దొరికింది. ఈ నెల మార్చి 20న అమృత్‌పాల్‌సింగ్ అమృత్‌సర్‌లో గడిపినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన సిసిటివి ఫుటేజ్‌ని దర్యాప్తు అధికారులు గుర్తించారు. సిసిటివి ఫుటేజ్‌లో అతడు తన వేషం మార్చినట్లుగా స్పష్టమవుతోంది. సంప్రదాయిక దుస్తుల్లో కాకుండా జాకెట్, ప్యాంట్, నల్ల కళ్లజోడు పెట్టుకొని ఫోన్‌లో మాట్లాడుతూ తిరుగుతున్న దృశ్యాలు తాజాగా వెలుగు చూశాయి. అమృత్‌సర్ నుంచి అతడు హర్యానాలోని కురుక్షేత్రకు వెళ్లినట్లు పోలీసులు నిర్ధారించారు. కురుక్షేత్రలో అతడు గడిపినట్లు తెలిపే సిసిటివి ఫుటేజ్ ఇప్పటికే వెల్లడైంది. అమృత్‌పాల్‌సింగ్ కురుక్షేత్రలోని అతడి బంధువైన బల్జీత్‌కౌర్ అనే మహిళ ఇంటి నుంచి వెళ్తున్న సిసిటివి ఫుటేజ్‌ని పోలీసులు గుర్తించారు. ఆమె ఇంట్లో అతనితోపాటు అతని అనుచరుడు పపల్‌ప్రీత్‌సింగ్ కూడా ఆశ్రయం పొందినట్లు తెలిసింది. దాంతో,ఆ మహిళను అరెస్ట్ చేసిన హర్యానా పోలీసులు ఆమెను పంజాబ్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం అమృత పాల్‌సింగ్ ఢిల్లీకి చేరినట్లు భావిస్తున్నారు. సాధువు వేషంలో శుక్రవారమే ఢిల్లీకి చేరినట్లు భావిస్తున్నారు. దాంతో, ఢిల్లీ పోలీసుల సహకారంతో అమృత్‌పాల్‌సింగ్ కోసం పంజాబ్ పోలీసులు గాలిస్తున్నారు. ఈ నెల 18నుంచి అమృత్‌పాల్‌సింగ్ పోలీసుల కళ్లు కప్పి తిరుగుతున్నాడు.



టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

## నలుగురు నిందితులకు మళ్లీ పోలీసు కస్టడీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మొదటి దఫాగా అరెస్టయిన తొమ్మిది మంది నిందితుల్లో నలుగురిని మరోసారి పోలీసు కస్టడీ ఇస్తూ నాంపల్లి కోర్టు శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఈ స్కాంలో నిందితులుగా ఉన్న టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితారామచంద్రన్ పిఎ ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, డాక్యానాయక్, కేతావత్ రాజేశ్వర్‌నాయక్‌లకు మూడు రోజుల కస్టడీ ఇస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో తాజాగా వెలుగుచూసిన గోల్‌మాల్ కార్యకలాపాల నేపథ్యంలో నలుగురిని మరింత విచారించేందుకు సిట్ అధికారులు నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేయగా ఇందుకు కోర్టు అంగీకారం తెలిపింది. నలుగురు నిందితులను ఆదివారం నుంచి మంగళవారం వరకు సిట్ అధికారులు విచారించనున్నారు. ఈ కేసులో మొదటి దఫాగా ఈ నలుగురితోపాటు మరో ఐదుగురు నిందితులుగా తేలడం తెలిసిందే. వీరిని ఆరు రోజులపాటు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించడం తెలిసిందే. వీరి కస్టడీ ముగియడంతో నిందితులందరిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

కాగా ఈ స్కాంపై సిట్ అధికారుల మలిదఫా విచారణలో టిఎస్‌పిఎస్‌సిలో సెక్షన్ ఆఫీసర్‌గా ఉన్న గ్రూప్ 2 అధికారి షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఉన్న రమేష్, గతంలో టిఎస్‌పిఎస్‌సిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసి మానేసిన సురేష్ పాత్ర వెలుగుచూడడంతో వీరిని కూడా గత గురువారం అరెస్టు చేయడం విదితమే. ఈ ముగ్గురు నిందితులు గత అక్టోబర్‌లో జరిగిన గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో వందకుపైగా మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. రాజశేఖర్ నుంచి ఈ ముగ్గురు గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్న పత్రాన్ని డబ్బులు ఇచ్చి కొన్నట్లు తేలింది.

ఈ క్రమంలోనే వీరికి మంచి మార్కులు లభించాయని సిట్ తేల్చింది. ఈ ముగ్గురు వెల్లడించిన వివరాల ఆధారంగా రాజశేఖర్, ప్రవీణ్‌లతోపాటు ఎఇ పరీక్షల స్కాంలో నిందితుడుగా ఉన్న డాక్యా నాయక్‌ను విచారించేందుకు సిట్ అధికారులు సిద్ధమవుతున్నారు. కాగా ఈ ముగ్గురు సిట్ కస్టడీలో వుండే సమయంలోనే షమీం, రమేష్, సురేష్‌ల కస్టడీపై నాంపల్లి కోర్టు సోమవారం నిర్ణయాన్ని ప్రకటించే వీలుంది. ఈ ముగ్గురిని ఆరురోజుల కస్టడీ కోసం సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వీరిని కూడా కస్టడీకి ఇస్తే ఏడుగురిని కలిపి సిట్ అధికారులు టిఎస్‌పిఎస్‌సి స్కాంలో కొత్త విషయాలపై ఆరా తీసే వీలుంది. అప్పుడు ఈ స్కాంలో మరిన్ని విషయాలు వెలుగు చూసే వీలుంది.

## సిసోడియా బెయిల్ పిటిషన్ ఏప్రిల్ 5కు వాయిదా

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాత వార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇడి అధికారులు అరెస్టు చేయడంతో తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిలు పిటిషన్‌పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఏప్రిల్ 5కు విచారణను వాయిదా వేసింది. సిసోడియా బెయిల్ పిటిషన్‌కు సంబంధించి శనివారం రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరిగాయి. తన క్లయింట్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఇడి స్పందన ఇంకా ఆయన తరపు న్యాయవాది ధ్యాన్ కృష్ణన్ కోర్టుకు తెలిపారు. ఇందుకు కోర్టు అనుమతించింది. అనంతరం ఈ కేసు విచారణను ఏప్రిల్ ఐదవ తేదీకి వాయిదా వేసింది. కాగా లిక్కక్ స్కాంలో మనీలాండరింగ్‌కు సంబంధించి సిసోడియా ను ఈ నెల 9న ఇడి అరెస్టు చేయ డం తెలిసిందే. అనంతరం ఆయ నను 12 రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించి ఆ తరువాత తీహార్ జైలుకు తరలించడం విదితమే. ఈ స్కాంలో సిసోడియా కీలకపాత్ర వహించారని ఇడితో పాటు సిబిఐ ఆరోపిస్తోంది.

## నేడు గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల నిరసన

### రాహుల్‌గాంధీ ఎంపి పదవిని రద్దు చేయడం మోడీ కక్ష సాధింపు చర్యల్లో భాగమే

### టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎంపి పదవిని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం గాంధీభవన్ ముందు ఉన్న గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ముఖ్యనాయకులతో రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్ రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి నదీమ్‌జావిద్, రోహిత్ చౌదరి, సంపత్‌కుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, అజారుద్దీన్, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, కుసుమకుమార్,టిపిసిసి సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివారం గాంధీ విగ్రహం ముందు నిరసన దీక్ష చేపడుతున్నట్లు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు పాల్గొనాలన్నారు. ఇది అత్యంత కీలకమైన సమయం అన్నారు. ఇలాంటి సమయంలో మన కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. రాహుల్‌గాంధీపై మోడి ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణిలో ప్రవర్తిస్తుందన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్‌గాంధీ ప్రజలతో మమేకం అవడం, పార్లమెంటులో రాహుల్‌గాంధీ ఆధాని అంశాలను గట్టిగా నిలదీయడంతో మోడి ప్రభుత్వం తట్టులేకోపతుంద న్నారు. హిండెన్ బర్గ్ షేర్ల కుంభకోణాన్ని బయటకు తీయడంతో అదే విషయాన్ని కాంగ్రెస్ గట్టిగా పోరాటం చేస్తుండడంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. 2019లో కర్నాటకలో రాహుల్‌గాంధీ మాట్లాడిన రాజకీయ ప్రసంగాన్ని ఆసరా చేసుకుని కేసు వేశార న్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దీక్ష చేపట్టినట్లు, దీన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఇందిర నుంచి రాహుల్ వరకు గాంధీ కుటుంబం ఆలోచన ఒక్కటే

### కోర్టు తీర్పులకు బిజెపిని తప్పుపట్టడం కాంగ్రెస్ చవకబారుతనం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** నెహ్రూ, గాంధీ కుటుంబానికి భారతదేశాన్ని, కోర్టులు, ఎన్నికల సంఘం మొదలైన రాజ్యాంగబద్ధమైన సంస్థలను అగౌరవపరచడం అలవాటు అయిపోయిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. 2019లో కర్నాటక ఎన్నికల ప్రచారంలో నోటి దురుసుతో చేసిన వ్యాఖ్యలపై కేసు విచారణ సందర్భంగా గాంధీ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ రాష్ట్రాలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ప్రవర్తిస్తున్న పార్టీలు మద్దతు ప్రకటించడంపై కిషన్‌రెడ్డి స్పందించారు. గాంధీకుటుంబానికి మొదటి నుంచి రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ సంస్థలను అపహాస్యం చేయడం అలవాటు అయిపోయిందన్నారు. విపక్షాలను, న్యాయస్థానాలను, ఎన్నికలను ప్రజాస్వామ్యాన్ని నిరంతరం అవమానపరచడం, అగౌరవ పరచడం గాంధీ, నెహ్రూ కుటుంబాలకు అలావటే అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయస్థానాలను వాటి తీర్పులను గౌరవించలేని కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం తాము చేసిన తప్పులకు బిజెపిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా నోటిని అందుపులో పెట్టుకుని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగబంద్ధ సంస్థలను గౌరవించుకోవడం నేర్చుకోవాలన్నారు.

**కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగిస్తూ కేంద్రపైనా నిందలా?**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కోతకొచ్చిన పంటలు పాడై రైతులు నష్టపోవడం విచారకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిన అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, అందుకే కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని తీసుకుని వచ్చారన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం దీన్ని అమలు చేయడం లేదన్నారు. ఇటీవల సిఎం కెసిఆర్ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పర్యటించిన ఎన్‌డిఆర్‌ఎఫ్ నుంచి నష్టపరిహారాన్ని అందిస్తానని చెప్పారన్నారు. అయితే ఎస్‌డిఆర్‌ఎఫ్ నిధులలో 75శాతం కేంద్ర ప్రభుత్వం నమకూరుస్తుందన్నారు. 2014-15 నుంచి ఇప్పటి వరకు రూ.2196.60కోట్లను కేంద్ర ప్రభుత్వం తెలంగాణాకు విడుదల చేసిందన్నారు. దీంతోపాటు ఎన్‌డిఆర్‌ఎఫ్ కింద రూ.873.27కోట్లు విడుదల చేసిందని, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ కలిసి మొత్తం రూ.3069.87 కోట్లు విడుదల చేసిందన్నారు. 202223 ఆర్థిక సంవత్సరానికి సంబందించి మరో రూ.188.80కోట్లు కేంద్ర ప్రభుత్వ జమ చేయనుందన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే నష్టపోయిన రైతులకు ఎస్‌డిఆర్‌ఎఫ్ ఇస్తున్న పరిహారంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం అసత్యాలను ప్రచారం చేయడం మానుకుని ప్రజల ముందు వాస్తవాలు చెబితే హుందాగా ఉంటుందన్నారు.

## గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారించిన జమ్మలమడుగు కోర్టు

### ముగ్గురి వాంగ్మూలాలను నమోదు చేసిన న్యాయమూర్తి

**కడప క్రైం, మార్చి 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో 3వ నిందితుడిగా ఉన్న గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి సూరమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు శనివారం జమ్మలడుగు కోర్టులో హాజరయ్యారు. ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతిరెడ్డిని ఇటీవల కాలంలో పులివెందులకు చెందిన కొమ్మ పరమేశ్వర్‌రెడ్డి, కొమ్మ సునీల్‌కుమార్‌రెడ్డిలు ఆమె వద్దకు వచ్చి ఆమెను బెదిరించడంతో పాటు నీ భర్తను వివేకాను చంపినట్లే చంపుతామని భయభ్రాంతులకు గురి చేయడంతో వారిరువురిని పులివెందుల పోలీసులు అరెస్టు చేశారు.


ప్రస్తుతం పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే శనివారం ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి కాంతమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు జమ్మలమడుగు కోర్టులో విచారణకు హాజరయ్యారు. జడ్జి ముగ్గురిని విచారించి 164 సీఆర్‌పీసీ కింద వారి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే జడ్జి ఎదుట హాజరైన వీరిని విచారణ ముగిసిన తరువాత పోలీసులు ప్రత్యేక బందోబస్తుతో పులివెందులకు తతీసుకెళ్లారు.

వివేకా హత్య కేసులో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి 3వ నిందితునిగా సీబీఐ తన దర్యాప్తులో రుజువైందని ఏడాది క్రితం సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఉమామహేశ్వర్‌రెడ్డి జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

తనకు బెయిల్ ఇవ్వాలని ఉమామహేశ్వర్‌రెడ్డి కడప జిల్లా కోర్టుతో పాటు ఏపీ తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటీషన్ దాఖలు చేసినప్పటికీ బెయిల్ ఇవ్వడానికి కోర్టు తిరస్కరించింది. ఉమామహేశ్వర్‌రెడ్డి బెయిల్ పిటీషన్ దాఖలు చేసిన సమయంలో వివేకా భార్య సౌభాగ్యమ్మ అతనికి బెయిల్ ఇవ్వరాదని ఇస్తే కేసులో సాక్షులను బెదిరించి తారుమారు చేసే అవకాశం ఉందని ఆమె తన తరుపు న్యాయవాది ద్వారా పిటీషన్ దాఖలు చేసింది.

అప్పట్లో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి వేసిన బెయిల్ పిటీషన్‌ను కోర్టు వేసింది. తాజాగా ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్యను బెదిరించిన పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డిలు ముదాయిలుగా ఉన్న నేపథ్యంలో అతని కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని జడ్జీ నమోదు చేయడం గమనార్హం.

## ఆకాశంలో అద్భుత దృశ్యం.. చంద్ర, శుక్ర సంయోగం



### 28న అయిదు గ్రహాలు ఒకేచోట కలిసే అరుదైన దృశ్యం

**న్యూఢిల్లీ, మార్చి 25:** సౌరకుటుంబంలో అత్యంత ప్రకాశవంతమైన శుక్రుడు చంద్రునికి అత్యంత సమీపంగా వచ్చి కనువిందు చేసింది. ఈ శుక్ర, చంద్ర సంయోగం ఒక అద్భుతం అంటున్నారు ఖగోళ శాస్త్రవేత్తలు. ప్రకృతిలో మానవ మేధస్సుకు అందని అనేక వింతలు విశేషాలున్నాయి. నేల, నింగి, నీరు అన్నింటా వింతలే. అవి ఆవిష్కృతం అవుతుంటే మనసు పులకిస్తుంది. తాజాగా ఆకాశంలో అద్భుతం చోటు చేసుకుంది. మార్చి 24న పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన వేళ ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. చంద్రశుక్రగ్రహాల సంయోగం జరిగింది. సౌరకుటుంబంలో అత్యంత ప్రకాశవంతమైన శుక్రుడు చంద్రునికి అత్యంత సమీపంగా వచ్చి కనువిందు చేసింది. ఈ శుక్ర చంద్ర సంయోగం ఒక అద్భుతం అంటున్నారు ఖగోళ శాస్త్రవేత్తలు. అద్భుతం మార్చి 24 శుక్రవారం సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు ప్రారంభమై ఐదున్నర గంటలకు ముగిసింది. దీనిని ప్రముఖ పర్యాటక కేంద్ర లద్దాక్‌లోని అన్‌లే అబ్జర్వేటర్‌లో పరిశీలించారు శాస్త్రవేత్తలు. ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఈ అద్భుత దృశ్యం కనిపించింది.

సౌరవ్యవస్థతో పాటు 9 గ్రహాలు వాటిలోని అద్భుతాలు రహస్యాలు మానవళిని అబ్బురపరుస్తూనే ఉన్నాయి. ఈ రాత్రి ఆకాశంలో అరుదైన సంయోగాలలో ఒకటి శుక్రుడు చంద్రుని వెనుక అదృశ్యమవుతున్నట్లు అనిపించింది. రాత్రివేళ ఆకాశంలో చంద్రునికి కింది భాగంలో అతి సమీపంగా ఓ చుక్క కనిపించిందని అదే శుక్రగ్రహంగా శాస్త్రవేత్తలు పేర్కొ న్నారు. ఈ రెండూ చాలా దగ్గరగా కనిపించినా వాస్తవానికి వాటి మధ్య దూరం 18.54 కోట్ల కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. శుక్రుడు సౌరవ్యవస్థలోని ప్రకాశవంతమైన గ్రహాలలో ఒకటి. ఎందుకంటే 70శాతం సూర్యరశ్మిని తిరిగి ప్రతిబింబిస్తుంది. భూమికి దగ్గరగా ఉండే గ్రహం. కాగా ఈ అద్భుత దృశ్యాన్ని మార్చి 25 కూడా వీక్షించవచ్చని ప్లానెటరీ సొసైటీఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ తెలిపారు. ఇలాంటి వింతలు ఈ యేదాది ఆగస్టు వరకు కొనసాగుతాయన్నారు. మార్చి 28న బృహ స్పతి, బుధుడు, శుక్రుడు, యురేనస్, అంగారకుడు ఈ అయిదు గ్రహాలు ఒకేచోట చేరి ఆకాశంలో అరుదైన దృశ్యాన్ని సృష్టిస్తాయని అన్నారు.

## యూఎస్ కాన్సులేట్ వెలుపల 'వందేమాతరం' నినాదాల హోరు!

**వాషింగ్టన్, మార్చి 25:** ఖలిస్తాన్ మద్దతుదారులు యూకెలోని భారత్ హైకమిషన్‌పై దాడి చేసిన ఘటన మరువ మునుపే సుమారు రెండు వేల మంది వేర్పాటు వాదులు భవంతి సమీపంలో నిరసనలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై భారత ప్రభుత్వం తీవ్ర నిరసనలు తెలియజేస్తూ తగిన చర్యలను తీసుకోవాలని యూకేని కోరింది. దీంతో అప్రమత్తమైన లండన్ పోలీసులు వేర్పాటువాదుల దాడి యత్నాన్ని విఫలం చేశారు. ఈ నేపథ్యంలో ఖలిస్తాన్ మద్దతుదారులకు ప్రతిస్పందగా అమెరికాలోని శాన్‌ప్రావిన్స్‌లో భారత హైకమిషన్ వెలుపల భారతీయుల బృందం జాతీయ జెండాను, యూఎస్ జెండాను పట్టుకుని ఊపుతూ వందేమాతరం, భారత్‌మాతాకీజై అని నినాదాలు చేశారు. మరోవైపు ఢోల్ దరువులు కూడా మారుమ్రోగాయి. అదే సమయంలో కొంతమంది నిరసనకారులు దూరంగా ఖలిస్తాన్ జెండాలను ఊపుతూ కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. కాగా శాన్‌ఫ్రాన్సిస్కోలో భారతీయ కాన్సులేట్‌పై ఒక గుంపు దాడి చేసి భవనం వెలుపల గోడపై ఫ్రీ అమృత్‌పాల్ అని రాసి భారీ గ్రాఫిటీని స్ప్రే చేసిన కొద్ది రోజుల తర్వాత ఇది జరగడం గమనార్హం.

అంతేగాదు అంతకుమునుపు యూఎస్‌లోని భారత్ హైకమిషన్ వెలుపల ఖలిస్తానీ మద్దతుదారులు భారత్ జెండాను తొలగించారు. ప్రతిగా పెద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. అలాగే భారత్ దీనిపై తీవ్రంగా నిరసించడమేగాక ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిందిగా ఒక ప్రకటనలో యూఎస్‌ని కోరింది.

## త్వరలో సికింద్రాబాద్-తిరుపతి వందేభాతర్ ఎక్స్‌ప్రెస్



వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 25, ప్రభాతవార్త:** భారత్ రైల్వే చరిత్రలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ చాలా ప్రత్యేకమైంది. అతి తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఇప్పుడు ఈ ట్రైన్‌ల్లో ప్రయాణిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య పరుగులు తీసుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇప్పుడు సికింద్రాబాద్ నుంచి తిరుపతి మధ్య ఈ రైల్‌ను నడుపనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. వచ్చే నెల 8న పట్టాలెక్కనున్నట్లు తెలిసింది.

రైలు ప్రారంబోత్సవ ఏర్పాట్లను చేసుకోవాలని రైల్వే అధికారులకు ఉన్నతాధికారుల నుంచి ఇప్పటికే సందేశం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం నుంచి వేలాది మంది తిరుపతి దర్శనానికి వెళ్లుతుంటారు. టికెట్ దొరకడం చాలా సమస్యలు తలెత్తుతాయి. వందేభారత్ రాకతో ప్రజలకు ఈ సమస్య తీరనుంది. తిరుపతికి కాజీపేట...విజయవాడ, నల్గొండ...గుంటూరు, మహబూబ్ నగర్... కర్నూల్, వికారాబాద్...తాండూర్.... .రాయచూర్ ఇలా నాలుగు మార్గాల్లో రైళ్ల రాకపోకలు సాగిస్తున్నారు. సికింద్రాబాద్...తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను నల్గొండ... మిర్యాలగూడ....గుంటూర్ మార్గంలో నడిపించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఏయే స్టేషన్లలో రైలు ఆగుతుందనే విషయాలపై స్పష్టత రావల్సి ఉంది.

తెలంగాణ ప్రభుత్వం
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం. 34/TS/EE/R&B/KGM/2022-2023 తేది: 23.03.2023
పనిపేరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుండాల నుంచి వస్రారోడ్‌పై కిమీ 3/8-10 వద్ద శాశ్వత పునరుద్ధరణకు పాడైన పైపు కల్వర్ట్‌కు FDR. ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం-మైలారం కావర్ మైన్స్ రోడ్ యొక్క కిమీ 12/0 నుండి 17/220కు రెండు లేన్‌కు వెడల్పు చేయుట. ఉప-పని: రహదారి భద్రత దృష్ట్యా అడ్డంకుల ఏర్పాటు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కిమీ. 0/0 నుండి 2/8 రోడ్‌లో వంపుగూడెం, శాంతినగర్ మరియు కోటగడ్డ (వయా) కొమరారం-మాణిక్యారం రోడ్‌కు అభివృద్ధి పనులు. ఉప-పని: రహదారి భద్రత దృష్ట్యా అడ్డంకుల ఏర్పాటు 1,2,3 పై పనులకు అంచనా మొత్తం (రూ.లక్షలలో) 9.00, 8.00, 3.10. బిడ్ డాక్యుమెంట్స్ యొక్క జారీ: 28.03.2023, 10.04.2023 మ.2.00గం. బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 10.04.2023 మ.2.30గం. తెరచు తేదీ: 10.04.2023 సా.4.00గం. ఫోన్ నం. 08744-242779. తదుపరి వివరాలు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. జిల్లా (R&B) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B) స్పెషల్ డివిజన్-కొత్తగూడెం.
DIPR.No.3933-DP/CL/Advt/1/2022-23 తేదీ: 25.03.2023

# పోలవరం..'ఎత్తులు..పైఎత్తులు'

**ఆంధ్రరాష్ట్ర ప్రజల కలల సాకారం.. పోలవరం ప్రాజెక్టు... కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేస్తూ ఏలూరుజిల్లా, పోలవరం సమీపంలో నిర్మాణంలో ఉన్న బహుళార్థ సాధక నీటిపారుదల పథకం. విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈపథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన విషయం విదితమే. అయితే నేటికీ**



**కూడ ఈ ప్రాజెక్టు కలసాకారం కాలేదంటే.. పోలవరం విషయంలో ఎక్కడ దోషం ఉంది. ఎక్కడ పాపం ఉంది అన్నది ఎవరికీ అర్థంకావటం లేదు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నారని చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. ఎత్తు తగ్గిస్తే పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు కానేకాదు. అదే సమయంలో దీనిపై ఆంధ్రప్రదేశ్ పెట్టుకున్న ఆశలు నెరవేరవు. అస్సలు పోలవరం జీవనాడి కూడ కాదు.**

కంచి సురేష్ బాబు

పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ జీవనాధారంగా ప్రజలు కలలు కంటున్నారు.. సర్ అర్థర్ కాటన్ భారతదేశపు నదుల అనుసంధానం గురించి ప్రాథమిక సూచనలు చేసినప్పటికీ, 1930-40 కాలం వరకు పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు.. 1941లో మద్రాసు రాష్ట్ర ప్రధానఇంజనీరు, దివాన్ బహుద్దూర్ ఎల్.వెంకటకృష్ణ అయ్యర్, గోదావరి నదిపై పోలవరం వద్ద జలాశయాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు.. 1946-47లో ప్రఖ్యాత ఇంజనీర్ కెఎల్‌రావు ఇచ్చిన నివేదిక భద్రాద్రి రాముని పేరునో రామపాద సాగరం'గా పిలవబడ్డ ప్రాజెక్టు ఇది..

**ప్రాజెక్టు వివరాలు:** 130.0 మీటర్ల గరిష్ట ఎత్తు ఉన్న ఆనకట్ట, ఎడమవైపు విశాఖపట్నం ఓడరేవు వరకు 209 కిమీ. పొడవైన కాలువ, కుడివైపు కృష్ణానది వరకు 200 కి.మీ పొడవైన కాలువ... అటుపైన గుండ్లకమ్మ నది వరకు మరో 143 కి.మ పొడవైన కాలువ. 150 మెగావాట్ల సామరధ్యం కలిగిన విద్యుదుత్పత్తి కేంద్రం..

అప్పట్లో రామపాద సాగర్‌గా పిలవబడ్డ ఈ పథకాన్ని ప్రస్తుతం పోలవరం సాగునీటి ప్రాజెక్టు అనే పేరుతో వ్యవహరిస్తున్నారు. పోలవరం జలాశయం,, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు చత్తీస్‌గఢ్, ఒరిస్సాలోకి కూడ విస్తరించి ఉంది.. ఈ పథకం పూర్తయిన తర్వాత విశాఖపట్నం, ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల సాగునీటి అవసరాలే కాక , విశాఖ మహానగరం మంచినీటి అవసరాలు , విశాఖపట్నం చుట్టుపక్కలనున్న తీరప్రాంత పరిశ్రమల పారిశ్రామిక అవసరాలు తీరుస్తుందని అంచనా.. అంతేకాకుండా విద్యుత్ ఉత్పాదన, జలరవాణాలోని ఇబ్బందులను అధిగమించటానికి, చేపల పెంపకానికి దోహదపడనుంది.. ఈ పథకంలో భాగంగా 80 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణానదిలోకి మళ్లిస్తారు.. మిగులు జలాలు అధికరంగా ఉన్న నదుల నుంచి నీటికొరత ఉండే నదులకు నీటిని మళ్లించే బృహత్ పథకరో గంగా-కావేరి నదుల అనుసంధానం'లో పోలవరం ఒక భాగమైంది.. ఇక్కడ గోదావరి మిగులు జలాల ఉన్న నది.. కృష్ణానది నీటి కొరత ఉన్న నది.. పశ్చిమ గోదావరి జిల్లాలోని రామాలపేట గ్రామం వద్ద (రాజమండ్రి-కొవ్వూరు రోడ్డు నుంచి 34కి.మీ,దూరం. ధవళేశ్వరంలోని కాటన్ ఆనకట్టకి 42 కి.మీ ఎగువన) నిర్మిస్తున్న ఈ పథకం అంచనాలు విలువ గడచిన లెక్కల ప్రకారం 16,716కోట్లుగా ఉంది.

**నేపథ్యం ఇలా:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయాధారితమైంది.. భారతదేశంలోని సగటు సాగుభూమి 22 శాతంగా ఉంది.. ఉత్తరప్రదేశ్ సాగుభూమి 22శాతంగా ఉంది.. కాగా పంజాబ్ సాగుభూమి 35శాతంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్



సాగుభూమి 14శాతం మాత్రమే.. చాలా తక్కువ కాలువల ద్వారా నీటి లభ్యత ఉన్న కృష్ణా-గోదావరి డెల్టాల్లోని 22 లక్షల ఎకరాల్లోనూ ,నాగార్జునసాగర్ ద్వారా నీటిలభ్యత ఉన్న నల్లగొండ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 20 లక్షల ఎకరాల్లోనే సాగుజరుగుతోంది.గోదావరికి ఎడమవైపు ఉన్న తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలోని మెట్ట ప్రాంతాలు, కుడివైపున్న పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు గోదావరి తప్ప మరో నమ్మకమైన నీటివనరు లేదు.. కాగా వర్షాలు సరిగా కురవని సమయాల్లో కరువుకి గురవుతూ ఉండటం మనం గమనించిందే.. ఈ ప్రాంతాల్లో ప్రవహించే ఏరులు, నదులు పూర్తిగా వర్షాధారాలు అయినందున ఆధారపడిదగినవి కావు. అందువల్ల ఈ ప్రాంతాల్లో సాగుని ఆధారపడదగిన నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించటం ద్వారా పరిరక్షించాల్సి ఉంది.. అది పోలవరం వలన మాత్రమే ఈ అనిశ్చిత పరిస్థితులు, ఈ ప్రాంతాల వెనుకబాటుతనాన్ని పోగొట్టగలదు..

**ఎత్తిపోతల పథకాలు:** పోలవరం పూర్తికావటానికి చాలా కాలం పట్టనుంది.. అందుకే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో పట్టిసీమ, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాలను చేపట్టింది..పట్టిసీమ ఎత్తిపోతల పథకం,పోలవరం మండలంలోని పట్టిసీమ వద్ద పోలవరం కుడికాలువకు నీరు తరలించటానికి నిర్మించారు. 2015లో దీని నిర్మాణం రూ.1299 కోట్లు ఖర్చుతో పూర్తయింది.. రూ.1,638 కోట్ల అంచనా వ్యయంతో పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం 2017 ఆగస్టులో తొలివిడత పూర్త యింది.. దీన్ని ద్వారా ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఏలేరు జలాశయానికి తరలించనున్నారు.

**జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు :** పోలవరం ప్రాజెక్టును 2014లోనే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. 2017 జనవరినాటికి పోల వరంపై రూ.8,898 కోట్లు ఖర్చుపెట్టారు. జాతీయప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత 2014 నుంచి 2017 వరకు ఖర్చుపెట్టిన నిధులు రూ.3,349.70కోట్లుగా లెక్కలు చెబుతున్నాయి.. కాగా 2014 మార్చి నుంచి 2017 జనవరి నాటికి పోలవరం అథారిటీ ద్వారా కేంద్రం ఇచ్చిన నిధులు పరిశీలిస్తే రూ, 2,918.54 కోట్లుగా ఉంది.. పోలవరం నిర్మాణానికి అయ్యే నిధులను నాబార్డు కేంద్రానికి రుణంగా ఇవ్వనుంది.. కాగా వీటిని పోలవరం ప్రాజెక్టు అథారిటీ ద్వారానే ఖర్చుచేస్తున్నారు. 2014 జనవరి 1 నాటి అంచనాల ప్రకారమే ప్రాజెక్టు వ్యయాన్ని పూర్తిగా భరిస్తామని కేంద్రం ప్రకటించింది.. అయితే ఈ అంచనాల కంటే అదనంగా ఖర్చు అయితే దాన్ని రాష్ట్రమే భరించాల్సి ఉందనే సంగతి తెలిసిందే.

**ఇపుడేం జరుగుతుందంటే..?:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.. పోలవరం ప్రాజెక్టు నీటినిల్వపై లోక్‌సభలో జలశక్తి శాఖ ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చింది.. పోలవరం ఎత్తు ప్రస్తుతానికి 41.14 మీటర్లకే పరిమితం అని తేల్చింది.. తొలి దశలో 41.15 మీటర్ల మేరకు పోలవరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయనున్నట్టు పేర్కొంది.. కాగా తొలిదశ సహాయ, పునరావాసం అంతవరకే అని జలశక్తి శాఖ తేల్చిచెప్పేసింది.. ఇదిలా ఉండగా తాజా పార్లమెంట్ సమావేశాల్లో వైకాపా ఎంపి సత్యవతి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయమంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ లిఃతపూర్వక సమాచారంతో వివరాలు వెల్లడిం చారు..తొలిదశ సహాయ, పునరావాసం 2023 మార్చినాటికే పూర్తికావాల్సి ఉందని పేర్కొన్నారు..

**ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యంపై కేంద్రం కీలక ప్రకటన**

తొలిదశలో 20,946 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పున రావాసం ఖారారైనట్టు వెల్లడించింది.. ఇప్పటి వరకు కేవలం 11,677 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పునరావాసం కల్పించినట్టు పేర్కొంది. సహాయ, పునరా వాసం మార్చి నాటికే పూర్తికావాల్సి ఉన్నా అందులో కూడ జాప్యం జరినట్టు తెల్చిచెప్పింది.

**ప్రస్తుతానికి 41.15మీటర్ల ఎత్తుకే పరిమితి: ఏపి సిఎం జగన్ :** పోలవరం విషయానికొస్తే ప్రస్తుతం దాని ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం చేసినట్టు ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో పేర్కొ న్నారు.. ఇది తొలిదశ మాత్రమే అని స్పష్టం చేశారు. ఇక పోలవ రం పూర్తిగా 45.7 మీటర్ల వెడల్పు వరకూ కడతామని సిఎం జగన్ పేర్కొన్నారు.. ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని అన్నారు. పోలవరంలో ప్రవహించే ప్రతినీటిబొట్టు వైఎస్సార్ పేరుతోనే ఉంటుందని ఆయన కష్టం ఆయన కలల ఫలితమే పోలవరం ప్రాజెక్టు అంటూ సిఎంజగన్ పేర్కొన్నారు. పోలవరం విషయంలో చంద్రబాబు అబద్ధాలు తప్పా చేసిందేమీ లేదని ఎపి సిఎం జగన్ దుయ్యబట్టారు..

**తెలుగుదేశం సహా విపక్షాల ధ్వజం:** ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు విషయంలో ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు అంటే కేంద్రం నిధులు ఇస్తే తప్ప కుదిరేది కాదు.. ఏపి సర్కార్ అది పెట్టుకోవటం అసాధ్యం,,, పోలవరం పునరావాసం ఖర్చుని తగ్గించుకోవాలంటే ఎత్తుని తగ్గించటమే మార్గం అని భావిస్తే,, మాత్రం 41.14 మీటర్ల వద్దనే ఈ ప్రాజెక్టు ఆగిపోతుంది.. దీని మీదనే తెలుగుదేశం సహా విపక్షాలు అంతా ధ్వజమెత్తుతున్నాయి. చూడబోతే ఎపి అసెంబ్లీలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిందీ,, కేంద్రం చెప్పింది ఒక్కటిలాగే అన్పిస్తోంది. నిత్యం ఇది తొలి దశ మాత్రమే అంటున్నారు.. కానీ మలిదశ ఉంటే అది 45.7 మీటర్ల ఎత్తు రియల్ డిజైన్ ప్రకారం పూర్తిచేస్తేనే పోలవరంకు సార్థకత ఉంటుందని అంటున్నారు. ఏదెలా ఉన్నా పోలవరంచుట్టూ ఎత్తులు పైఎత్తులు అల్లుకుపోతున్నాయి. అంతిమంగా ఇం దులో నిజమెంతో జరిగేది అనే ప్రశ్న తల్లెత్తుతోంది..అసలు పోలవరం ఎత్తు విషయంలో ఎత్తులు, పల్లాలు, వ్యూహాలు ఎవరిని అన్నది తెలియాలంటే కొన్నాళ్లు వేచిచూడాల్సిందే మరి. ●

# చిక్కడు.. దొరకడు!

పంజాబ్

ఎ.వి.వి ప్రసాద్

దేశంలోని పోలీసులను, నిఘా విభాగం అధికారులను నిద్రపోనివ్వకుండా ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్న వ్యక్తి ఇప్పుడు ఒకడున్నాడు. మూడు పదుల వయసు దాటకుండానే అనేక రాష్ట్రాల అధికార యంత్రాంగాన్ని ముప్పుతిప్పలు పెడుతున్నాడు. వారం రోజులుగా అతడొక సంచలన వార్త. సిక్కులను సార్వభౌమాధికార దేశం కావాలన్న ఖలిస్థానీ జెండాను చేతపట్టుకొని, ఆ ముసుగులో ప్రజలను భయభ్రాంతులను చేస్తూ 'ఉగ్రముద్ర' వేయించుకున్నాడు. నెల రోజుల క్రితం అమృత్‌సర్‌లో ఓ పోలీసు స్టేషన్‌పై అతడి బృందం దాడి చేసినప్పటి నుంచి వార్తల్లోకి ఎక్కువగా వస్తున్నాడు. అతడి కోసం గాలింపు కూడా ఉధృతమైంది. చిక్కినట్లే చిక్కి తప్పించుకొంటున్నాడు. అతడు చేసిన హెచ్చరికలు అందరిలో గుబులు పుట్టిస్తున్నాయి.ఏక్షణాన ఎక్కడ, ఎవరిపై దాడులు జరుపుతాడో అనేభయం అందరిలో పెరిగిపోతోంది. ముఖ్యంగా రాకీయ నాయకులు గుండెలు భద్రంగా పట్టుకొని తిరుగుతున్నారు. ఒకవర్గం రాజకీయ నాయకులు, అధికారులు అతడి పేరు చెప్తేనే హడలిపోతున్నారు. అతడే అమృత్‌పాల్ సింగ్. ఇప్పుడు పంజాబ్‌లో మళ్లీ పెరుగుతున్న వేర్పాటువాదానికి అతడే కేంద్రబిందువు. 'వారిస్ దే పంజాబీ' (పంజాబ్ వారసులం) అనే వేర్పాటువాద సంస్థను స్థాపించి, ఆ సంస్థ మాటున ప్రత్యేక వాదంతో అమృత్‌పాల్ గత కొంతకాలంగా చెలరేగుతున్నాడు.అతడి పేరు,అతడి కదలికలు,అతడి వ్యవహారాన్ని బట్టి పంజాబీగానే అనుకోవాలి. కానీ అతడి మూలాలు పాకిస్థాన్‌లో ఉన్నాయని కూడా వినిపిస్తోంది. నటుడు, ఖలిస్థాన్ ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటించిన సందీప్‌సింగ్ సిద్ధూ స్థాపించిన 'వారిస్ పంజాబ్ దే'కు ప్రస్తుతం అమృత్‌పాల్ నాయకత్వం వహిస్తున్నాడు. అచ్చం భింద్రన్‌వాలే తరహాలో వేషం వేసుకొని 40యేళ్ల క్రితం నాటి వేర్పాటు వాదాన్ని మళ్లీ రగిలిస్తూ ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నాడు. పాకిస్థాన్ ఐఎస్ఐ నుంచి, కొన్ని పాశ్చాత్య దేశాల్లోని ఉగ్రసంస్థల నుంచికూడా అతడికి మద్దతు లభిస్తున్నట్లుగా తెలుస్తోంది. దుబాయ్‌లోని తమ బంధువుల ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో చాలా కాలం ట్రక్కు డ్రైవర్‌గా పనిచేసిన అమృత్‌పాల్ హఠాత్తుగా ఉగ్రరూపం దాల్చడమే అందరిని ఆశ్చర్యపరుస్తోంది. అక్కడి నుండి భారత్‌కు తిరిగిరాగానే ఖలిస్థాన్ ఉగ్రవాదిగా మారిపోయాడు. పోలీసు స్టేషన్లపై దాడులు జరుపుతూ తుపాకులు, తూటాలు పోగుచేసి ఓ పెద్ద మిత్రబృందాన్ని తయారు చేసుకొని వారి సాయంతో చెలరేగిపోతున్నట్లుగా చెబుతున్నారు.1984లోఅమృత్‌సర్ స్వర్ణాలయంలో జరిగిన ఆపరేషన్ బ్లూస్టార్



అమృత్‌పాల్ సింగ్

అందరికి గుర్తుండే ఉంటుంది. ఖలిస్థానీఉగ్రనేత భింద్రన్‌వాలేను అక్కడే హతమార్చారు.ఆతర్వాత నాటి ప్రధాని ఇందిర, పంజాబ్ సిఎంబియాంత్ సింగ్‌లకు ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడిందో,ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు కూడా అదే గతిపడుతుందంటూ అమృత్‌పాల్ ఇటీవల ఒకహెచ్చరిక చేయడంతో అధికారయంత్రాంగ మంతా అప్రమత్తమైంది. నిజంగానే అతడినుంచి ఏదో ప్రమాదం ముంచుకురావచ్చని మొత్తం నిఘా విభాగాన్నంతటిని గాలింపులోకి దించారు. గతవారం పంజాబ్‌లో అతడు దొరికినట్లేదొరికి తప్పించుకొనడంతో ఇప్పుడు మరింతగా అందరూ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంజాబ్‌లో 80వేలమంది పోలీసులున్నా అమృత్ పాల్‌ను పట్టుకోలేకపోవడం నిఘావర్గాల వైఫల్యమేనని పంజాబ్,హర్యానా హైకోర్టు రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు కూడా ఆలోచింపతగినవే. ఎంతో పకడ్బందీగా ప్రణాళిక రూపొందించినా నిందితుడు తప్పించుకోవడంపై కోర్టుఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టువ్యాఖ్యల నేపథ్యంలో చూస్తే అతడు తప్పించుకొనడం వెనుక రాజకీయం ఉన్నదా? అనే అనుమానం కూడా కలుగుతుంది. ఎందుకంటే పోలీసులు లేదా నిఘా అధికారులు నిజంగా తలచుకొంటే భింద్రన్‌వాలే వంటి వారినే మట్టుపెట్టగలరు.అప్జల్‌గురు వంటివారినిసైతం పట్టుకోగలరు. కానీ వారి ప్రయత్నాలపై రాజకీయ నీడపడితే ఓ చిన్న దొంగకూడా వారికి దొరకకుండా తిరుగుతాడు. అంటే వారే చూసీచూడనట్టు వదిలేస్తారని అర్థం. అమృత్‌పాల్ ఏకోవ లోకి వస్తాడో తేలవలసిఉంది.ఆయుధాలతో ఉన్న పోలీసులు ఓ కత్తితప్ప ఇతర మారణాయుధాలు లేని అమృత్‌పాల్‌ను ఎలా పట్టుకోలేకపోయారనే ప్రశ్నకు సమాధానం లభించవలసిఉంది. నిందితుడు తప్పించుకోడానికి సహకరించిన ఓ నలుగురిని అరెస్టు చేయగలిగారట. ఇది మరింత చోద్యం.ఆ నలుగురు అమృత్‌పాల్‌కు సహకరించిన వారే అనడానికి ఏ ఆధారాల్లేవు.ఏవో కొన్ని అరెస్టులు జరపాలి గనుక జరిపినట్లు ఉందిగానీ పోలీసులు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లుగా మాత్రం కనిపించదు.అతడు గత ఆదివారం కురుక్షేత్ర ప్రాంతంలో ఒక మహిళతో పాటు ఉన్నట్లుగా కనుగొన్నామని పోలీసులు అంటున్నారుగానీ ఎందుకు పట్టుకోలేకపోయారన్నది మాత్రం చెప్పడంలేదు. అతడికి చాలామంది మహిళలతో సంబంధాలున్నట్లుగా కూడా చెబుతున్నారు. వారందరు కూడా ఖలిస్థాన్ సానుభూతి పరులేకావచ్చు.ఆతర్వాత అతడు ఉత్తరాఖండ్‌లో కనిపించినట్లుగా వార్తలు వచ్చాయి. అక్కడ కనిపించాడు, ఇక్కడ కనిపించాడు అనేవారేగాని, అతడిని పట్టుకొన్నామని మాత్రం ఒక్కరూ చెప్పలేకపోతున్నారు. అమృత్‌పాల్ వార్తలు వెలువడుతున్నప్పటి నుంచి లండన్, మరికొన్ని చోట్ల కూడా ఖలిస్థాన్ మద్దతుదారుల ఆందోళనలు పెరిగిపోయాయి. ఇది పంజాబ్ విషయమనుకొని వదిలేయకుండా అన్ని రాష్ట్రాల నిఘా విభాగాలు, పోలీసులు పకడ్బందీగా వలపన్నితేనే అతడు దొరుకుతాడు. అతడిని పట్టుకొనడంలో ఆలస్యం చేస్తే అది చాలా ప్రమాదకరమనే చెప్పాలి. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అతడికి మద్దతుదారులు ఏర్పడుతున్నారు. ప్రభుత్వాలు మెలకువతో వ్యవహరించాల్సి ఉంది. ●

# ఆమె అక్రమాస్తులు వేలకోట్లు!

ఉజ్బెకిస్థాన్

గన్ని మోహన్

ప్రపంచదేశాల్లో ఈమె పేరు ఇపుడు ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారుతోంది. ఒక నియంత కూతురు అయిన ఆమె రెండువేల కోట్ల ఆస్తులను కూడబెట్టారంటే రాజకీయ అధిపతులతోపాటు ప్రపంచ దిగ్గజాలు సైతం నోరెళ్లబెడుతున్నారు. రష్యా కూటమి విచ్ఛిన్నం తర్వాత స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన ఉజ్బెకిస్థాన్‌ను మూడుదశాబ్దాలపాటు పాలించిన ఇస్లామ్ కరిమోవ్ కుమార్తె గురించే ఈ ఆసక్తికరమైన చర్చ అంతా. ఇస్లామ్‌కరిమోవ్ తన అధికార పరిరక్షణ కోసం అత్యంత నియంతృత్వ పోకడలను అనుసరించారని ఉజ్బెక్ ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటారు. 1989 నుంచి 2016 వరకూ ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడుగా ఉన్న ఇస్లామ్‌కరిమోవ్ తన పాలనలో పాత రష్యా విధా నాలంటే పడిచచ్చేవారని వినికిడి. అంతేకాకుండా కెజిబి తరహాలోనే ఆయన ఇంటెలిజెన్స్ వ్యవస్థను కూడా నడిపారు. వేలాదిగా రాజకీయ ప్రత్యర్థులను జైళ్లపాలు చేసారు. తనపై విమర్శ అనేది కనపడకుండా మీడియాను సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్న కరిమోవ్ ఆధునిక నియంతగానే పేరుపడ్డారు. ఇపుడు ఆయన కుమార్తె గుల్నారా కరిమోవా పేరు ఎక్కడచూసినా ధ్వనిస్తోంది. పైగా లండన్‌నుంచి హాంకాంగ్ వరకూ రెండువేల కోట్లకు పైగా ఆస్తులను అక్రమ మార్గాల్లో కూడబెట్టిందని లంచం అవినీతితో కూడబెట్టిన సొమ్ముతో ఇల్లు, ఒక ప్రైవేటు జెట్ కూడా కొనుగోలు చేసిందని ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా అధ్యయన నివేదిక వెలువరించింది. వాస్తవానికి ఇస్లామ్ కరిమోవా అధ్యక్షుడుగా ఉన్నపుడు గుల్నారా ఒక జ్యూయెలరీ కంపెనీని నడిపింది. స్పెయిన్ అంబాసిడర్‌గా కూడా పనిచేసి గూగూషా అనే పాప్ విడియోల్లో సింగర్‌గా కూడా పనిచేసింది. 2014నుంచి ఆమె బాహ్యప్రపంచంలో కనిపించలేదు. ఆమె తండ్రి అధికారంలో ఉన్నపుడే అవినీతి ఆరోపణలపై నిర్బంధం కూడా చవి చూసింది. గృహనిర్బంధం నిబంధనలు ఉల్లంఘించిం దని గుల్నారాను జైలుకు పంపించారు. తదనంతరం ఆమెపై జరిపిన దర్యాప్తుల్లో భారీ సంపద విలువలు వెలుగులోకి వచ్చాయి. రష్యా, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో పాటు 12 దేశాల్లో బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 8241 కోట్లకుపైగా ఆస్తులు కొల్లగొట్టినవారిలో గుల్నారా కూడా పాలు పంచుకున్నట్లు యూరేసియా నివేదికలు చెపుతున్నాయి. అవినీతి ఆస్తుల్లో కొంతమేర అమ్మేసిన కరిమోవా ఇప్పటికీ యుకె, స్విట్జర్లాండ్, దుబాయ్, హాంకాంగ్ వంటి దేశాల్లో ఈ నిధులతోనే 14కిపైగా ఆస్తులు కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్క



గుల్నారా కరిమోవా

లండన్‌లోనే 501 కోట్ల విలువైన ఆస్తులు ఆమె కూడబెట్టింది. బల్‌గ్రేవియా, మైఫెయిర్ వంటి ప్రాంతాల్లోని ఆస్తులకు సమస్యలు వస్తాయని తెలిసి ముందే అమ్మేసుకుంది. ఆతర్వాతనే సీరియస్‌ఫ్రాడ్ అధికారులు కొన్ని ఆస్తులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా కరిమోవా ప్రియుడు రుస్తుమ్ మదుమరోవ్ పేరిట ఒక జెట్‌ను కూడా కొనుగోలు చేసిందని సమాచారం. అక్రమాస్తులు కొనుగోలు కోసం కరిమోవా ప్రమాదకరమైన వ్యూహాలను కూడా అనుసరించినట్లు ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా సంస్థ ఉటంకించింది. 2017 వరకూ ఆమెపై ఎలాంటి దర్యాప్తులు లేకపోయినా కొన్ని దేశాలు మాత్రం కరిమోవా బ్యాంకు ఖాతాలు, ఆస్తులను స్తంభింపచేసాయి. నియంతపాలనలో ఒక కుమార్తె ఈస్థాయిలో సంపాదించిందంటే ఇపుడు ఇంకెంత మేరకు ఆస్తులను కూడబెట్టిందన్నది ఇపుడు ఉజ్బెక్‌తోపాటు ఇతర దేశాల్లోను ఆసక్తిగా మారింది. గుల్నారా తన తండ్రి హయాంలో స్పెయిన్ రాయబారిగా పనిచేయడంతోపాటు ఐక్యరాజ్యసమితిలో ఉజ్బెకిస్థాన్ తరపున శాశ్వతరాయబారిగా కూడా పని చేసారు. తండ్రి హయాంలోనే ఆమె అత్యంత శక్తివంతమైన నేతగా ఎదిగింది. తన వాణిజ్యసామ్రాజ్యం విస్తరించడంతోపాటు కుటుంబ లావాదేవీల్లోను ఆమెదే పైచేయిగా సాగింది. అయితే 2013 నుంచి ఆమె తండ్రితో విభేదాలు తీవ్రస్థాయికి రావడంతో ఆమె క్రమేపీ పట్టుకోల్పోతూ వచ్చింది. 2014నుంచి ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌లో గృహనిర్బంధంలో గడిపింది. మనీలాండరింగ్ పరంగా స్విస్ ప్రాసిక్యూషన్ కూడా ఆమెపై నడిచింది. కరిమోవాతో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని అమెరికా ట్రెజరీ బ్యాన్ విధించింది. తర్వాత పదేళ్లపాటు జైలుశిక్ష పడితే ఆ తర్వాత ఐదేళ్ల గృహనిర్బంధంగా మారింది. అయితే నిబంధనలు ఉల్లంఘించిందని మరోసారి ఆమెను జైలుకు తరలించారు. ఆఫ్ఘనీ ఉజ్బెక్ సంతతికి చెందిన అమెరికా వానయపారి మన్సూర్ మఖ్సూదిని వివాహం చేసుకుంది. 2001తర్వాత మక్సూదితో వేరుపడిన గుల్నారా తాను సొంతంగానే తన సామ్రాజ్యాన్ని చూసుకోసాగింది. రానురాను దర్యాప్తులు ముమ్మరం అయి గృహనిర్బంధం నుంచి జైలుకు తరలినపుడే స్లోపాయిజన్ ఇచ్చి అంతం చేసారన్న ఆరోపణలు కూడా వెల్లువ్వడ్డాయి. 2016 నవంబరు ఐదో తేదీ కరిమోవా విషప్రభావంతో చనిపోయినట్లు మధ్య ఆసియా న్యూస్‌పోర్టల్ సెంటర్‌వన్ ప్రకటించింది. అంతేకాకుండా ఆమెను తాష్కెంట్‌లోని ఒక మైనర్ సిమెటరీలో సమాధి చేసినట్లు కూడా ఉటంకించింది. ఆశ్చర్యం ఏమిటంటే ఆమె మరణవార్తను కుటుంబ సభ్యులు నిర్ధారించలేదు. అలాగని ఆమె ఎక్కడ ఉంటున్నదన్న ఆధారాలు వారు చెప్పలేకపోతున్నారు. ఏది ఏమైనా ఒక నియంత కుమార్తె తన సామ్రాజ్య విస్తరణను వందలకోట్ల డాలర్లతో విస్తరించిందంటే నియంతపోకడలున్న దేశాల్లో వారసులు ఇంకెంత విస్తరణ కాంక్షతో ఉన్నారో అన్న సందేహాలు మరింతగా వ్యక్తం అవుతున్నాయి. వేలకోట్లు ఆర్జించినా చివరకు ఎక్కడో అనామకంగా చరిత్ర పుటల్లో వీరు కలుస్తారనడానికి గుల్నారా కరిమోవా ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. ●

# నూతన విద్యావిధానంతో సమ్మిళిత విద్య సాధ్యమేనా?

మల్లాడి శ్రీనగేష్

కేంద్రప్రభుత్వం ఆమోదించిన నూతన విద్యావిధానం దేశంలో ప్రాథమిక విద్యాస్థాయి నుండి అనుసరించాల్సిన వివిధ వ్యూహాలు మొదలుకొనిఉన్నతస్థాయి విద్య, సాంకేతికత, వృత్తివిద్య, గ్రామీణ, పట్టణస్థాయి విధివిధానాలను మేళవించి 1986లో రూపొందించిన విద్యావిధానానికి ఒక కొత్తరూపు, ఒక ఒరవడిని దిద్దడానికి రచించబడింది. ఈ విద్యావిధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమేకాక ఉన్నతవిద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యాలక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యాచట్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అందరికీ నాణ్యమైన, సమాన విద్యాసామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. అంతేకాక ప్రభుత్వం విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కలిగించడం అంటే విద్యార్థి ప్రాథమిక, ఉన్నత విద్యవరకు తాను మాతృభాషలో చదువుకొనే అవకాశం ఏర్పరచింది. ఆంగ్లం లేదా స్థానికభాషలోనే చదవాలనే నిబంధన లేకుండా ఆయా రాష్ట్రాల భాషా బోధనలో తన నిర్ణయం తీసుకోవచ్చు. ఈ ప్రతిపాదనలన్నీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి, బాలలకు చదువుతోపాటు మనోబలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కలిగిస్తుంది. దీనికి తోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమిక స్థాయిలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రాథమికపాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరే నాటికి అవగాహనతో చదవడం,రాయడం, గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీ స్థాయికి విద్యార్థి చేరేనాటికి ప్రతి విద్యార్థి తమ తరగతి స్థాయి విద్యాసామర్థ్యాలు సాధించడం, తదనుగుణంగా ఉపాధ్యాయులను అన్ని స్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం సమ్మిళిత విద్యాలక్ష్య సాధనలో నూతన విద్యావిధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో పాఠశాలలు,తమపాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థి నేపథ్యాన్ని, పరిగణనలోకి తీసుకోవడం, అనువైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని చైల్డ్ ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం, భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యా చట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన సూత్రాన్ని కూడా బోధనా విధానంలో తు.చ తప్పక పాటించడమే ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. ఈ కీలకాంశాలను పాఠశాల యాజమాన్యాలు గ్రహించాలని,అందుకు విద్యావ్యవస్థలో ఉన్నవివిధ విభాగాలు ఉమ్మడిగా అకడమిక్ అభ్యున్నతికి కృషి చేయాలని నూతన విద్యా విధానం సమ్మిళిత విద్యాసాధనకు ఈ విషయాలను ఓ ప్రధాన భూమికగా నిర్వచించింది. ఇక సమ్మిళిత విద్యా లక్ష్యాలను పరిశీలిస్తే పిల్లల సామర్థ్యాల, వారు నేర్చుకొనే నేపథ్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిపాఠశాల యాజమాన్యం తప్పక పరిగణనలోకి తీసుకోవాలి.అనగా సమ్మిళిత విద్య అనగానే ఒక దివ్యంగులైన విద్యార్థులే కాకుండా పాఠశాలకు వచ్చే వివిధ ఆర్థిక,సాంఘిక, సామాజిక నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తద్వారా పాఠశాల లేదా ఉపాధ్యాయుడు అనుసరించాల్సిన వ్యూహాలను తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి. తద్వారానే సమ్మిళిత విద్యాలక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుంది. సమ్మిళిత విద్య అంటే సమాజంలో ఉండే పిల్లలందరినీ ఒకే గొడుగు కింద ఉన్న పాఠశాలలో చేర్చినాణ్యమైన, సమాన విద్యను అందించడం. పాఠశాలలో చేరిన విద్యార్థులందరికి సమాన స్థాయిలో అనగా కుల,వర్గ, మత, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద, గ్రామ,పట్టణ, సామాజిక వ్యత్యాసం, దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడమేనని అందరూ గ్రహించాలి. ఈ దిశగా అన్ని పాఠశాలలు, తగిన వ్యూహాలను రచించడం అందుకు ఉపాధ్యాయులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడం పాఠశాల యాజమాన్య ప్రధాన పాత్రగా గ్రహించాలి. ఈ విషయాలను పరిగణనలోనికి తీసుకొని పరిశీలిస్తే ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం సుమారు 120 మిలియన్ల మందిపిల్లలు ప్రాథమిక పాఠశాలల్లో నమోదు కాలేదు. సుమారు 30 మిలియన్ల మంది విద్యార్థులు బడిబయట ఉన్నట్లు గణాం



కాలు తెలియపరుస్తున్నాయి. వీరిలో ఎక్కువ శాతంమంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు బాలికలు, దివ్యాంగ పిల్లలున్నారు. అనగా గ్రామీణ ప్రాంతాలలో వలస అధికంగా ఉన్న పట్టణీకరణలో పనికోసం తమ పిల్లలను చిన్న పిల్లలకు సంరక్షకులుగా వ్యవహరిస్తున్న పిల్లలు ఎక్కువ శాతం బడిబయట ఉన్నట్లు తెలుస్తున్నది. మరొకవైపు భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారిని వయసు,తరగతి వారీ విద్యాసామర్థ్యాలవైపు నడిపించడం మరొకసవాలు. వాస్తవాలను పరిశీలిస్తే, పిల్లల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి కావలసిన తరగతి వ్యూహాల రచన కొరవడడం, ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో లేకపోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు మాటకన్నా సిలబస్ ఆధారిత బోధన, మంచి ప్రగతి కనబరిచే విద్యార్థులు నిర్లక్ష్యం చేయబడతారని సామర్థ్యాలల్లో వెనుకబడిన విద్యార్థుల ప్రగతి కోసం ప్రత్యేకదృష్టి సారించకపోవడం,అందుకు తగిన సమయం లేకపోవడం వంటి వివిధ కారణాలు చదువులో వెనుకబడిన విద్యార్థి తన వెనుకబాటుతనంతో పై తరగతులకు చేరే నాటికి ఫలితాలు సాధించలేక ఎంతో న్యూనతా భావాలకు గురికావడం జరుగుతోంది.తద్వారా పాఠశాలపట్ల నిర్లక్ష్యం,బడి మానేయడం వంటి అనేక సందర్భాలు తరచూ కనబడే వాస్తవాలే. వాస్తవానికి అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులు తరగతిలో తక్కువ మంది ఉన్నప్పటికీ వారిని అందరితోనూ సమానంగా అభ్యసనవైపు నడిపించడానికి పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తమ బోధనా ప్రక్రియలో మెరుగైన వ్యూహాలను అలవరచుకోవాలి. ఈ మధ్యకాలంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం సేవ్ ద చిల్డ్రన్, సిప్స్ సంస్థల భాగస్వామ్యంతో కొత్తగా రూపొందించిన లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమంలో కొన్ని ముఖ్యమైన వ్యూహాలను అనగా విద్యార్థుల అభ్యసనను పెంచడానికి, తగిన సామర్థ్యాలను పునఃప్రతిష్ఠించడానికి కొత్త పంథాలను సూచించారు. పాఠ్య బోధనతోపాటు విద్యార్థులకు ప్రాక్టీస్‌వైపు ఎక్కువ సమయాన్ని కేటాయించడం సబ్జెక్టు బోధన అంటే ప్రతిసబ్జెక్టులోనూ విద్యాసామర్థ్యాలు సాధించడానికి మూలమైన భాషా ప్రతిభను గ్రహించడం, భాషలో పటిష్టత గడించేలా విద్యార్థులను తయారు చేయడం అనగా చదవడం, రాయడం చదివిన పాఠ్యభాగాలను అర్థం చేసుకోవడం వంటి కీలకాంశాలను ప్రధానంగా గ్రహించాల్సిన అవశ్యకతల ఆధారంగా లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమం రూపొందించబడిందని చెప్పవచ్చు. ఈ విషయాలు పూర్తిగా పరిశీలిస్తే సిలబస్ పూర్తి చేయడం కన్నా నిర్ణీత సమయంలో విద్యార్థులందరూ అభ్యసనలో సహ పంక్తిలో ఉండేలా పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలి. ప్రణాళికలు రూపొందించాలి. అంతేకాక ఉపాధ్యాయుల పాఠ్యబోధనా ప్రణాళిక తరగతి గదిలో ఉన్న విద్యార్థుల వ్యక్తిగత ప్రొఫైల్ ఆధారంగా రూపొందించబడాలి.అందుకు తోడ్పడు బోధనా పరికరాలను ఉపాధ్యాయులు ముందుగానే రూపొందించుకోవాలి. దీనికి పాఠశాల యాజమాన్యం ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులుతప్పక అకాడమిక్ నాయకత్వం కలిగిఉండాలనేది వాస్తవం. అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలతోపాటు అకాడమిక్ పరంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కలిసిమెలిసి తమపాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ సమస్యలే ఎప్పటికీ పునరావృతం అయితే పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు తరగతి వారీ లేదా వయసు వారీ విద్యాసామర్థ్యాలు సాధించలేకపోవడం అనేది ఒకసవాలు అయితే సమ్మిళిత విద్యా ఎజెండాలో బడుల్లో చేరిన, చేరుతున్న వివిధ నేపథ్యాలతో ఉన్న విద్యార్థుల ప్రగతి, వారిఅభ్యసన వంటివిషయాలు మరీ కీలకం. ఇటువంటి క్లిష్టతరమైన అంశాలపై ప్రభుత్వం,పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిపెట్టాలి. అంతేకాక, సమ్మిళిత విద్యలో అందరూ మరిన్ని కోణాలవైపు దృష్టిసారించాలన్నది ప్రధానాంశం.ప్రత్యేకించి ప్రభుత్వపాఠశాలలకు వచ్చేపిల్లలు సాధారణంగా వివిధ నేపథ్యాల నుండి హాజరవుతారు.భాష,సంస్కృతి, వివిధస్థాయి కుటుంబాలు అనగా నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన, ఆర్థికంగా వెనుకబడి పిల్లల చదువుపట్ల అంతగా శ్రద్ధ కనపరచని తల్లిదండ్రుల బిడ్డలు ప్రభుత్వపాఠశాలలకు హాజరవుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఈవిధంగా పిల్లల చదువు బాధ్యత పాఠశాలపైనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని నూతన విద్యావిధానం 2020సమ్మిళిత విద్యావ్యూహాల్లో అందరికీ నాణ్యమైన విద్యనందించడానికి ప్రత్యేకఎడ్యుకేషనల్ జోన్లను ఏర్పాటుతోపాటు బాలికావిద్యను బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేక నిధి ఏర్పాటుకు కూడా ప్రతిపాదించింది. ఈ అదనపు సౌకర్యం వలన ఎక్కువ మంది పిల్లలు లాభపడే సువర్ణావకాశం నూతన విద్యావిధానం ద్వారా లభించబోతుందని చెప్పవచ్చు. ●



శనివారం కర్ణాటక చిక్‌బళ్లాపూర్‌లోని విశ్వేశ్వర్య మ్యూజియంను సందర్శించిన ప్రధాని మోదీ

# చంద్రయాన్-3 జూన్‌లోనే

## ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), మార్చి 25 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం జూన్ నెలలోనే ఉంటుందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శ్రీహరికోట నుంచి ఆదివారం జరగనున్న ఎల్‌వీఎం3 ఎం3 రాకెట్ ప్రయోగ విజయాన్ని కోరుతూ శనివారం ఆయన సూళ్లూరుపేటలోని పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీచెంగాళమ్మ ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎల్‌వీఎం4 రాకెట్ ద్వారా ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం జూన్ నెలలో శ్రీహరికోట నుంచి జరుపుతామన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు మొదలైనట్లు ఆయన చెప్పారు. అయితే దీనికి ముందు పిఎస్ఎల్‌వి సి-55, మరో జిఎస్ఎల్‌వి మార్క్2 రాకెట్ ప్రయోగాలు ఉంటాయని చెప్పారు. పిఎస్ఎల్‌వి ద్వారా సింగపూర్‌కు చెందిన కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగిస్తామన్నారు. ఈ ప్రయోగం ఏప్రిల్ మూడో వారంలోనే జరుపుతామని సోమనాథ్ చెప్పారు. జిఎస్ఎల్‌వి మార్క్2 ఆ తర్వాత ఉంటుందని, అనంతరం చంద్రయాన్-3, ఆ వెంటనే ఆదిత్య ఎల్1 ప్రయోగాలు కూడా శ్రీహరికోట నుంచి చేపడతామన్నారు. బహుశా పిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1 ప్రయోగం ఈ ఏడాది జూన్‌లోనే జరపవచ్చని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఆదివారం శ్రీహరికోట నుంచి జరగనున్న ఎల్‌వీఎం3, ఎం3 రాకెట్ ప్రయోగానికి సంబంధించి అన్ని పనులు సక్రమంగా జరుగుతున్నట్లు చెప్పారు. భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో 36 కమర్షియల్ ఉపగ్రహాలను చేరవేస్తున్నామని, అనంతరం మరిన్ని కమర్షియల్ ఉపగ్రహాలకు కూడా ఇస్రోతో ఒప్పందానికి వన్‌వెబ్ వంటి సంస్థలు ముందుకు రావచ్చని తెలిపారు. ప్రైవేటు రాకెట్ల ప్రయోగాలను గురించి ఆయన మాట్లాడుతూ ఇప్పటికే స్కైరూట్ వారి రాకెట్‌ను మన షార్ నుంచి విజయవంతంగా ప్రయోగించామని, త్వరలోనే అగ్నికుల్ వారి ప్రయోగం ఇక్కడే జరుపుతున్నామన్నారు. ఇందుకు సంబంధించి లాంచ్ ప్యాడ్ వంటివి సిద్ధం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గత రెండు మూడురోజులుగా బిజీబిజీగా ఉన్నారు. ఒకవైపు అంతరిక్ష పరిశోధనలు, మరోవైపు అంతరిక్ష ప్రయోగాలలో ఆయన క్షణం తీరిక లేకుండా గడుపుతున్నప్పటికీ ఆనవాయితీని మరచిపోకుండా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయానికి వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. రెండురోజుల క్రితం క్రూమాడ్యూల్ పరిశోధన ప్రయోగాన్ని దగ్గరుండి నిర్వహించిన ఛైర్మన్, శనివారం మొత్తం శ్రీహరికోటలోని ప్రయోగవేదికల సందర్శనతో పాటు భవిష్యత్ ప్రయోగాల గురించి ఇస్రో సీనియర్ అధికారులు, షార్ శాస్త్రవేత్తలతో చర్చించారు.



శనివారం సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తదితరులు

## ఉజ్వల సబ్సిడీ కొనసాగింపు గృహిణులకు ఎంతోమేలు

### ప్రధాని మోడీ ట్వీట్

**న్యూఢిల్లీ, మార్చి 25:** గృహిణులకు అందజేస్తున్న వంటగ్యాస్‌పై సబ్సిడీను పొడిగించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని, నిరుపేద మహిళలకు పొగలేని పొయ్యిల వాడకంతో ఇంధన వినియోగం పెరుగుతుందన్నారు. ఉజ్వల స్కీంపై సబ్సిడీని సిలిండర్‌కు 200రూపాయలు అందజేస్తోంది. ఇప్పటివరకూ కొనసాగిన ఈ సబ్సిడీని మరో ఏడాది పాటు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్రోలియం ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో ఎక్కువ ధరలు నడుస్తున్న నేపథ్యంలో కూడా ధరలు పెరుగుతాయి. అయితే సామాన్య మధ్యతరగతి గృహిణుల మేలుకోసం ఉజ్వల సబ్సిడీని ఏడాదిపాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మోడీ పేర్కొన్నారు. ఈ స్కీం వల్ల సుమారు 9.6 కోట్ల కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందని సబ్సిడీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. స్వచ్ఛ ఇంధన వినియోగంలో మహిళలకు ఆరోగ్య పరంగా ఎంతోమేలు జరుగుతుందని అలాగే జనసామాన్యానికి కనీస మద్దతుధరను పెంచడాన్నికూడా మోడీ స్వాగతించారు. దీనివల్ల రైతులకు స్వయంసమృద్ధి, సాధికారత మరింతమెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వం ముడి జనుము మద్దతు ధరను క్వింటాలుకు 300రూపాయలుపెంచి మొత్తం ధరను 5050లుగా ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1590, మృతి ఆరుగురు

### దేశంలో మొత్తం బాధితులు 4,47,02,257

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1590 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,02,257కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,62,832 మంది కోలుకోగా 8601మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,824కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,41,020కి చేరగా,79,90,824 మంది వరకు కోలుకున్నారు.1,48,433మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 68,33,284కి చేరింది. అందులో 67,59,501మంది కోలుకున్నారు.71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,75,984కి చేరింది.అందులో 40,35,028 మంది కోలుకున్నారు.40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,013కి చేరింది.అందులో 35,57,414 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు 124 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ తొలి జాబితా



**బెంగుళూరు, మార్చి 25:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు సమరానికి సిద్ధమవుతున్నాయి. తాజాగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్య ర్థుల తొలి జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలకు 124 మంది అభ్యరులతో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు కమిటీ ఖరారు చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల మొదటి జాబితా ఇదే అంటూ పార్టీ అభ్యర్థుల జాబి తాను ట్విటర్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ప్రకటించన తొలి జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత సిద్ధరామయ్య, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు డికె శివకుమార్ పేర్లు ఉన్నాయి. కాగా డికె శివకుమార్ కనకపుర స్థానం నుంచి పోటీ చేస్తుండగా సిద్ధరామయ్య ఈసారి కోలార్ స్థానం నుంచి కాకుండా వరుణ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇందుకోసం ఆయన కుమారుడు యతీంద్ర తన సీటును త్యాగం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే చీతాపూర్ నుంచి మాజీ ఉపముఖ్యమంత్రి జి.పరమేశ్వర కోరటగెరె స్థానం నుంచి బరిలోకి దిగుతున్నట్లు పార్టీ ప్రకటిం చింది. అయితే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించలేదు. ఈ ఎన్నికలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన తొలి పార్టీ కాంగ్రెస్సే. ఈ ఏడాది మే నెలతో ప్రస్తుత శాసనసభ గడువు ముగియనుంది. ఈ క్రమంలో ఏప్రిల్ మొదటి వారంలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండగా మేలో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. వయసుల వారీగా కాంగ్రెస్ జాబితా 30 ఏళ్ల లోపు 1. 40 లేదా అంతకంటే తక్కువ 12, 50 లేదా అంతకంటే తక్కువ 22, 55 లేదా అంతకంటే తక్కువ 26, 60 లేదా అంతకంటే తక్కువ 19, 60 44 కంటే తక్కువ. తొలి జాబితాలో 20 శాతం లింగాయత్‌లకు కేటాయించారు. పంచమశాలి లింగాయత్ 7, రెడ్డి లింగాయత్ 5, సదర్ లింగాయత్ 3, వీరశైవ లింగాయత్ 3, లిం గాయత్ 4, బంజిగ లింగాయత్ 3, గణిగ లింగాయత్ 2, నోనాబా లింగాయత్ 1గా ఉన్నారు.

## పాస్‌పోర్టు దరఖాస్తుల్లో దక్షిణాది రాష్ట్రాలనుంచే ఎక్కువ!

**న్యూఢిల్లీ, మార్చి 25:** కరోనా ప్రభావం విదేశీ ప్రయాణాలపై పడుతుందని వేసిన అంచనా ఘోరంగా తప్పింది. ట్రావెల్ బ్యాన్‌లు ఎత్తేయడం, పలు దేశాలు నిబంధనల సరలీకరణ గేట్లు తెరవడంతో మళ్లీ విదేశీయానాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో భారత్‌లోపాస్‌పోర్టు దరఖాస్తు సంఖ్య గణనీయంగా పెరగగా అందులో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు అత్యధికంగా పాస్‌పోర్టుల కోసం దరఖాస్తు చేసుకోవడం, మంజూరుకావడం గమనార్హం. దేశంలో లాక్‌డౌన్ శకం ముగిశాక అంటే జూన్ 1,2021 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 28దాకా భారతదేశంలో మంజూరు అయిన పాస్‌పోర్టుల సంఖ్య వివిధ రాష్ట్రాల లిస్ట్‌ను పరిశీలిస్తే అత్యధిక పాస్‌పోర్టుల మంజూరుతో మొదటి స్థానంతో పాటు మొత్తం దక్షిణ భారతదేశ రాష్ట్రాలు టాప్‌టెన్ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో కేరళకు అత్యధికంఆ పాస్‌పోర్టులు మంజూరు అయ్యాయి. 23,69,727 పాస్‌పోర్టులు జారీ అయ్యాయి. ఆ రాష్ట్రం నుంచి వలసలు కొత్త కాదన్న సంగతి తెలిసిందే. ఇక అత్యల్పంగా లక్షద్వీప్‌కు 3,086 పాస్‌పోర్టులు జారీ అయ్యాయి. ఇక అత్యధిక పాస్‌పోర్టులు జారీ అయిన రాష్ట్రాల్లో కేరళ తర్వాతి స్థానంలో మహారాష్ట్ర నిలిచింది. ఆపై వరుసగా ఉత్తర ప్రదేశ్, తమిళనాడు ఉన్నాయి. లిస్ట్‌లో నెక్ట్స్ పంజాబ్, గుజరాత్ అత్యధికంగా పాస్‌పోర్టులు మంజూరు అయ్యాయి. ఇక ఈ లిస్ట్‌లో తర్వాతి ప్లేస్‌లో ఉన్న కర్ణాటకకు 11,29,758 పాస్‌పోర్టులు జారీ అయ్యాయి. ఆ తర్వాతి ప్లేస్‌లో తెలుగు రా ష్ట్రాలు నిలిచాయి. తెలంగాణకు 10,22,887 పాస్‌పోర్టులు, ఏపిలో 7,99,713 పాస్‌పోర్టులు మంజూరు అయ్యాయి. తెలుగు రాష్ట్రాలు మధ్యలో వెస్ట్ బెంగాల్ 8,75,915 పాస్‌పోర్టులతో జాబితాలో నిలిచింది. మొత్తంగా పాస్‌పోర్టులకు దక్షిణ భారతదేశంలో ఎంత డిమాండ్ ఉందన్నది ఈ గణాంకాలు మరోసారి తేటతెల్లం చేశాయి.


## ఆరోగ్యరంగంలో 'మోడల్‌స్టేట్ ' రాజస్థాన్

**జైపూర్, మార్చి 25:** ఆరోగ్యరంగంలో రాజస్థాన్ మోడల్ రాష్ట్రంగా నిలిచిందని రాష్ట్ర ఆరోగ్యమంత్రి పర్సాదిలాల్ మీనా అసెంబ్లీలో వెల్లడించారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో ఏడుశాతం నిధులను ఆరోగ్యరంగంలోనే ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు ఆరోగ్యంగా జీవించే హక్కును కల్పిస్తోందన్నారు. ఆరోగ్యహక్కు బిల్లుపై అసెంబ్లీలో జరిగిన చర్చలో మంత్రి ప్రసంగించారు. సెలక్ట్‌కమిటీ ఈ బిల్లును అసెంబ్లీలోప్రవేశపెట్టింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. ఈసందర్భంగా మీనా మాట్లాడుతూ ప్రజల అభీష్టంమేరకే ఆరోగ్య హక్కు బిల్లు 2022ను అమలుకు తెస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఈబిల్లును సెలక్ట్‌కమిటీకి పంపించిందని అన్నివర్గాల పరిశీలనలు సలహాలు సూచనలు తర్వాతనే ఈ బిల్లు ఆమోదం కోసం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సభ్యులనుంచి వైద్యులను కూడా ఈ బిల్లుపరిధిలోకి తీసుకురావాలని సూచించారని అన్నారు. ఈబిల్లు అమలు ద్వారా రోగులకు ఆసుపత్రుల్లో వైద్యం నిరాకరించే వీలులేదని, అత్యవసర చికిత్స కు అయ్యే వ్యయం భారంగాపరిణమించి రోగిభరించలేనిపక్షంలో రాష్ట్రప్రభుత్వం ఆ ఖర్చులను తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. రాష్ట్ర హెల్త్ అథారిటీ ఇందుకోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందని మంత్రి మీనా స్పష్టం చేసారు. అలాగే ఇందుకు సంబంధించిన ఫిర్యాదులు, పరిశీలన పరిష్కారవ్యవస్థను కూడారాష్ట్ర జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. చికిత్సకోసం వెళ్లినవెంటనే ముందు వైద్యులు రోగికి చికిత్స అందించాలని విధిగా ఈనిబంధన పాటించాల్సి ఉంటుందన్నారు. పెద్ద ఆసుపత్రులకు రాయితీ ధరలపై రాష్ట్రప్రభుత్వం భూములు కూడా కేటాయించిందని గుర్తుచేసారు. అయితే ఈ అసుపత్రులను రైట్‌టు హెల్త్ బిల్లు పరిధిలోనికి తీసుకువచ్చే ప్రత్యేక ప్రొవిజన్లు లేవని స్పష్టంచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి ప్రమాణాలతోకూడిన వైద్య ఆరోగ్యసేవలు అందించేందుకే ఈ ఆరోగ్యహక్కు బిల్లును అమలుకు తెస్తున్నదన్నారు. అంతకుముందు అసెంబ్లీలో ఈ బిల్లుప్రతులను అందరు ఎమ్మెల్యేలకు పంపిణీచేసారు. ముందు ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలన్న విపక్ష సభ్యుల డిమాండ్‌ను కూడా మూజువాణి ఓటుతో తిరస్కరించారు. ఆ తర్వాత ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఎలాంటి ముందస్తు చెల్లింపు లేకుండా రాజస్థాన్‌లోని ప్రతి పౌరుడు అత్యవసర చికిత్స పొందే వతీలుంటుంది. దేశంలో రాజస్థాన్ ఈ బిల్లుతో ఆరోగ్యసేవల్లో మోడల్‌స్టేట్‌గా నిలిచిన మొట్టమొదటిరాష్ట్రంగా నిలిచిందని మంత్రి వివరించారు. ప్రతి పౌరునికి ఒపిడి, ఐపిడి సేవలు, కన్సల్టేషన్, పరీక్షలు, అత్యవసర రవాణా సదుపాయాలు, ఇతర సేవలు అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ వైద్యసంస్థల్లో నిరంతరం వైద్య సేవలు అన్నిస్థాయిల్లోను ఉచితంగానేఅ ందుబాటులో ఉంటుంది. రోడ్డుప్రమాదబాధితులు నిర్దేశిత నిబంధనలు అనుసరించి ఉచిత రవాణా, చికిత్స, బీమాలకు అర్హులవుతారు. అత్యసవరసేవల్లో పాముకాటు, జంతువుల దాడి వంటి వాటినికూడా చేర్చారు. అలాగే రోగులకు పరీక్షల రికార్డులు, చికిత్సరికార్డులు సమగ్ర వివరాలతో ఉన్న బిల్లులను కూడా ఎప్పటికప్పుడు అందచేయాల్సి ఉంటుందని మంత్రి వివరించారు.



రాజస్థాన్ ఆరోగ్యమంత్రి పర్సాదిలాల్ మీనా

## హత్య కేసులో చిలుక సాక్ష్యం.. దోషులకు జీవిత ఖైదు విధించిన కోర్టు



**లక్నో, మార్చి 25:** 2014లో జరిగిన ఒక హత్య కేసులో చిలుక చెప్పిన సాక్ష్యం కేసులో కీలకంగా మారింది. చిలుక హత్య కేసు నిందితులను పోలీసులకు పట్టించడంతో, పోలీసులు మర్డర్ కేసును ఛేదించారు. చిలుక చేసిన పని, ఇచ్చిన ఎవిడెన్స్ వల్ల ఏకంగా దోషులకు శిక్ష కూడా పడింది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఈ మర్డర్ కేసు వివరాల్లోకి వెళితే ప్రముఖ ఆగ్ర వార్తాపత్రిక ఎడిటర్‌గా పనిచేసే విజయ్ శర్మ యొక్క భార్య నీలం శర్మ ఫిబ్రవరి 20, 2014వ సంవత్సరంలో హత్య గావించబడ్డారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో చోరీ జరిగింది. దుండగులు ఇంట్లోని నగదు, నగలను ఎత్తుకెళ్లారు. అయితే సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులకు నిందితులు ఎవరు అన్న దానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు దొరకలేదు. తన భార్యను ఎవరు హతమార్చారు? అన్నది విజయ్ శర్మకు కూడా మిస్టరీగానే మారింది. ఇక ఇదే సమయంలో నీలం శర్మ మృతి తర్వాత చిలుక తినడం మానేసి భయపడుతూ గడిపింది. అది గమనించిన విజయ్ శర్మ చిలుక హత్యకు ప్రత్యక్ష సాక్షి అయి ఉంటుందని అనుమానించి చిలుక వద్ద ఒక్కొక్కరి పేరును చెబుతూ దాని రియాక్షన్‌ను గమనించాడు. అశుతోష్ గోస్వామి పేరు చెప్పగానే చిలుక వణికిపోతూ"ఆశు ఆయా థా" అంటూ అరవడం మొదలు పెట్టింది. ఇంట్లో పెంచుకుంటున్న పెంపుడు చిలుక నీలం శర్మ మేనల్లుడు పేరు చెప్పడంతో విజయ్ శర్మ తన భార్య మేనల్లుడిని ఒకసారి విచారించాలని పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు అశుతోష్ గోస్వామిని ఈ కేసులో విచారిస్తే అసలు విషయం బయటపడింది. దీంతో మేనల్లుడు అశుతోష్ గోస్వామిని విచారించిన పోలీసులు అశుతోష్ గోస్వామి అతని స్నేహితుడు రోనీ మాస్సే సహాయంతో నీలం శర్మను హత్య చేసినట్లుగా ఒప్పుకున్నాడు. నగదు,నగలు దోపిడీ చేయడం కోసమే ఇంట్లో నీలం శర్మ మాత్రమే ఉన్న సమయంలో వచ్చి, పెంపుడు కుక్కను నీలం శర్మను హతమార్చి దోపిడీకి పాల్పడినట్లుగా అశుతోష్ ఒప్పుకున్నాడు. పెంపుడు కుక్కను తొమ్మిది సార్లు, నీలం శర్మ 14 సార్లు కత్తితో పొడిచి, దోపిడీ చేసినట్లుగా అశుతోష్ ఒప్పుకోవడంతో, చిలుక చెప్పిన సాక్ష్యం నిజమైంది. ఈ ఘటన జరిగిన ఆరు నెలల తర్వాత చిలుక చనిపోయింది. ఆ తర్వాత కరోనా మహమ్మారి సమయంలో 2020లో విజయ్ శర్మ మరణించారు. అయినప్పటికీ విజయ్ శర్మ కుటుంబసభ్యులు ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడాలని పోరాటం చేశారు. దీంతో తొమ్మిదేళ్ల తర్వాత కోర్టు దోషులకు జీవిత ఖైదు విధించడంతో పాటు 72వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అయితే చిలుక సాక్ష్యం విషయంలో చట్టంలో నిబంధన లేని కారణంగా సాక్ష్యంగా సమర్పించబడలేదు. కానీ కేసు అంతా చిలుక ఆధారంగానే సాగం కీలక పరిణామం.

## చెన్నైలో 9 కోట్ల విలువైన భారీ డ్రగ్స్ సీజ్: ఇద్దరు అరెస్ట్

**చెన్నై, మార్చి 25:** భారతదేశంలో డ్రగ్స్ దందా చాప కింద నీరులా పారుతోంది. దేశంలోని ప్రధాన నగరాలలో డ్రగ్స్ దందా యధేచ్ఛగా కొనసాగుతోంది. ఇటీవల ముంబైలో వరుసగా భారీగా డ్రగ్స్‌ను సీజ్ చేసిన ఘటనలు మరచిపోక ముందే, తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. చెన్నైలోని రెడ్ హిల్స్ ప్రాంతంలో భారీగా డ్రగ్స్ దొరికాయి. సుమారు 9 కోట్ల రూపాయల విలువ చేసే పది కేజీల మెథాంఫెటమైన్‌ను చెన్నై నగర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రోడ్ హిల్స్ సమీపంలోని పడియానల్లూర్లకు చెందిన 35 సంవత్సరాల రాజ్ కుమార్, 42 సంవత్సరాలు చంద్రశేఖర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఇక ఈ భారీ డ్రగ్స్ స్వాధీనంపై చెన్నై నార్త్ అదనపు పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు మాట్లాడుతూ, సుమారు 317 గ్రాముల మెథాంఫెటమైన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, దీనికి సంబంధించి పక్కా సమాచారంతో ఇద్దరిని అరెస్టు చేసామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇదే ఇటీవల కాలంలో అతిపెద్ద డ్రగ్స్ సీజ్ అని ఆయన తెలిపారు. డ్రగ్ పెడలర్లు పార్టీకు వెళ్లే వారికి, కళాశాలలు విద్యార్థులకు వీటిని విక్రయిస్తూ, వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యవహారంలో వ్యాపారుల ఆర్థిక లావాదేవీల పైన కూడా విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న పోలీసులు భారత్, మయన్మార్ సరిహద్దులో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు పట్టణమైనే మోరే నుంచి అర్జున్ అనే వ్యక్తి దీనిని అక్రమంగా రవాణా చేసినట్లు వెల్లడించారు. ఈ సరుకు ఎక్కడి నుంచి వచ్చింది అన్న దానిపైన విచారణ కొసాగుతుందని, ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారందరినీ త్వరలోనే పట్టుకుంటామని చెన్నై నార్త్ అదనపు పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు వెల్లడించారు. డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడివ చేస్తూనే, మరోవైపు కళాశాలలో, పాఠశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు తెలిపారు.



## ప్రపంచదేశాలను కలవరపెడుతున్న ఎక్స్‌బిబి వేరియంట్లు

### 68.32కోట్లకు పెరిగిన వైరస్ కేసులు 68.26 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, మార్చి 25:** ప్రపంచదేశాల్లోఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కలవరం పుట్టిస్తోంది. చిన్నచిన్నదేశాలయితే ఈ కొత్తవేరియంట్లకు బెంబేలెత్తిపోతున్నాయి. వీటికితోడు ఇన్ఫ్లుయేంజా కేసులు కూడా తోడవుతుండటంతో ఆరోగ్యరంగంలో ప్రపంచ దేశాలు కేటాయింపులు సైతం పెంచుకుం టున్నాయి. వ్యాక్సిన్ కొనుగోళ్లను ముమ్మరంచేస్తున్నాయి. రికవరీలు మూడింట రెండొంతులకుపైగా నమోదవుతున్నా కొత్తకేసులతోనే చిక్కు సమస్యలని ఆదేశ ప్రతినిదులు పేర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 68.32కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.26 లక్షలమంది చనిపోయారు. మరో 40,111 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందికకరోనా సోకి వారిలో 20.28 లక్షలమందిచనిపోయారు. మరో 6454 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.32 కోట్లకుపైగా నమోదు కాగా మరో 23.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.55 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.20 లక్షలమంది చనిపోయారు. మరో 7314మంది బాధితులపరిస్థితి విషమంగా ఉంది. రిక వరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.83 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లమందికి వైరస్‌సోకి 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,561 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో ఇప్పటివరకూ 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,171 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 7.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,24,898 మందిపరిస్థితి ఇప్పటికీ విష మంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వాఇలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,69,464 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసా గుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,570 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,044 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఆదేశాలు నివేదికలు పంపించాయి.



## నన్ను అరెస్ట్ చేస్తే అమెరికాలో పెను విధ్వంసమే: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ప్రెసిడెంట్ పదవికి పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ రిపబ్లికన్ల మద్దతు కూడ గట్టేందుకు పావులు కదుపుతున్నారు. అయితే ట్రంప్‌ను పోలీసులు అరెస్టు చేస్తారంటూ అమెరికాలో ప్రచారం జరుగు తోంది. తనను అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్వయంగా ట్రంప్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఒకవేళ అదే జరిగితే ఆందోళనలు చేయాలంటూ మద్దతుదారులకు పిలుపునిచ్చారు. గతంలో ట్రంప్ ఓ మహిళతో సంబంధం పెట్టుకున్నారని, ఆ విషయం బయటపెట్టకుండా ఆమెకు డబ్బులు ముట్టజెప్పాలని అమెరికా అధికారులు చెబుతున్నారు. పోర్న్ స్టార్ స్టోమీ డేనియల్స్‌తో ట్రంప్ ఈ వ్యవహారం నడిపారని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. అరెస్టు వ్యవహారంపై మన్ హట్టన్ డిస్ట్రిక్ అటార్నీ అల్విన్ బ్రాగ్ స్పందించారు. ట్రంప్‌ను అరెస్టు చేసేందుకు తాము ఎలాంటి ప్రయత్నం చేయలేదని, ఆయనే తప్పుగా ఊహించుకుంటున్నారని చెప్పారు. ఈ మేరకు రిపబ్లికన్ పార్టీ కమిటీ ఛైర్మన్‌కు మన్ హట్టన్ డిస్ట్రిక్ అటార్నీ కార్యాలయం నుంచి ఓ లేఖ కూడా రాసింది. అరెస్టుకు సంబంధించిన ప్రచార మంతా ట్రంప్ ఊహేనని స్పష్టం చేశారు. బ్రాగ్ ఆఫీస్ వివరణపై శనివారం ట్రంప్ స్పందించారు. తనను అరెస్టు చేస్తే అమెరికాలో పెను విధ్వంసం జరిగి ఉండేదని హెచ్చరించారు. ఓ మాజీ అధ్యక్షుడిని, అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే అత్యధిక ఓట్లు సాధించిన నేతను, ఎలాంటి తప్పుచేయని వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారని ట్రంప్ ప్రశ్నించారు. తప్పుడు ఆరోపణలతో అదుపులోకి తీసుకుంటే దేశంలో కనీవినీ ఎరుగని విధ్వంసం జరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు.

## ఆర్థికపరిపుష్టికి బ్యాంకులే బాటలు వేసుకోవాలి

### ప్రభుత్వ బ్యాంకులపై ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమీక్ష



**న్యూఢిల్లీ, మార్చి 25:** ప్రభుత్వరంగ బ్యాంకులు ఆర్థికపరిపుష్టిని పెంచుకోవాలని, అంతర్జాతీయంగా వెలుగులోకి వస్తున్న బ్యాంకింగ్ సంక్షోభాన్ని పరిగణనలోనికి తీసుకుని బ్యాంకులు ఆర్థిక సమతుల్యత పాటించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శనివారం మంత్రి ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ముందు రిస్క్‌లపై ఫోకస్ పెట్టాలని, ప్రతికూలతలను పరిగణనలోనికి తీసుకుని అధిక కేటాయింపులపై దృష్టిసారించాలని కోరారు. అలాగే ఈ బ్యాంకుల బాండ్ల పోర్టుఫోలియోలు కూడా నివేదిక ఇవ్వాలని ఆమె కోరారు. బ్యాంకులు తమంత తామే ఆర్థికపరిపుష్టిని పెంచు కోవాల్సి ఉంటుందని, ఆర్థికరంగంలో ఎదురయ్యే షాక్‌లను అధిగమించే ప్రణా ళికలు వేసుకోవాలని ఆర్థిక మంత్రిసూచించారు. ఇప్పటివరకూ భారత్‌లోని ప్రభుత్వరంగ బ్యాంకులకు వచ్చిననష్టం ఏమీలేదని ఆర్థికవనరులతోనే ఉన్నట్లు ఆమె కితాబునిచ్చారు. అమెరికా బ్యాంకింగ్ సంక్షోభం కారణంగా భారత బ్యాంకింగ్‌రంగానికి వచ్చిన నష్టం ఏమీలేదని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ప్రకటించింది. పటిష్టమైన నిధుల వనరులు, అత్యధిక పొదుపురేటింగ్ ఉందని, దీనికితోడు ప్రభుత్వ మద్దతు కూడా ఉండటంతో భారత్ బ్యాంకింగ్ రంగంపై అమెరికా సంక్షోభం ఎంతమాత్రం ఉండదని రేటింగ్ ఏజెన్సీ స్పష్టంచేసిన అంశాన్ని బ్యాంకర్లు సమావేశంలో మంత్రికి వివరించారు.

## సిబిఐ విచారణకు తేజస్వి యాదవ్



**న్యూఢిల్లీ, మార్చి 25:** బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ జాబ్ ఫర్ ల్యాండ్ స్కాం కేసులో శనివారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ముందు హాజరయ్యారు. ఢిల్లీ హైకోర్టులో తేజస్వీ యాదవ్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, ఆయనను ఈ నెలలో అరెస్టు చేయబోమని సిబిఐ తెలిపింది. ఆ తర్వాత తేజస్వి సిబిఐ ఎదురు హాజరయ్యేందుకు అంగీకరించారు. ఢిల్లీలోని తన ఇంటి నుంచి బయలుదేరి సిబిఐ కార్యాలయానికి చేరుకున్నారు తేజస్వి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రస్తుత పరిస్థి తులు తనని పోరాటం వైపు నడిపిస్తున్నాయని, ఆ సవాలును స్వీకరించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పోరాటంలో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్యాప్తు సంస్థలకు తాను ఎప్పుడూ సహకరిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) ఎంపీ, తేజస్వి సోదరి మిసా భారతి కూడా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు.

# 31 నుంచి ఇంటర్ మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం

- ఇప్పటికే ప్రారంభమైన సంస్కృతం స్పాట్ వాల్యుయేషన్
- ఏప్రిల్ 20 వరకు మూల్యాంకనం పూర్తి

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబు పత్రాల మొదటి స్పెల్ మూల్యాంకనం ఈ నెల 31 నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొనసాగించనున్నారు. ఇప్పటికే ఈ నెల 24 నుంచే సంస్కృతంకు సంబంధించిన మూల్యాంకనం ప్రారంభమైంది. మొత్తం 4 స్పెల్స్‌లో మూల్యాంకనం కొనసాగనుంది. ఏప్రిల్ 9న 4వ స్పెల్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 20తో మొత్తం మూల్యాంకనం ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 24 నుంచే సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించారు. రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు 5 పరీక్షలు ముగియగా.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 4 పరీక్షలు ముగిశాయి. ఈ నెల 15న మొదటి సంవత్సరం విద్యార్థులకు.. 16న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సంస్కృతంతోపాటు తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ, బెంగాలీ తదితర సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు జరిగాయి. వీటిలో సంస్కృతం జవాబు పత్రాలు సుమారు 7 లక్షలకుపైగా ఉంటాయి. వాటి మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి ప్రతి ఏడాది కూడా వీటి మూల్యాంకనాన్ని మొదట ప్రారంభిస్తారు. ఈ ఏడాది కూడా అదే పద్ధతిలో 24 నుంచి సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాలను మూల్యాంకనను ప్రారంభించారు. మార్చి 31న మొదటి స్పెల్‌లో ఇంగ్లీష్ పేపర్-1, 2, తెలుగు పేపర్-1, 2, హిందీ పేపర్-1, 2, గణితం పేపర్-1ఏ, 1బీ.. పేపర్-2ఏ, 2బీ, పొలిటికల్ సైన్స్ పేపర్-1, 2 జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. సెకండ్ స్పెల్ ఏప్రిల్ 4 నుంచి ఫిజిక్స్ పేపర్-1, 2, ఎకనామిక్స్ పేపర్-1, 2 మొదలవుతాయి. థర్డ్ స్పెల్ ఏప్రిల్ 6న ప్రారంభం కానుంది. ఇందులో కెమిస్ట్రీ పేపర్-1, 2, కామర్స్ పేపర్-1, 2 మొదలవుతాయి. ఇక చివరి స్పెల్ ఫోర్త్ స్పెల్ ఏప్రిల్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఇందులో హిస్టరీ పేపర్-1, 2, బోటనీ పేపర్-1, 2, జువాలజీ పేపర్-1, 2 జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది.

**ఈ యేడాది ఆన్‌లైన్ మూల్యాంకనం లేదు!**

ఈ యేడాది నుంచి ప్రారంభించాలనకున్న ఇంటర్ జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం వార్షిక పరీక్షలకు జరిగే అవకాశం లేదు. ఇప్పటికే సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం కావడంతో వాటిలో ఆన్‌లైన్ మూల్యాంకనం లేదని స్పష్టమైంది. ఇక మిగిలిన సబ్జెక్టుల్లో ఈ ఏడాది తక్కువ జవాబు పత్రాలు ఉన్న వాటిలో చేస్తారని అనుకుంటే వాటిలో తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ, బెంగాలీ తదితర సెకండ్ లాంగ్వేజ్‌లుంటాయి. వీటి మూల్యాంకనాన్ని మొదటి స్పెల్‌లో ఈ నెల 31 నుంచి ప్రారంభించనున్నారు. అంటే మరో 6 రోజుల్లో ప్రారంభిస్తారు. ఈ 6 రోజుల్లో టెండర్లను ఫైనల్ చేసి వారితో నియమనిబంధనలను పూర్తి చేసుకొని.. ఆన్‌లైన్ మూల్యాంకనంకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకొని వాటిని అమలు చేయడం సాధ్యమా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్చిలో జరిగిన వార్షిక పరీక్షల జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం జరగదనేది స్పష్టమవుతుంది.

# ఏప్రిల్ 13 నుంచి ఎస్ఎస్‌సి మూల్యాంకనం

**11 జిల్లా కేంద్రాల్లో.. 18 సెంటర్లలో స్పాట్ వాల్యుయేషన్**

**జిల్లా కలెక్టర్లు, డిఇఓలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనం(స్పాట్ వాల్యుయేషన్)ను ఏప్రిల్ 13 నుంచి ప్రారంభించనున్నారు. మూల్యాంకనం ప్రక్రియను ఏప్రిల్ 21 వరకు ఒకే విడతలో పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎస్ఎస్‌సీ మూల్యాకంనాన్ని రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో మొత్తం 18 సెంటర్లలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలియజేయడానికి ఏప్రిల్ 8న ఎగ్జిమినర్లకు సూచనలు, సలహాలు చేయడానికి ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, డిఇఒలతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఎస్ఎస్‌సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సీ పరీక్షలను 11 పేపర్లకు బదులుగా 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించనున్నారు. విద్యార్థులకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇప్పటికే ఈ నెల 24 నుంచి విద్యార్థులకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## జూపార్కులో గుండెపోటుతో మగ చీతా మృతి



గుండెపోటుతో మృతి చెందిన చీతా

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో శనివారం చీతా (15) గుండె పోటుతో మృతి చెందింది. సౌదీ అరేబియాకు చెందిన యువరాజు ప్రిన్స్ బందర్ బిన్ సౌధీ జూపార్కును 2012వ సంవత్సరంలో సందర్శించారు. జూపార్కును సందర్శించిన ఆయన 2013వ సంవత్సరంలో ఒక జత అబ్దుల్లా (మగ-ఆడ) ఈబ చీతాలను జూపార్కుకు కానుకగా సౌదీ అరేబియా నుంచి పంపించారు. కాగా 2020 సంవత్సరం అక్టోబరు నెలలో ఆడ చీతా ఈబ గుండెపోటుతో చనిపోయింది. అప్పటి నుంచి జూపార్కులో ఒంటరిగా ఉన్న మగ చీతా అబ్దుల్లా శుక్రవారం రాత్రి గుండెపోటు రావటంతో మృతి చెందిందని జూపార్కుకు చెందిన వెటర్నరీ డాక్టర్లు ధృవీకరించారు. వీటికి సంతానం కలగలేదు. శనివారం జూపార్కుకు చెందిన వెటర్నరీ వైద్యులు, రాజేంద్రనగర్‌లోని వెటర్నరీ వైద్యులు, సిసిఎంబి, బిఆర్‌బికి చెందిన వైద్యులు కలిసి చనిపోయిన మగ చీతాకు పోస్టుమార్టం నిర్వ హిం చారు. రెండు చీతాలు గుండెపోటుతో మృతి చెందటంతో ప్రస్తుతం జూపార్కు లో ఒక్క చీతా కూడ లేదు. కాగా జూపార్కులో 20 పులులు, 22 సింహాలు ఉన్నాయి.

# బిజెపి కార్యాలయం వద్ద పిఎం దిష్టిబొమ్మ దగ్ధం

- పోలీసుల అదుపులో మహిళా కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్ (గోషామహాల్), మార్చి 25, ప్రభాతవార్త:** ఎ.ఐ.సి.సి మాజీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్‌గాంధీ ఎంపి పదవిని రద్దు చేయడాన్ని నిరసిస్తూ మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు సునీతరావ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. బిజెపి కార్యాలయం వద్ద బందోబస్తులో ఉన్న పోలీసులను చూసిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు బిజెపి పార్టీ కార్యాలయం కొద్ది దూరంలోనే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వెంటనే అక్కడి వెళ్లిన మహిళా నాయకురాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు మేరకు నాంపల్లిలో ఉన్న బిజెపి కార్యాలయాన్ని ముట్ట డించేందకు వచ్చిన కాంగ్రెస్ నాయకులను అబిడ్స్ పోలీసులు అదనపు పోలీసు బలగాలతో వారిని అడ్డుకుని వ్యాన్‌లో ఎక్కించారు. కాంగ్రెస్ నాయకులు తమ బిజెపి కార్యాలయానికి ముట్టడించేందుకు వచ్చిన విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఏకంగా పార్టీ కార్యా లయం నుంచి గుంపులు, గుంపులుగా కర్రలను తీసుకుని వస్తున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి నాయ కులు కృష్ణ, డి.గోపాల్‌జీ, చంద్రశేఖర్ తదితరులు పోలీసులపై రెచ్చిపోయారు. ఐనప్పటికి పోలీసులు ఓపికతో బిజెపి నాయకులకు నచ్చచెప్పి పార్టీ కార్యాలయంలోకి పంపించివేశారు. దీంతో రెండుపార్టీల నాయకులతో బిజెపి పార్టీ పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. బిజెపి కార్యాలయానికి వెళ్లే రహదారిని అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాద రావు, అదనపు ఇన్‌స్పెక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో భారీకేడ్లు ఏర్పాటుచేసి అదనపు పోలీసు బలగాలతో తమ ఆధీనం తీసుకున్నారు. సాయంత్రం ఆరు గంటల వరకు ఆ ప్రాంతం పూర్తిగా ఉద్రిక్తంగా మారి పోయింది. ఎక్కడి నుంచి కాంగ్రెస్ నాయకులు వచ్చి బిజెపి కార్యాలయాన్ని ముట్టడిస్తారో అని అనునిత్యం అబిడ్స్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహ రించారు. కాగా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుని నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.



బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద కర్రలతో వస్తున్న బిజెపి నాయకులను అడ్డుకున్న పోలీసులు

# మోడీ చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం

- ప్రధాని చర్యలను ఖండించిన సిపిఎం

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా ఉన్నాయని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. మోడీ నియంతృత్వ చర్యలను పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీపై సూరత్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించిందని..ఈ తీర్పు అమలుపై నెల రోజుల్లో పైకోర్టుకు వెళ్లడానికి కూడా అవకాశమిచ్చినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో రాహుల్‌గాంధీని పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటిస్తూ ఆ సీటు ఖాళీ అయినట్టు లోక్‌సభ సచివాలయం ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలో రాజకీయ ప్రతిపక్షాలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను మరియు తమకు వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని వేధిస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థ సంస్థలైన ఈడీ, సీబీఐలను తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయిస్తూ, అక్రమ కేసులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. బీజేపీలో చేరినవారి కేసులకు క్లీన్‌చిట్ ఇస్తూ లొంగనివారిని అరెస్టులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. రాహుల్‌గాంధీపై నేరపూరిత పరువునష్టం మార్గాన్ని ఎంచుకుని, పార్లమెంట్ సభ్యత్వాన్ని తొలగించే దుశ్చర్యకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదని మండిపడ్డారు. ఈ నిరంకుశ, ఫాసిస్టు పాలనవల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు.

**విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి**

రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటునన సమస్యలను పరిష్కరించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై చాలాకాలంగా ఆందోళనలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైందికాదన్నారు. వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, ఆర్టిజన్స్‌గా ఉన్నవారిని కన్వర్షన్ చేయాలని, కనీసం 30 శాతమైన ఫిట్‌మెంట్ ఇవ్వాలని, గత 20 ఏళ్లుగా సంస్థను నమ్ముకొని పనిచేస్తున్న రెవెన్యూ క్యాషియర్స్, స్పాట్ బిల్డింగ్ కార్మికులు, అన్‌మెన్డ్ కార్మికులను ఆర్టిజన్స్‌గా గుర్తించాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా 88.51 లక్షల మందికి కంటి పరీక్షలు

**14.69 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ**

**విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు**

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 88,51,164 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో 14,69,533 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారి దృష్టిలోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రాష్ట్రంలో విజయవం తంగా కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప సంకల్పంతో జనవరి 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబురపడుతున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుండటంతో కళ్లద్దాలు తీసుకున్న వారు మురిసిపోతున్నారు. కంటి చూపు సరిగా కనిపించక ఇబ్బందులు పడుతున్న వారు తమ దగ్గరకు వచ్చి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి సల్లగుండాలని తమ దీవెనలిస్తున్నారు. శిబిరాలకు వచ్చే ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మంచిదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కంటి వెలుగును జూన్ 15 వరకు కొనసాగించనున్నారు. సెలవు దినాల్లో మినహా సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ పరీక్షలను త్వరగా పూర్తి చేసేలా చొరవ చూపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 బృందాలతోపాటు బఫర్ బృందాలను కూడా ఏర్పాటు చేశారు. అన్ని మండలాల్లో, పురపాలక కేంద్రాల్లో పనిచేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యూనిట్‌గా తీసుకుని గ్రామాలను ఎంపిక చేశారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అధికారులు గ్రామాల్లో జనాభా వారీగా వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిదులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పురపాలక ఛైర్మన్, కమిషనర్లు, కౌన్సిలర్ల సహాయం తీసుకుంటూ ఆ ప్రాంతంలోని 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా మహిళా ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించింది. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు మహిళా ఆరోగ్యన కేంద్రాలు దోహదపడుతు న్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణపట్ల విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రాథమిక డయాగ్నస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషకలోపాలు, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, పీఐడీ, పీసీఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మోనోపాజ్ మేనేజ్‌మెంట్, లైగింక వ్యాధులు, శరీర బరువు అంశాలు ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. పల్లెల్లో మహిళలు, మహిళా ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారు.



## కారు మెకానిక్ షెడ్‌లో అగ్నిప్రమాదం

సెక్యూరిటీ గార్డు సజీవదహనం

**హైదరాబాద్ (గోషామహాల్), మార్చి 25, ప్రభాతవార్త:** కారు మెకానిక్ షెడ్డులో శనివారం తెల్ల వారుజామున సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ సెక్యూరిటీ గార్డు సజీవదహనం కాగా మరో మూడు కార్లు పూర్తిగా అగ్నికి అహుతైన సంఘటన అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాదరావు కథనం ప్రకారం.. రాంకోఠి బొగ్గులకుంట ప్రాంతంలో వినాయక ఆటో గ్యారేజ్ పేరిట బహిరంగ ప్రదేశంలో కారు మెకానిక్ షెడ్‌లో కార్లను మరమ్మతు చేస్తున్నారు. శనివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తూ మంటలంటుకుని పొగలు వ్యాపించి మిగతా కార్లు పూర్తిగా కాలిపోయాయి. షెడ్‌లో ఉన్న కార్వాన్ సాహు ప్రాంతానికి చెందిన బాగ్‌వాలే సంతోష్(42) సెక్యూరిటీ గార్డుగా విధులను నిర్వహిస్తున్నాడు. అగ్నిప్రమాదంలో సజీవ దహనికి గురయ్యారని పోలీసులు తెలిపారు. అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న అబిడ్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే అగ్నిమాపకదళం అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. సజీవదహానానికి గురైన బాగ్‌వాలే సంతోష్ (42) మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామన్నారు. కార్ల మెకానిక్ షెడ్‌లో ఇద్దరు సెక్యూరిటీ గార్డులు విధులను నిర్వహిస్తున్నారని, రాజు సెక్యూరిటీ గార్డు శుక్రవారం విధులకు హాజరు కాలేదన్నారు. ఈ కేసును అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సెక్యూరిటీగార్డు సంతోష్ (ఫైల్)

## ఆకుపాములలో ఘోర రోడ్డుప్రమాదం

ఇద్దరు కూలీలు దుర్మరణం.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు





నేలమర్రి వినోద(ఫైల్) తుమ్మల ధనమ్మ(ఫైల్)

**మునగాల, మార్చి 25, ప్రభాతవార్త :** కూలీ పనులకు వెళ్లినవారు రోడ్డు ప్రమాదానికి గురై కాన రాని లోకాలకు చేరిన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలపరిధిలోని ఆకు పాములలో శనివారం జరిగింది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపామల గ్రామ శివారులోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై రహదారి మధ్యలో డివైవర్‌ల మధ్యలో నాటిన మొక్కల పనుల్లో నిమగ్నమైన కూలీలను హైదరాబాద్ నుండి విజయవాడవైపు వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడపడంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో పనుల్లో నిమగ్నమైన నడిగూడెం మండలం రామాపురానికి చెందిన నేలమర్రి వినోద(30), తుమ్మల ధనమ్మ(55) మృతి చెందారు. ట్రాక్టర్‌డ్రైవర్‌తోపాటు చెవుల రోశమ్మ తీవ్రంగా గాయ పడ్డారు. క్షతగాత్రులను ఖమ్మం వైద్యశాలకు తరలించారు. కూలీ పనులకు వచ్చినవారు పనులు ప్రారంభించిన గంటలోపే ఈ ప్రమాదం జరగడంతో కుటుంబసభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని రోదించిన తీరు పలువురుని కంటతడి పెట్టించింది. ఘటనా స్థలానికి మునగాల సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. భారీ రోడ్డు ప్రమాదం సంభవించడంతో ఘటనాస్థలాన్ని సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి పరిశీలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధి హామీ వేతనం పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:** కేంద్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనాలను పెంచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఇప్పటి వరకున్న రూ.257 కూలీని, రూ.272కి పెంచింది. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అత్యధికంగా హర్యానాలో రూ.357, కేరళలో రూ.333, గోవాలో రూ.322. కర్ణాటకలో రూ.316, లక్షద్వీప్‌లో రూ.304, పంజాబ్‌లో రూ.303గా నిర్ధారించారు. పెంచిన ఉపాధిహామీ వేతనం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి.

## రేపటి నుండి రోడ్ల మీదకు ఆర్టీసి ఎసి స్లీపర్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులను రోడ్డుపైకి ఎక్కించేందుకు సంస్థ యాజమాన్యం రంగం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ నుండి ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే అధికారులు 16 బస్సులను కొనుగోలు చేశారు. ఏసీ స్లీపర్ బస్సులను అశోక్ లైలాండ్ కంపెనీ నుండి కొనుగోలు చేశారు. ఒక్కో బస్సుకు సమారు 55 లక్షల రూపాయల వరకూ ఖర్చు చేస్తున్నారు. ఈ 16 ఏసీ స్లీపర్ బస్సుల్లో ఇప్పటికే 4 బస్సులు రాగా, శనివారం రాత్రికి మరో 4 బస్సులు రానున్నాయి. మిగిలిన బస్సులు ఈ నెలాఖరు లోగా సంస్థకు చేరుకుంటాయని అధికారవర్గాలు వెల్లడించాయి. వీటిని హైదరాబాద్ నుండి తమిళనాడులోని చెన్నై, కర్నాటకలోని బెంగుళూరు, హుబ్బళ్లి, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, తిరుపతి, విజయవాడకు నడిపేలా ప్రణాళికలు రూపొందించారు. కాగా లహరి పేరుతో ఇటీవల నాన్ ఏసీలో 12 స్లీపర్, హైబ్రిడ్ (కొన్ని బెర్తులు, కొన్ని సీట్లు) కలిగిన బస్సులను ఆర్టీసీ ప్రవేశపెట్టింది. ఇప్పుడు తాజాగా ఏసీ స్లీపర్ బస్సులు రానున్నాయి.



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర

## 25 కిలోల గంజాయి పట్టివేత

**వికారాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన వికారాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ చంద్ర తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ రైల్వే స్టేషన్ లో వికారాబాద్ జిల్లా డీటీఎఫ్ టీం, వికారాబాద్ ఎస్‌హెచ్ఓ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో ఓ వ్యక్తి గంజాయిా తరలిస్తూ పట్టుబడ్డాడు. నింధితుడి వద్ద సుమారు 25 కిలోల గంజాయి లభ్యమయిందని తెలిపారు. నింధితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, పశ్చిమ బెంగాల్ కు చెందిన బాసు కుంభాకర్‌గా వివరాలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నింధితుడిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1985 ప్రకారం కేసు నమోదు చేసిన రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర తెలిపారు.

# 9 కాలేజీలకు అనుమతులు పొందేలా చూడాలి

- కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలి
- రెండు, మూడు రోజుల్లో 1,442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల మెరిట్ లిస్టు
- మెడికల్ కాలేజీల సమీక్షలో మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ ఏడాదికిగాను రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజీలపై వనివారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, నిమ్స్ డైరక్టర్ బీరప్ప, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 87 మందికి ప్రమోషన్లు ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. 210 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు వారం రోజుల్లో కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. 1442 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చివరిదశకు చేరిందని,, రెండు మూడు రోజుల్లో ప్రొవిజనల్ మెరిట్ లిస్టు విడుదల చేసి, 10 రోజుల్లో తుది నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ నిర్వహించి 9 మెడికల్ కాలేజీల్లో వీరిని నియమించాలన్నారు. 9 మెడికల్ కాలేజీల విషయంలో సమన్వయం కోసం మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, అజయ్ కుమార్ పలు జిల్లా కలెక్టర్లతో మంత్రి మాట్లాడారు. 9 కాలేజీల్లో వైద్య విద్యార్థులకు అవసరమయ్యే హాస్టల్ వసతి సహా అన్ని సౌకర్యాలను కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తరగతులు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు, సిబ్బందికి అవసరమైన ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సిద్ధం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశనంలో గత ఏడాది 8 మెడికల్ కాలేజీలు ఒకేసారి ప్రారంభించి రికార్డు సృష్టించామనీ, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ అకడమిక్ ఇయర్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అన్ని కాలేజీలు కూడా నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి అనుమతులు పొందేలా సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్ఎంసీ నిబంధనలు సంతృప్తి చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను హరీష్ రావు ఆదేవించారు. పనులు వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మంత్రి కోరారు. మెడికల్ కాలేజీల పనులు త్వరగా పూర్తి చేసేందుకు ఈ నెల 28న 9 మెడికల్ కాలేజీలకు సంబంధించిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, కాలేజీ ప్రిన్సిపాల్స, ఇంజనీర్లతో వీడియోకాన్ఫరెన్స్‌ను నిర్వహించబోతున్నట్టు మంత్రి స్పష్టం చేశారు.

వచ్చే వారం రోజుల్లో 9 మెడికల్ కాలేజీలను సందర్శించి పనులు వేగవంతం చేసలా చర్యలు తీసుకోవాలని డీఎంఈ రమేష్‌రెడ్డిని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. జులై నాటికి 9 కాలేజీలు ప్రారంభిస్తే రాష్ట్రంలో మొత్తం 26 మెడికల్ కాలేజీలు అవుతాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలోని ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3690కి పెరుగుతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటు కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని ఇప్పుడు అవికాస్త 26కి చేరుకోనున్నాయని మంత్రి తెలిపారు.



నూతన పోలీస్‌స్టేషన్ల భవనాల ప్రారంభసభలో మాట్లాడుతున్న హోంమంత్రి అలీ

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు బేష్

## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే తగ్గిన నేరాలు: హోంమంత్రి మహమూద్ అలీ

**టేకుమట్ల, మార్చి 25, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర హోంశాఖ మంత్రి ముహమ్మద్ అలీ అన్నారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను ఆయన డిజిపి అంజన్ కుమార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ, డిజిపి అంజన్ కుమార్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు వ్యవస్థను పటిష్టపరిచినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం శాంతి భద్రతల విషయంలో సమూలమైన మార్పులు జరిగాయని గుర్తు చేశారు. ఫ్రెండ్లీ పోలీసుల నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు పోలీసులకు దగ్గరయ్యారని స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం షీ టీములు ఏర్పాటు చేయడం క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కొక్క పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులతో అన్ని అంగులతో భవన నిర్మాణాలు నిర్మించడం జరుగుతుందని చెప్పారు. కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టును నిర్మించుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రైతాంగ సమస్యలను పరిష్కరించుకొని, సీఎం కేసిఆర్ రైతును రాజులను చేశారని పేర్కొన్నారు. అనంతరం బలిమెల, కాలేశ్వరం పోలీస్ స్టేషన్లను టేకుమట్ల పోలీస్ స్టేషన్ నుండి హోంమంత్రి ప్రారంభించారు. సమావేశంలో హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కే దామోదర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంఏ పసునూరి దయాకర్ జెడ్పిచైర్మన్ జక్కు శ్రీహర్షిని, కలెక్టర్ భవిష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకర, ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ సురేందర్‌రెడ్డి, డిఎస్పీ రాములు, సీఐ వేణు చందర్, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ సరోత్తంరెడ్డి, ఎంపిటిసి ఆది సునిత రఘు, ఎస్సై చల్లరాజు, పోలీస్ సిబ్బంది ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## విపత్తుల స్పందన, అగ్నిమాపక సిబ్బందికి సెలవులు రద్దు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవిపత్తుల స్పందన, అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బందికి సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ఫైర్ సేఫ్టీ డిజి నాగిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలకు ఎక్కువగా ఆస్కారం ఉన్న పరిస్థితుల్లో తెలంగాణ విపత్తుల స్పందనమరియు అగ్నిమాపక శాఖ సిబ్బందితో సహ అధికారులు సైతం సెలవులు తీసుకోవద్దంటూ స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితులకు మాత్రం మినహాయింపు ఇస్తూ ఫైర్ స్టేషన్లలో రక్షణ సామాగ్రితో పాటు, ఇతర సహాయ పరికరాలన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రమాద స్థలికి త్వరితగతిన వెళ్లేందుకు గ్రీన్ ఛానల్ కోసం ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

## స్కూటీని ఢీకొట్టిన లారీ: ఇద్దరు మృతి

**వైరా, మార్చి25,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరా రింగు రోడ్డు సెంటర్‌లో లారీ ఢీకొని దంపతులు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సత్తుపల్లి నుంచి హైదరాబాద్ వెళుతున్న రంగా సుభాష్, రోజా దంపతులు స్థానిక రింగు సెంటర్ రాగానే వెనుక నుంచి వచ్చిన బొగ్గు లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే భార్యభర్తలు మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాలుగు నెలలుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు లేవు

### బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నేత గూడూరునారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు విడుదల చేయడం లేదని ఒక ప్రకటనలో ఆరోపించారు.తెలంగాణలో జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు గ్రామపం చాయతీలకు గత యేడాది డిసెంబరులో కేంద్రం రూ.3500కోట్లు రూపాయల నిధులను విడుదల చేసిందన్నారు. అయితే ఈ నిధులను దారిమళ్లిం చిందన్నారు. దీంతో గ్రామపంచాయతీలలో సంక్షోభం నెలకొందన్నారు. రాష్ట్రంలో కోవిడ్ కేసులు, ఫ్లూ కేసులు పెరుగుతున్న దృష్ట్యా గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్యాన్ని యుద్ధ ప్రాతిపదికగా నిర్వహించడం తప్పనిసరిగా, పంచాయతీలను తక్షణమే నిధులను విడుదల చేయాలన్నారు.

## ఒబిసిల రిజర్వేషన్ల సమస్యలపై పోరాటం చేసింది కాంగ్రెస్‌పార్టీ: విహెచ్



**హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** ఓబిసిల రిజర్వేషన్లపై పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు పొన్నం ప్రభాకర్, అంజన్ కుమార్ యాదవ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. కొందరు మోదిలు ఈ దేశాన్ని లూటీ చేస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ ఓ బీసి అని, ఓబీసిని అవమానించారంగా మాట్లాడిని రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని అంటున్నారు. కానీ ఓబీసీల రిజర్వేషన్ సమస్యలపై పోరాడింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఓబిసి సమస్యలపై ప్రధాని మోదీని కలిసినా పరిష్కరించలేదన్నారు. ఓబిసి సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేస్తున్నామన్నారు. క్రిమిలేయర్ ఎత్తివేయాలని కోరుతున్నామని,ఎనిమిది సంవత్సరాలలో ఓబిసిలకు బిజెపి ఏంచేసిందని ప్రశ్నించారు. అదానీ వ్యవహారంపై జెపిసి వేయమంటే ఎందుకు వేయటే దన్నారు. ఆదాని వ్యవహారంపై ప్రశ్నించినందుకే రాహుల్‌పై కక్ష కట్టారన్నారు. మాజీ ఎంపి పొన్నంప్రభాకర్ మాట్లాడుతూ బండి సంజయ్, లక్ష్మణ్ ఓబిసిలు రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని కోరడం సిగ్గు చేటన్నారు. కులాల వారీగా కుల జనగణన చేయాలని కోరితే సుప్రీం కోర్టుకు వెళితే అడ్డుకుంది బిజెపి కాదా అన్నారు. ఓబిసి సమస్యలపై స్పందించినందుకు, వారికి న్యాయం చేయాలని కోరినందుకు క్షమాపణ చెప్పాలా అన్నారు. దేశంలో వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. మండల కమిషన్‌ను కమండలాలు పట్టుకుని అడ్డుకుంది బిజెపి అన్నారు.

## ఇందిరాపార్క్ వద్ద హైఅలర్ట్.. భారీగా పోలీసుల మోహరింపు

**హైదరాబాద్ (ఎక్కడపల్లి), మార్చి 25 ప్రభాతవార్త:** 'మా నౌకరీలు మాగ్గావాలె' అనే నినాదంతో ఇందిరాపార్కు వద్ద తెలంగాణ బిజెపి పిలుపునిచ్చిన నిరుద్యోగ మహాధర్నాకు భారీ సంఖ్యలో నిరుద్యోగ అభ్యర్థులు, డీఎస్సీ అభ్యర్థులు, బీజేపి రాష్ట్ర, జిల్లా, నగర నేతలు పెద్దసంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంతమంతా కాషాయమయం అయింది. బీజెపి మహాధర్నా నేపథ్యంలో ఇందిరాపార్కు పరిసర ప్రాంతాల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఇందిరాపార్కు దగ్గర బిజెపి తలపెట్టిన మహాధర్నాకు ముందు అనుమతి లేదు. దీంతో ధర్నాకు అనుమతివ్వాలంటూ బిజెపి హైకోర్టును ఆశ్రయించింది. బిజెపి మహాధర్నాకు 500 మందితో ధర్నా నిర్వహించుకోవాలని, అంతేకాకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయెద్దని హైకోర్టు సూచించింది. ఫలితంగా ఇందిరాపార్కు పరిసర ప్రాంతాలలో భారీగా పోలీసులు మోహరించారు. 30లక్షల మంది నిరుద్యోగ అభ్యర్థుల నష్టపోయారని నిరుద్యోగుల ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇద్దరు పిల్లలు సహా దంపతుల ఆత్మహత్య

### పిల్లల అనారోగ్యాన్ని భరించలేక ..

**హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** నగరంలోని కుషాయిగూడ ప్రాంతం కందిగూడలో విషాదకర సంఘటన జరిగింది. పిల్లల అనారోగ్య సమస్యలు తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాకు చెందిన గాదె సతీష్(39) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అతని భార్య గాదె వేద (35) కుమారులు నిశికేత్ (9) నిహాల్ (5)లతో కలిసి కందిగూడలో గత కొంతకాలంగా క్రాంతి రాయల్ అపార్ట్ మెంట్‌లో ఉంటున్నారు. అతని భార్య వేద గృహిణి వారి పెద్ద కుమారుడు స్థానికంగా ఉండే భవన్స్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్నాడు. చిన్నకుమారుడు ఆర్టిజం స్కూల్లో చదువుతున్నాడు. ఇదిలా ఉండగా వారి ఇద్దరు పిల్లలు వ్యాధి కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. అయినా వారి ఆరోగ్యం బాగా కాలేదు. నిత్యం వారు పడే బాధలను చూసి తల్లి,తండ్రులు తీవ్రంగా మనోవేదనకు గురయ్యేవారు. ఈ క్రమంలో శనివారం మద్యాహ్నం పోటాషియం సైనేడ్ ఇద్దరు పిల్లలకు తాగించి అనంతరం వారు కూడా పోటాషియం సేవించి మృతి చెందారు. మధ్యాహ్నం అయినా వారు తలుపులు తెరవకపోవడంతో స్థానికులు అనుమానంతో తలుపులు తట్టినా తీయడంలేదు. మొబైల్ ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వస్తుంది. దీంతో అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లోనికి వెళ్లగా బెడ్‌మీద ఇద్దరు పిల్లలతో భార్య, మరో గదిలో భర్త మృతి చెంది కనిపించారు. దీంతో వారి బంధువులకు పోలీసులు సమాచారం అందించారు. పిల్లల అనారోగ్యం కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. సంఘటనా స్థలానికి మల్కాజిగిరి డీసీపీ జానకి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సభాష్ రెడ్డి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న కుటుంబం (ఫైల్)

# యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ?

≫ వ్యవహారంలో ఎవరినీ వదిలి పెట్టమన్నారు. పరీక్షలను రద్దుచేయడాన్ని సైతం ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని లోటుపాట్లను సరిచేసుకుని తిరిగి పరీక్షలను నిర్వహించి నిరుద్యోగ యువతకు 100 శాతం న్యాయం చేస్తామన్నారు. దీనిపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తూ యువతను రెచ్చగొడుతూ కుట్ర చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. పూర్తి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ పరీక్షల నిర్వహణ, పేపర్ తయారీ చేస్తుందని, కనీస పరిజ్ఞానం లేని ప్రతిపక్ష నాయకులు తనను రాజీనామా చేయమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పోటీచేసి ఓటమి చెందిన కాంగ్రెస్ నాయకుల చరిత్ర అందరికీ తెలుసునన్నారు. గత 50 ఏళ్లల్లో పాలనలో నాయకులు ఏమీ చేయలేదన్నారు. ప్రస్తుతం చేస్తున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు వారికి కన్పించడం లేదన్నారు. నియోజకవర్గంలో తన పాదయాత్ర ద్వారా ప్రశాంత్‌రెడ్డి తెలుసుకున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలున్న 3 వేలమందికి 3 లక్షల చొప్పున అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**2391 కోట్లతో అభివృద్ధి..** ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ సహకారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 2391 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒక్కో మున్సిపాలిటీకి 10 కోట్ల రూపాయల చొప్పున నాలుగు మున్సిపాలిటీలకు 40 కోట్లను వెంటనే అందించాలని మంత్రిని కోరారు. బండరావిరాల మైనింగ్ జోన్ బాధిత రైతుల సమస్యను పరిష్కరించాలని, కోహెడ పండ్ల మార్కెట్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని విన్నవించారు. మూసీపై వంతెన, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో మురుగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులను అందించాలన్నారు. ప్రశాంత్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ తాను పాదయాత్ర చేశానన్నారు. తనకు 63 రోజుల పాటు పాదయాత్రలో సహకరించిన పార్టీ శ్రేణులకు ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి, క్యామమల్లేష్, సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రైతు బంధుకు సాంకేతిక సమస్యలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రైతు బంధుకు సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో రాష్ట్రంలోని పలువురు రైతులకు రైతు బంధు నిధులు దూరమయ్యాయి. వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు సంబంధించి ఐఎఫ్ఎస్‌సీ నెంబర్లు మారడంతో రైతు బంధు సొమ్ములు వారి ఖాతాలకు జమ కాలేదు. డిసెంబరులో రైతులు బంధు నిధులు చాలా మంది రైతులకు విడుదల చేస్తే ఈ నెలాఖరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనుండగా, ఇప్పటి వరకూ పలువురి బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో వారం రోజులు మాత్రమే సమయం ఉండటంతో రైతు బంధు నిధులు వెనుక్కి పోతాయేమోనన్న ఆందోళన నెలకొంది. మరోపక్క నిధుల కొరత వల్ల కూడా కొందరి రైతులకు అందలేని తెలుస్తోంది. ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి ఐఎఫ్ఎస్‌సి మారడం, నిధుల సమస్య వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష మంది రైతులకు రైతు బంధు సొమ్ము అందలేదని సమాచారం. ఖజానాలో నిధులు లేకపోవడంతో ఆర్థిక శాఖ రైతు బంధు నగదును ట్రెజరీల్లో జమ చేయకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైనట్లు తెలియవచ్చింది. ఎకరంతో మొదలు పెట్టి 10 ఎకరాల వరకూ చెల్లించిన తర్వాత తదుపరి 11 ఎకరాలు, 12 ఎకరాలు, 13 ఎకరాల వరకూ కేటగిరీల వారీగా బిల్లులు రూపొందించినా నిధులు విడుదల చేయడంలో జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. దీంతో అరకొరకగానే తక్కువ మొత్తం ఉన్న రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. మిగిలిన రైతులు వీటి కోసం ఎప్పుడు వస్తాయనా అని ఎదురు చూపులు చూస్తున్నారు.

# నేడు షార్ నుంచి ఎల్‌విఎం3 ప్రయోగం

≫ చేర్చడం భారత్ లక్ష్యం. జిఎస్ఎల్‌వి మార్క్3 సిరీస్‌లో ఇది 6వ ప్రయోగం. ఉపగ్రహాలను ఈ తరహా రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది మూడోసారి. జిఎస్ఎల్‌వి మార్క్3 అంటే భారత్ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్లలో ప్రథమ స్థానంలో ఉంటుంది. అందుచేతనే దీనికి ఇటీవల బాహుబలిగా ప్రచారం ఉంది. ఈ సారి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో ఈ రాకెట్‌ను శాస్త్రవేత్తలు రూపొందించారు. లాంచ్ వెహికల్ మిషన్-3, మోడల్-3గా ఈ పేరు పెట్టారు. శ్రీహరికోట నుంచి గత అక్టోబర్ 23న ఎల్‌విఎం3, ఎం2 పేరుతో నిర్మించిన రాకెట్ ద్వారా వన్‌వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి ఉన్నారు. ప్రస్తుతం అదే తరహాలో ఈ రాకెట్‌ను రూపొందించి అదే సంస్థకు చెందిన ఇంకో 36 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. అప్పటి, ఇప్పటి రాకెట్ నిర్మాణానికి, ఉపగ్రహాల అమరికకు పెద్ద తేడా లేదు. అయితే ఇప్పటిదాకా న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ వారితో వన్‌వెబ్ కంపెనీ వారు 72 ఉపగ్రహాలను వారి అంతరిక్ష కక్ష్యకు చేర్చడానికి ఒప్పందం కుదుర్చుకొని ఉన్నారు. శనివారం దీనిపై ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ ఈ పరంపర ఇంకా కొనసాగే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. ఆదివారం నాటి ప్రయోగంలో వన్‌వెబ్‌కు చెందిన ఉపగ్రహాలను మనం విజయవంతంగా ప్రవేశపెట్టగలిగితే మరిన్ని వారి ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్ల ద్వారా ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఒకేసారి 36 కెఎ మరియు కెయు బాండ్ ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యకు చేర్చడం ఇది కొత్త కాకపోయినప్పటికీ ఇవి విదేశీ ఉపగ్రహాలైనా మనకూ ఇందులో వాటా ఉంది. భారత్‌లో ప్రైవేటు సంస్థలకు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగపడనుంది. ముఖ్యంగా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీతో భారత ప్రైవేటు సంస్థ భారతి ఇండియాకి భాగస్వామ్యం ఉంది. మన భారతీయ ప్రైవేటు సంస్థ భారతి ఇండియా ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను స్వయంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైతే ఇతర సంస్థలకు కూడా వాణిజ్యం కోసం అందుబాటులోకి తీసుకురావచ్చు. ఈ కారణంగా 5జి వంటి అత్యున్నత టెలికాం సాంకేతిక వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ ఉపగ్రహాల డేటా భూమికి అతి దగ్గర నుంచి అందుతున్న కారణంగా డిజిటల్ రంగంలో స్పష్టమైన సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని పలువురు నమ్ముతున్నారు.

**9 గంటలకు రాకెట్ ప్రయోగం:** శ్రీహరికోట నుంచి ఆదివారం ఉదయం ముందుగా ప్రకటించినట్లుగానే 9 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. శనివారం ఉదయం 8.30 గంటలకు మొదలైన కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, వన్‌వెబ్ నిర్వాహకులు ఈసా శాస్త్రవేత్తలు షార్‌ని చేరుకుని ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. షార్‌లో పటిష్టమైన నిఘా ఉంచారు. ఈ ప్రయోగానికి వీక్షకులకు సైతం అవకాశం లభించడంతో లాంచ్ ప్యాడ్‌కు సమీపంలోని విజిటర్స్ గ్యాలరీ వద్ద చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.


# జనుముకు కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం

## క్వింటాలుకు రూ.300 పెంపు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** జనుము సాగు చేస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. జనపనార పంటకు కనీస మద్దతు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న ధరపై అదనంగా మరో 300 రూపాయలను పెంచింది. దీంతో ముడి జనపనార ధర క్వింటాలు 5.050 రూపాయలకు చేరింది. 2023-24 మార్కెటింగ్ సీజనుకు సంబంధిం ఈ రేటు వర్తించనుంది. ఈ క్రమంలో కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ సిఫార్సుల మేరకు కనీస మద్దతు ధరను పెంచినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. మద్దతు ధర 5,050 రూపాయలతోపాటు, జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జేసీఐ) ఎప్పటి లాగానే కొనసాగుతుందని స్పష్టంచేశారు. కేంద్రప్రభుత్వం నోడల్ ఏజెన్సీగా జనపనారకు సంబంధించిన కార్యకలాపాలను యదావిధిగా కొనసాగిస్తూ ఉంటుందని చెప్పారు.లాభనష్టాలను ఈ సంస్థ భరిస్తుందని, కేంద్రం ఈనోడల్ ఏజెన్సీకి తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. కనీస మద్దతు ధర పెంపు వల్ల రైతులకుగతంలో కన్నా ఇకపై పంటకు ఎక్కువ రేటు వస్తుందని వెల్లడించారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్(పేట్‌బషీరాబాద్), మార్చి25 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కుమార్(17) కుటుంబంతో కలిసి నగరానికి వచ్చి సుభాష్‌నగర్‌లో నివాసం ఉంటూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గత కొన్ని రోజుల క్రితం ప్రశాంత్ కుమార్ అన్న,తల్లి పనుల నిమిత్తం బీహార్‌కు వెళ్ళగా ప్రశాంత్ ఒక్కడే అద్దె రూమ్‌లో ఉంటున్నాడు. అయితే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలుజరుగుతుండగా శుక్రవారం సాయంత్రం నుంచి ప్రశాంత్ ఇంటి నుంచి బయటకు రాలేదు.ఈ విషయం గమనించిన సమీప బంధువైన అనూజ్ చౌదరీ తలుపులు తట్టగా ఎంతకీ తీయకపోవడంతో తలుపులు పగులగొట్టి చూడగా ప్రశాంత్ టవల్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించాడు. దీంతో అనూజ్ చౌదరీ పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదుచేసుకొనిదర్యాప్తు చేస్తున్నారు.



ప్రశాంత్‌కుమార్(ఫైల్).

# విద్యుత్ నియంత్రణ కమిషన్లలో ఖాళీలను భర్తీ చేయండి

## అన్ని రాష్ట్రాలకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని విద్యుత్ నియంత్రణ కమిషన్ల (ఈఆర్సీ) ఛైర్‌పర్సన్‌లు, ఇతర సభ్యులు పూర్తి స్థాయిలో లేకుండా పనిచేస్తున్నాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. వీటికి సంబంధించి ఖాళీలన్నింటినీ నిర్దిష్ట కాలపరిమితిలో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యదర్శి అలోక్‌కుమార్ ఇటీవల అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. రాష్ట్రాల విద్యుత్ నియంత్రన కమిషన్లలో ఖాళీగా ఉన్న పోస్టుల వల్ల వాటి పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అందువల్ల ఈ ఖాళీల భర్తీని వేగవంతం చేయాలని ఆదేశించారు. వినియోగదారులకు విశ్వసనీయమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను నిర్ధారించడంలో రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ కమిషన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, అందువల్ల అవి సజావుగా పనిచేయడానికి, చైర్మన్లు, సభ్యుల పోస్టుల ఖాళీలను కాలపరిమితిలో భర్తీ చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు. దీని కోసం రాష్ట్రాలు పదవీ కాలం ముగియడానికి లేదా చైర్మన్లు, సభ్యుల పదవీ కాలం ముగియడానికి 6 నెలలు ముందుగానే ఎంపిక కమిటీలకు సూచనలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేశారు.

## తెలంగాణలో రూ.76,568 కోట్ల పెట్టుబడులు: ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి25:** ప్రపంచంలోని అగ్రశ్రేణి వ్యాపార సంస్థలను ఆకర్షించడంలో కేంద్రం విఫలమవుతున్నా తెలంగాణ రాష్ట్రపెట్టుబడులను ఆకర్శించడంలో ముందంజలో ఉందని బిఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణను పెట్టుబడుల స్వర్గ ధామంగా ప్రపంచ వాణిజ్య వర్గాలు భావిస్తున్నట్లు ఎంఎస్ ఎంఈ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ (ఈపీసీ) తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో 2021-22లో కొత్త పెట్టుబడులు అత్యధికంగా 150శాతం పెరిగినట్లు ఎంఎస్ఎఈపి నివేదించింది. ఈపిసి చైర్మన్ డిఎస్ రావత్ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 202021లో నూతన పెట్టుబడులు రూ.31,274 కోట్లు కాగా పెట్టుబడులు అత్యధికంగా 150శాతం పెరిగి రూ.76,568 కోట్లుకు పెరిగినట్లు తెలిపారు.ప్రధానంగా ప్రైవేటు రంగ పెట్టుబడులు భారీ స్థాయిలో రూ.60,618 కోట్లుగా వెల్లడించారు. కాగా, వ్యవసాయ రంగం తెలంగాణలో బలంగా ఉండటంతో కోవిడ్ కాలంలోనూ రాష్ట్రంలో అనుబంధ రంగాలు బలంగా ఉండటమే దీనికి కారణంగా పేర్కొంది. కృత్రిమ మేధ(ఎఐ),సైబర్ సెక్యూరిటీ,బ్లాక్‌చైన్,క్లౌడ్ తదితర విభాగాల్లో వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు తెలంగాణ అనువైన ప్రదేశంగా పేర్కొన్నారు. అదే విధంగా తెలంగాణలో సూక్ష్మ,మధ్య తరహా సెమీ అర్బన్ ప్రాంతాల్లో అధికంగా ఉన్నాయని ఎంఎస్ఎంఈ ఈపిసి తెలిపింది. కాగా, ఐటీ ఎగుమతులు తెలంగాణ నుంచి రూ.66,276 కోట్లు కాగా, 2021-22 నాటికి లక్షల కోట్లకు పెరిగాయి. అదే కాలంలో ఐటి ఉద్యోగులు 3.71 లక్షల నుంచి 7 లక్షలకు పెరిగినట్లు నివేదికలో గణాంకాలు వెల్లడించాయి. అదేవిధంగా ఆరోగ్య,పర్యాటక రంగంలోనూ తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఆఫ్రికా,గల్ఫ్ దేశాల నుంచి భారీసంఖ్యలో ఆయా దేశాల ప్రజలు వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌క వస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.

# దోషిగా తేలిన వెంటనే ప్రజాప్రతినిధులను అనర్హులుగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పిల్



**న్యూఢిల్లీ, మార్చి 25:** ఏదైనా కోర్టు దోషిగా తేల్చగానే ఎంపీ లేదా ఎమ్మెల్యేను ఆటోమేటిక్‌గా అనర్హులుగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలైంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) రాజ్యాంగపరంగా ఎలా చెల్లుబాటు అవుతుందని ప్రశ్నిస్తూ కేరళకు చెందిన సామాజిక కార్యకర్త ఆభా మురళీధరన్ ఈ పిల్ వేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు పడిన మరుసటి రోజే సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేయడం గమనార్హం. దీనిపై మరో వారం రోజుల్లో సుప్రీంకోర్టు విచారించే అవకాశమున్నది.

కోర్టు దోషిగా తేల్చిన వెంటనే ఓ ప్రజాప్రతినిధిని ఆటోమేటిక్‌గా అనర్హుడిగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషనర్ తెలిపారు. సంబంధిత సభ్యునిపై ఉన్న నేరాభియోగాల తీవ్రతను పరిగణనలోకి తీసుకోకుండా అనర్హతను అమలు చేయడం రాజ్యాంగంలోని అధికరణం 19(1)(ఎ) కల్పించిన ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమైన ఆటోమేటిక్ అనర్హతపై తగిన ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. రాహుల్‌పై అనర్హత వేటు వేయడం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన వేళ ఈ పిటిషన్ వేయడం ఆసక్తికరంగా మారింది. అధికరణం 19(1)(ఎ) భావ ప్రకటనా స్వేచ్ఛకు సంబంధించినది. రాహుల్ ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలు ఈ అధికరణం కింద చెల్లుబాటు అవుతాయా?లేదా ? అన్నది కూడా పరిశీలించే అవకాశమున్నది.

గతంలో దోషిగా తేలిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసే ముందు మూడు నెలల సమయం ఇచ్చేవారు. ఆలోగా పై కోర్టులలో అప్పీల్‌కు అవకాశముండేది. న్యాయపరమైన అవకాశాల్ని వినియోగించుకునే వరకూ వేచి చూసేవారు. ఈ విధమైన వెసులుబాటును ప్రశ్నిస్తూ గతంలో సుప్రీం కోర్టును కొందరు ఆశ్రయించగా..దోషులుగా తేలిన వెంటనే అనర్హులుగా ప్రకటించాలని ఆదేశించింది. అందుకు చట్టంలో మార్పులు చేయాలని సూచించింది. దాంతో, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణ చేశారు. ఆ సవరణ ప్రకారమే తాజాగా రాహుల్‌పై అనర్హత వేటు పడింది.

# పరీక్షిస్తుండగా పేలిన 3 క్షిపణులు

## పోఖ్రాన్‌లోని ఫైరింగ్ రేంజ్‌లో ఘటన



**జైసల్మేర్, మార్చి 25:** సైన్యం నిర్వహించిన సాధారణ విన్యాసాల్లో పొరపాటున మూడు క్షిపణులు పేలాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈ ఘటన జరిగింది. పోఖ్రాన్‌లోని ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వద్ద జరిగిన ఈ ఘటనలో సాంకేతికలోపమే కారణమని తెలుస్తోంది. ఉపరితలం నుంచి గాలిలోకి ప్రయోగించే ఈ క్షిపణులు సమీప గ్రామాల్లోని పొలాల్లోకి దూసు కెళ్లాయి. దాంతో, భారీ పేలుడు సంభవించింది. అయితే, ఈ ప్రమాదం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని అధికారులు తెలిపారు. 10..25 కిలోమీటర్ల దూరం వరకు దూసుకెళ్లే ఈ క్షిపణులను పరీక్షిస్తున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగింది. దీనిపై రక్షణశాఖ ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ అమితాబ్‌శర్మ స్పందించారు. సాధారణ విన్యాసాల్లో భాగంగా క్షిపణులు మిస్‌ఫైర్ అయ్యాయి. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు జరుగుతోందని శర్మ తెలిపారు. పొలాల్లోకి దూసుకెళ్లిన రెండు క్షిపణుల శకలాలను అధికారులు గుర్తించారు. మూడోదాని కోసం పోలీసులు, ఆర్మీ సిబ్బంది వెతుకుతున్నారు.

# బండి సంజయ్ తనయుడికి కోర్టులో ఊరట


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి25:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తనయుడు భగీరథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మహీంద్ర యూనివర్సిటీ విధించిన సస్పెన్స్‌పై న్యాయస్థానం స్టే విధించింది. తోటి విద్యార్థిపై బండి భగీరథ్ దాడి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జనవరి 20న భగీరథ్‌ను సస్పెండ్ చేస్తూ మహేంద్ర యూనివర్సిటీ నిర్ణయం తీసుకుంది. దీనిపై భగీరథ్‌ను సస్పెండ్ చేస్తూ మహేంద్ర యూనివర్సిటీ నిర్ణయం తీసుకుంది. దీనిపై భగీరథ్ ధర్మాసనాన్ని ఆశ్రయించాడు. తనను వివరణ అడగకుండానే సస్పెండ్ చేశారంటూ భగీరథ్ కోర్టు దృష్టికి తీసుకొచ్చాడు. పిటిషన్‌ను విచారించిన కోర్టు యూనివర్సిటీ విధించిన సస్పెన్షన్‌పై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చింది. అలాగే భగీరథ్‌ను క్లాస్‌లోకి అనుమతించాలని కూడా స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలతో బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పరీక్ష రాశాడు.

# 9యేళ్ల తర్వాత డిఎంఇ పోస్టు మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి25:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 9 ఏళ్లకు వైద్యవిద్య సంచాలకుల(డిఎంఈ) పోస్టు మంజూరైంది. డిఎంఈతో పాటు అడిషనల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పూర్తి స్థాయి వైద్య విద్య డైరెక్టర్ నియామకానికి మార్గం సుగమైంది. ప్రభుత్వం కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో డిఎంఈ పోస్టుకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఇప్పటి వరకు ఈ పోస్టులో డిఎంఈ హోదాలో డాక్టర్ రమేశ్‌రెడ్డి కొనసాగుతున్నారు. అయన ఇన్‌చార్జి డిఎంఈగా నియామకం అయిన సమయంలోనే వివాదం చెలరేగింది. సీనియార్టీ లిస్టులో ఎంతో మంది ఉన్నప్పటికీ వారందరినీ కాదని రమేశ్‌రెడ్డికి ఆ పదవి ఇవ్వడం సరికాదని ఆ పోస్టును ఆశించిన సీనియర్లు హైకోర్టును సైతం ఆశ్రయించారు. ఏపీ పునర్విభజన చట్టంలో డిఎంఈ పోస్టు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో తెలంగాణలో డిఎంఈగా ఇన్‌చార్జితోనే సరిపెట్టాల్సి వచ్చింది. తాజాగా, తెలంగాణకు పూర్తి స్థాయి డిఎంఈ పోస్టును జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఇక ఆ పదవి ఎవరిని వరిస్తుందో ఉన్న ఉత్కంఠ వైద్య వర్గాల్లో నెలకొంది. ఈఅంశం పూర్తిగా సిఎం నిర్ణయాధికారంపైనే ఆధారపడి ఉంటుందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం డిఎంఈ పోస్టుకు సీనియారిటీ ప్రకారం ఐదుగురు పోటీలో ఉన్నట్లు సమాచారం. వీరిలో డాక్టర్ శివరాంప్రసాద్, డాక్టర్ నరేంద్రకుమార్,డాక్టర్ వాణి,డాక్టర్ రమాదేవి,డాక్టర్ నాగేందర్ ఉన్నారు. వీరు ప్రస్తుతం అడిషినల్ డిఎంఈ కేడర్‌లో ఉన్నారు.వీరిలో ఎవరో ఒకరిని డిఎంఈగా నియమించే అవకాశాలు ఉన్నాయి.

# గుజరాత్ జైళ్లలో పోలీస్ తనిఖీలు


## మొబైల్‌ఫోన్లు, డ్రగ్స్, మారణాయుధాలు స్వాధీనం



**అహ్మదాబాద్, మార్చి 25:** గుజరాత్‌లోని జైళ్లలోని ఖైదీలకు మొబైల్ ఫోన్లు, మారణాయుధాలు అందుతున్నాయన్న అభియోగాలపై గుజరాత్‌పోలీసులు ఏకకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 17 జైళ్లలో తనిఖీలో జరిపారు. తనిఖీల్లో వారికి అనేక మొబైల్‌ఫోన్లు, మారణాయుధాలు, డ్రగ్స్ వంటివి లభించడంతో వాటిని స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 1700 మందికిపైగాపోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లోపాల్గొన్నారు. వీరిలో అత్యధికులు బాడీ కెమేరాలు ధరించి మొత్తం సోదాలను విడియోగ్రఫీచేసారు. జైళ్లలో అక్రమకార్యకలాపాలకు తావులేకుండా ఉండేందుకే ఈ తనిఖీలుచేసినట్లు అధికారులు చెపుతున్నారు. చట్టప్రకారం ఖైదీలకు అందే సౌకర్యాలు అందిస్తుండగా వీటితో వారికేంపని అని పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రహోంమంత్రి హర్ష్‌సంఘవి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలోనే ఏకకాలంలో జైళ్లలో తనిఖీలుచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశం గాంధీనగర్ పోలీస్ భవన్‌లో డిజిపితోపాటు అందరు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్, వదోదర, సూరత్, రాజ్‌కోట్‌లలోని సెంట్రల్ జైళ్లను కూడా సిబ్బంది తనిఖీలుచేసారు. ఈ తనిఖీలుమొత్తం గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు ప్రత్యక్ష ప్రసారంచేసారు. సిఎం డ్యాష్‌బోర్డు పేరిట ఈ ఆపరేషన్‌నిర్వహించారు. కాడ్‌కు రాష్ట్రపోలీస్ త్రినేత్ర అని పేరుపెట్టారు.

# నితిన్, రష్మిక చిత్రం ప్రారంభం

సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో సినిమాలంటే ఎపుడూ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది.. పెద్ద బ్యాకింగ్ ఉన్న సినిమాలంటే క్రేజ్ రెట్టింపు అవుతుంది.. విఎన్ఆర్ ట్రియో -వెంకీ కుడుముల- నితిన్-రష్మిక తమ గత చిత్రం భీష్మ కంటే పెద్దవిజయాన్ని





అందించటానికి రెడీ అయ్యారు. ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ భారీ ఎత్తు నిర్మించనుంది.. అనౌన్స్ మెంట్ వీడియో ఫన్నీగా ఉండటంతో మేకర్స్ చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేశారు.. ఈచిత్రం మంచి వినోదాత్మకంగా, మరితం అడ్వెంచర్‌గా ఉంటుందని హామీ నిచ్చారు.. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా ఈ డెడ్లీ కాంబినేషన్‌లోని క్రేజీ ప్రాజెక్ట శనివారం గ్రాండ్‌గా ప్రారంభమైంది... ముహూర్తం షాట్‌కు మెగాస్టార్ చిరంజీవి క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ దర్శకుడు బాబీ కెమెరా స్విచ్చాన్ చేశారు. గోపీచంద్ మలినేని తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. హను రాఘవపూడి, బుచ్చిబాబు సాన స్క్రిప్టును మేకర్స్‌కు అందజేశారు.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మితస్తున్న ఈచిత్రంలో ప్రముఖ తారాగణం, అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్ , వెన్నెల కిశోర్ ఈచిత్రంలో భాగం కానున్నారు.. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



## సొగసుకే సోకు.. మెలోడీ సాంగ్

సిక్స్ టీన్స్ సీక్వెల్‌గా ఆ చిత్ర మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ ఇతివృత్తాంతంతో తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున చిత్రం రిస్క్... ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌సింగిల్ లవ్లీ రొమాంటిక్ మెలోడీగా ఘంటాడి కృష్ణ కంపోజ్ చేశారు.. పాపులర్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు.. సొగసుకే సోకు..తెలుగులో ను ఆలపించారు. మార్చి 24న శుక్రవారం సాయంత్రం 6.05 గంటలకు




విడుదల చేయనున్నట్టు తెలిపారు. ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ అధినేత యలమంచిలి రవిశంకర్, హీరో ఆదిత్య ఓం, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం రామకృష్ణారావు, సామాజికవేత్త దుండ్ర కుమార స్వామి, రావి సురేష్‌రెడ్డి, గడ్డం రవి, విజయ్ వర్మ, దర్శకుడు ఆర్‌కే నటీనటులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగు లిరికల్ సాంగ్‌ను నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు విడుదలచేశారు. కార్యక్రమంలో తెలుగు మోషన్ పోస్టర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ యలమంచిలి రవి, హిందీ లిరికల్ సాంగ్‌ను విడుదల చేసిన హీరో ఆదిత్యఓం, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం రామకృష్ణారావు, సామాజికవేత్త దుండ్ర కుమారస్వామి, చిత్ర

## 'సత్యం వధ ధర్మం చెర'

వి.శ్రీనివాస్ ఆర్ట్ క్రియేషన్స్, త్రిదేవ్ క్రియేషన్స్ పతాకంపై నిమ్మగడ్డ దర్శకత్వంలో ఎదుబాటి విKOంబయ్య నిర్మిస్తున్న చిత్రం ('సత్యం వధ ధర్మం చెర'.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 31న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు బాబు నిమ్మగడ్డ మాట్లాడుతూ, కథలు చిన్న పిల్లలకి నిద్ర పుచ్చటానికి



చెబుతూ ఉంటామని, కానీ పెద్ద మనుషులను మేలుకొలపటానికి కూడ కొన్ని కథలు చెప్పాలని అన్నారు. సత్యం వధ ధర్మం చెర. చిత్ర కథ మన జీవితంలో ప్రతిరోజు ంజరిగే సంఘటనలే అన్నారు.. మనం ప్రతిరోజు ఇలాంటి వార్తలు పేపర్‌లో చదువుతూ ఉంటామని అన్నారు. మన రాజ్యాంగం చాలా గొప్పది అని చెబుతూ, మన చట్టం చాలా గట్టిది అన్నారు. కానీ బాధితుడు చిన్నవాడు కారకుడు పెద్దవాడు అయితే ఈ చట్టం రకరకాలుగా పనిచేస్తుందన్నారు. నిజంగా చట్ట ఎలా పనిచేయాలో మా చిత్రంలో చూపించామన్నారు.. సమాజంలో జరిగిన కొన్ని యదార్ధ సంఘటనల ఆధారంగా కథను తయారు చేయటం జరిగిందన్నారు.. సినిమా చాలా బాగా వచ్చిందని, మార్చి 31న విడుదల కానుందని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ పూజ, నటి మధుబాల తదితరులు మాట్లాడారు. ఈచిత్రంలో స్వాతి విఘ్నేశ్వరి, అల్లు రమేష్, రోహిణి, కీర్తి రాజా, రాజా, బద్రీనాద్, సాగర్, సతీ, సుధానిసా,రాధికా చౌదరి, మధుబాల, బాబు బంగారు, తదితరులునటిస్తున్నారని తెలిపారు.



నాని హీరోగా నటిస్తున్న చిత్రం 'దసరా'.. పాన్‌ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్, పాటలకు అనూహ్య స్పందన వచ్చిందనే సంగతి తెలిసిందే.. ఈచిత్రం నుంచి దసరా స్పెషల్‌గా విడుదలైన ప్రమోషన్స్ జోరందుకున్నాయి. ఈనేపథ్యంలో అయన మాటల్లోనే..

## ఛాలెంజింగ్‌గా అన్పించింది: కీర్తిసురేష్

దసరా చిత్రంలో సవాల్‌తో కూడుకున్న పాత్ర చేశా..మేకప్ వేయటానికి తీయటానికి కూడ కొన్ని గంటలు పట్టింది.. ధుమ్ము, బొగ్గు ఇలా రస్టిక్ బ్యాక్‌డ్రాప్‌లో షూట్ చేశామన్నారు. ఒకింత మళ్లీ మామూలు స్థితికి రావటానికి చాలా సమయం పట్టేది.. తెలంగాణ యాస మాట్లాడే పాత్ర మొదట కష్టం అన్పించేది.. ఆ తర్వాత అలవాటై పోయింది.. ఇందులో నా పాత్ర పేరు వెన్నెల.. నా కెరీర్‌లో పోషించిన ఓ ఛాలెంజింగ్ రోల్ ఇది.. ఈ పాట కనెక్ట్ అవుతుంది. ఒక సినిమాతో ఒక ఫీల్ ఉంటుంది.. సినిమా పూర్తిచేసిన తర్వాత కూడ దాంతో ఒక ఎమోషనల్ కనెక్షన్ ఫీలవుతాం.. మహానటికి ఉండేది.. ఇపుడు దసరాకు వచ్చింది.. ఈచిత్రం కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈకథను నమ్మి అద్భుతంగా రాసుకున్నారు. ఏ పాత్ర ఎలా ఉండాలో ఆయనకి క్లారిటీ ఉంది.. దర్శకుడు పాత్ర కథనీ ఒక మీటర్‌లో అనుకుంటారు. తర్వాత నేను ఎలా చేయాలని అనుకుంటున్నాను.. దర్శకుడు ఏం కోరుకుంటున్నారు.. దాన్ని అర్ధం చేసుకని క్యారక్టర్‌ని ఎలా బిల్డ్ చేయాలనే భావనతో ప్లెక్స్‌ని ఏర్పాటుచేశామన్నారు.

## 'రావణాసుర' ట్రైలర్ రిలీజ్‌డేట్



రవితేజ హీరోగా, సుధీర్‌వర్మ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్ర ం 'రావణాసుర'.. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ఇప్పటికే ఈసినిమా టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్‌కు సమయం ఆసన్నమైంది.. మైండ్ బ్లోయింగ్ పోస్టర్ ద్వారా రావణాసుర ట్రైలర్‌ను మార్చి 30న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. పోస్టర్‌లో రవితేజ ఫెరోషియస్‌గా కన్పిస్తున్నారు. చేతులు పైకెత్తి ఒక చేతిలో తుపాకీతో ఇంటెన్స్‌గా కన్పించారు.. బ్యాగ్రౌండ్‌లో న్యాయ దేవత నీడ, కోర్టు గది తగలబడి పోవటం చూడవచ్చు.. ట్రైలర్‌లో ఎలిమెంట్స్‌తో హైలీ ఇంటెన్స్ ఉంటుందని పోస్టర్ తెలియ జేస్తోంది.. ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా రాబోతోంది.

## సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ 'విరూపాక్ష'

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష... సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ చందు దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపూ బాపినీడు బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బిబిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..



పాన్ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ భాషల్లో ఈచిత్రం ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషన్లలో భాగంగా ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రానికి అనూహ్య స్పందన లభించింది.. ముఖ్యంగా ఇటీవల విడుదలైన టీజర్ అందరిలో ఆసక్తి నెలకొల్పింది.. తాజాగా ఈచిత్రం నుంచి నచ్చావులే.. నచ్చావులే . అనే లిరికల్ సాంఘ్‌ను విడుదల చేశారు.. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ స్వరాలు అందించారు.. కృష్ణకాంత్ సాహిత్యం అందించారు.. కార్తీక్ ఆలపించారు.. 1990లో జరిగే కథలో ఓ ప్రాంతంలో ప్రజలు విచిత్రమైన సమస్యతో బాధపడుతుంటారు.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపటానికి కథానాయకుడు సాయిధరమ్‌తేజ్ ఏం చేశారనేది అసలు కథఅని టీజర్‌ను చూస్తే తెలుస్తోంది.. అయితే ఈచిత్రంలో ప్రతిసన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా థ్రిల్లింగ్‌గా ఉంటుందని మేకర్స్ తెలిపారు.. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం నేపథ్య సంగీతం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయని అంటున్నారు. ఈచిత్రానికి జివియస్

## యాక్షన్ కామెడీగా ప్రేక్షకుల ముందుకు



ప్రపంచ వ్యాప్తంగా ఫాంటసీ యాక్షన్ కామెడీ చిత్రాలు ఇష్టపడే వారిని మార్చి 31న దూం జియన్స్ అండ్ డ్రాగన్స్ హానర్ అమాంగ్ థీవ్స్ చిత్రం అలరించబోతోంది... జాన్ ఫ్రాన్సిస్ డాలీ, జోనాధన్ గోల్డ్‌స్టిన్ దర్శకత్వం వహించారు. 2023 అమెరికన్ ఫాంటసీ హీస్ట్ యాక్షన్ కామెడీ చిత్రమిది.. వీరు క్రిస్ మెక్కే, గిలియో కథ నుంచి మైఖేల్ గిలియోతో కలిసి స్క్రిప్టును రచించారు.. ఈ ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌ను పారమౌంట్ (ఇండియా), వయాకామ్ 18 స్టూడియోస్ ద్వారా విడుదల అవుతుంది.. సోనీ పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. క్రిస్ సైన్, సోఫియా లిల్లివ్, మిషెల్లీ రోడ్రిగ్వెజ్, జస్టిస్ స్మిత్, డైసీ హెడ్ తదితరులు నటించారు.. ఈసినిమా ఓ ప్రత్యేకతను సంతరించుకుంది.. ఈ కథ ఇండోర్‌లో ఆడే డ్రాగన్‌న రోల్ ప్లేయింగ్ గేమ్. సాహసమైన ఆట.. ఆటగాళ్లు టేబుల్ టాస్ చుట్టూ కూర్చుంటారు.. వారిలో ఒకరు చెరసాల పాత్రను పోషిస్తారు. వారి పాత్ర చర్యలు, ఇతర పాత్రలతో పరస్పర చర్యలు ..ఈ గేమింగ్ అడ్వెంచర్ యొక్క ముఖ్య సారాంశం.. ఈచిత్రం టేబుల్ టాస్ రోల్‌ప్లే ఆధారంగా రూపొందించారు. ఇందులో ఒక తెలివైన దొంగ బ్యాండ్‌తో చేతులు కలుపుతాడు.. ఆ తర్వాత ఏమైంది. అనేది మిగిలిన సినిమా ..

## ఇంత స్పందన వస్తుందని ఊహించలేదు: కృష్ణవంశీ

ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ ఈసారి చాలా గ్యాప్ తీసుకున్నారు.. ఆయన తాజా చిత్రంగా రూపొందిన 'రంగమార్తాండ' ఉగాది పండుగ ందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మధ్య మరాఠీలో వచ్చిన నటసామ్రాట్ సినిమాకు ఇది రీమేక్.. రంగమార్తాండగా బిరుదు అందుకున్న ఓ రంగస్థల నటుడు , నిజజీవితంలో తన ముందు నటించేవారి కారణంగా ఇబ్బం దులు పడటమే ఈ కథ..



ఈసినిమాలో బ్రహ్మానందం హాస్పి టల్‌లో ఉన్నపుడు ప్రకాష్‌రాజ్ చూడటానికి వస్తారు. గతంలో తాము అమెరికాలో ప్రదర్శించిన 'కురుక్షేత్రం' నాటకంలోని దుర్యోధనుడు. కర్ణుడికి సంబంధించిన డైలాగులను గుర్తుచేసుకుంటారు.. హాస్పిటల్ బెడ్‌పై ఉన్న బ్రహ్మానందం కర్ణుడిగా చెప్పే డైలాగులకు ప్రేక్షకులు కన్నీరు పెట్టుకుంటారు.. తాజా ఇంటర్వ్యూలో ఈసీన్ గురంచి కృష్ణవంశీ ప్రస్తావించారు. నటసామ్రాట్ సినిమాలో 'కురుక్షేత్రం'లో భీష్ముడు అంపశయ్యపై ఉండగా, శ్రీకృష్ణుడు వస్తాడు.. అపుడు వారిద్దరి మధ్య జరిగిన సంభాషణను ఈ సందర్భంలో పెట్టారు.. ఎందుకో నాకు అది కరెక్టుగా అన్పించలేదన్నారు. అందుకే ఆ సందర్భంలో దుర్యోధనుడు-కర్ణుడు పాత్రల మధ్య సంభాషణ పెట్టానని అన్నారు.. ఆ సీన్ అలా మార్చటం వలన ప్రేక్షకులను కదిలించి వేస్తోందన్నారు. అనూహ్యామైన స్పందన వస్తోందని కృష్ణవంశీ తెలిపారు.

## 'గేమ్ ఆన్' మూవీ విశేషాలు

గీతానంద్, నేహా సోలంకి హీరోహీరోయిన్లుగా నటిస్తున చిత్రం 'గేమ్ ఆన్'. కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్స్, గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రూపొందుతోంది.. రవి కస్తూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తుమ్మిడి దర్శకత్వంలో అన్న హీరోగా నటించటం విశేషం. మధుబాల, ఆదిత్యమీనన్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి 'పడిపోతున్న ' అనే సెకండ్ సింగిల్‌ను యూనిట్ విడుదల చేసింది..నిర్మాత కస్తూర రవి మాట్లాడుతూ, గతంలో విడుదల చేసిన టైటిల్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. దర్శకుడు దయానంద్ మాట్లా డుతూ, రొటీన్ చిత్రాలకు భిన్నంగా ఈచిత్రం ఉంటుందన్నారు. అన్ని రకాల ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే నమ్మకం ఉందన్నారు.





# చిరాకూ పరాకూ హుష్

ఒక్కోసారి ఏ కారణం లేకుండానే అంతరంగంలో అలజడిగా ఉంటుంది. ఏ పనీ చేయాలని పించదు. సోమరితనం ఆవరించడమే కాదు. ఏదో తెలియని విసుగు, అసహనం పట్టి పీడిస్తాయి. ఇలాంటి స్థితి ఎక్కువ రోజులు కొనసాగితే అది డిప్రెషన్‌కు దారితీసే ప్రమాదముంది. మరి దాన్నుంచి ఎలా బయట పడాలంటారా? అదేం పెద్ద కష్టమైన విషయం కాదు. అనుభవజ్ఞులు సూచిస్తున్న ఈ సూత్రాలను పాటిస్తే చాలు.

- చిరాకు వల్ల చిన్న చిన్న కారణాలకే ఇంట్లో అందరి మీదా అరిచేస్తున్నారా? అర్జెంటుగా మొక్కల్లోకి వెళ్లిపోయి పూలూ కాయలను గమనించండి. వాటి మీద కొన్ని నీళ్లు మెల్లగా చిలకరించండి. ఆకుల మీద దుమ్మూధూళీ పోయి పచ్చగా మెరుస్తూ మీకు కృతజ్ఞత చెబుతున్నట్లే ఉంటాయి. మీ విసుగు ఎలా మాయమయ్యిందో కూడా తెలియకుండా ఆనందం ఆవరిస్తుంది.
- ఇష్టమైన పరిమళభరిత సబ్బుతో నచ్చినంతసేపు స్నానంచేసి సాంబ్రాణి ధూపం వెలిగించండి. మనసూ, మీ విసుగు ఎలా మాయమయ్యిందో తెలియకుండా ఆనందం ఆవరిస్తుంది.
- ఇష్టమైన పరిమళభరిత సబ్బుతో నచ్చి నంతసేపు స్నానంచేసి సాంబ్రాణి ధూపం వెలిగించండి. మనసూ, శరీరం కూడా సేదతీర తాయి.
- హాస్యప్రవృత్తి ఉన్న బంధు మిత్రలతో కాసేపు కులాసాగా మాట్లాడండి. చిరాకూ పరాకూ హుష్ కాకీ అయిపోతయాలి.
- చీర లేదా కర్టెన్ మీద మీకు తోచినట్లు ఫ్యాబ్రిక్ పెయింట్ వేయండి. ప్రొఫెషనల్స్‌తో పోల్చుకుని అద్భుతంగా రాలేదని దిగులు పడొద్దు. అది మీ రంగం కాకపోయినా ఎంత బాగా చేశాను కదా అనుకోండి. అనిర్వచనీయమైన ఆనందం సొంతమవుతుంది
- కాళ్లు, చేతులు, మెడ, నడుము, అన్నిటినీ వంచుతూ కాసేపు వ్యాయామం చేయండా. లేదంటే అరగంట సేపు వేగంగా నడవండి. ఎక్కడ లేని హుషారూ వస్తుంది.
- కొంతసేపు ఫొటో ఆల్బమ్స్ చూడండి. పాత అనుభవాలను నెమరేసుకోవడంతో ప్రస్తుత అలసట, ఆందోళనలు పరారైపోతాయి.
- ఇవేవీ కాదంటే ఎక్కడి పనులు అక్కడ ఆపేసి పడగ్గదిలో అగరొత్తులు వెలిగించి లేదా రూమ్ ఫ్రెష్‌నర్ స్ప్రే చేసుకుని నిద్రకు ఉపక్రమించండి. ఉత్తేజం వచ్చి చేరుతుంది. ❑

# మహిళా వ్యాపారవేత్తగా గర్వపడుతున్నా..


**మీకు పెళ్లైందా? పిల్లల కోసం ఎప్పుడు ప్లాన్ చేసుకుంటున్నారు? మీరొక్కరేనా? లేదంటే పురుష కో-ఫౌండర్ ఎవరైనా ఉన్నారా? . వ్యాపారం ప్రారంభిద్దామనుకున్నప్పుడు రోమితా మజుందార్‌కు ఎదురైన ప్రశ్నలివి! ఇంట్లో తమ్ముడున్నా సమానత్వంతో పెరిగిన ఆమెకు.. సమాజంలో ఉన్న లింగ వివక్ష గురించి అప్పుడే అర్థమైంది. అయినా ఇలాంటి మాటల్ని తాను పట్టించుకొని ఉంటే.. చేస్తోన్న ఉద్యోగం వదిలి తనకిష్టమైన వ్యాపారం వైపు అడుగు వేసేది కాదు.. విజయవంతమైన వ్యాపారవేత ఆ పేరు తెచ్చుకునేది కాదు. స్వీయ నైపుణ్యాలపై నమ్మకముంచి.. సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే ఏ శక్తీ మన విజయాన్ని అడ్డుకోలేదంటోన్న రోమిత బిజినెస్ జర్నీ ఇది.**

రాంచీలో పుట్టి పెరిగిన రోమితా మజుందర్.. క్యాలిఫోర్నియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆమె కుటుంబంలో అందరూ లాయర్లే.. కానీ ఆమెకేమో వ్యాపారమంటే ముక్కువ. ఈ క్రమంలో తన ఇష్టానికి వాళ్లెవరూ అడ్డు చెప్పలేదు. సరికదా.. ఇందులో రాణించేలా ప్రోత్సహించారు. ఇక తనకో తుమ్ముడున్నా.. ప్రతి విషయంలోనూ ఇద్దరినీ సమానంగా పెంచారే తప్ప ఎందులోనూ వివక్ష చూపలేదు. ఇలాంటి సానుకూల వాతావరణంలో పెరిగిన ఆమెకు.. క్షేత్రస్థాయిలో తొలిసారి లింగ వివక్ష తాలూకు చేదు అనుభవాలు ఎదురయ్యాయి.

**ఆ అనుభవంతోనే..!** చదువు పూర్తయ్యాక అమెరికాలోని.. ప్రముఖ సంస్థల్లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా పనిచేసిన రోమిత.. 2019లో ఇండియాకు తిరిగొచ్చింది. 'ఏ91 పార్ట్‌నర్స్' సంస్థలో వెంచర్ క్యాపిటలిస్ట్‌గా చేరిన తనకు.. భారత మార్కెట్లో వివిధ సౌందర్య ఉత్పత్తుల ధరలు సామాన్యులకు అందనంత ఎత్తులో ఉన్నాయన్న విషయం అవగతమైందని చెబుతోంది రోమిత. అయితే అదే సమయంలో లింగ వివక్ష కూడా తనకు వెనక్కి నెట్టాలని చూసిందంటోంది. 'వెంచర్ క్యాపిటలిస్ట్‌గా ఉన్న క్రమంలో.. నాణ్యమైన సౌందర్య ఉత్పత్తుల ధరలు మన మార్కెట్లో ఆకాశాలన్నంటుతున్నాయన్న విషయం నాకు అర్థమైంది. డబ్బున్న మహిళలై వాటిని కొనగలరు. అలాంటప్పుడు సామాన్యుల పరిస్థితేంటి? అన్న ఆలోచన వచ్చింది. నాణ్యత లేకుండా తక్కువ ఖర్చుతో తయారైన ఉత్పత్తులు చర్మానికి హాని కలిగిస్తాయి. అందుకే అటు నాణ్యతలో రాజీ లేకుండా, ఇటు తక్కువ ధరలో సామాన్యులూ కొనగలిగేలా చర్మ సౌందర్య ఉత్పత్తులు తయారుచేసే వ్యాపారం ప్రారంభించా లనుకున్నా. నిజానికి వ్యాపారంలో నాకు పూర్వానుభవం లేదు. ఈ విషయంలో మార్గనిర్దేశనం చేసే వారూ లేరు. ప్రారంభంలో కాస్త ఇబ్బంది పడినా నిలదొక్కుకోగలిగా..

**వాళ్ల మాటలు పట్టించుకోలేదు!** అయితే ఇందుకోసం నిధులు సమీకరించుకునే క్రమంలోనే ఈ సమాజంలో లింగ వివక్ష ఏ స్థాయిలో ఉందో నాకు అర్థమైంది. ఇంట్లో నన్ను, తమ్ముడితో పాటు అన్ని విషయాల్లో సమానంగా పెంచారు. వ్యాపారం వైపు వస్తానన్న నా ఇష్టాన్నీ ప్రోత్సహించారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం చేస్తున్నప్పుడూ నా సహోద్యోగులు నన్ను ఎందులోనూ తక్కువ చేసి చూడలేదు. కానీ.. వ్యాపారం కోసం నిధులు సమకూర్చునే క్రమంలో.. మీకు పెళ్లైందా? పిల్లల కోసం ఎప్పుడు ప్లాన్ చేసుకుటున్నారు?' మీరొక్కరేనా? లేదంటే పురుష కో-ఫౌండర్ ఎవరైనా ఉన్నారా? ఇలా చాలా మంది అడిగినా ప్రశ్నలు నన్ను కాస్త ఇబ్బంది పెట్టాయి. అప్పటిదాకా అమ్మాయినన్న విషయమే మర్చిపోయినా నేను.. వాళ్ల మాటలు విన్నాక మరింత పట్టుదలగా ముందుకు సాగాను. ఎలాగైనా నన్ను నేను నిరూపించుకొని ఈ వివక్షకు అడ్డుకట్ట వేయాలనుకున్నా..' అంటూ చెప్పుకొచ్చింది రోమిత.

**మహిళల మనసు తెలుసుకున్నాకే!** వ్యాపారమంటే తనకు కాసులు కురిపించడం కాదు. మహిళల చర్మతత్వాలకు సరిపోయే నాణ్యమైన సౌందర్య ఉత్పత్తుల్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది రోమిత. ఈ క్రమంలో దేశంలో ఉన్న మహిళల చర్మతత్వాలపై ఓ చిన్నపాటి అధ్యయనమే చేసిందామె. వేలాది మంది మమిళలతో మాట్లాడి. సౌందర్యం విషయంలో వారు ఎదుర్కొనే సమస్యలు-సవాళ్ల గురించి తెలుసుకుంది. మరోవైపు తాను తయారుచేసే సౌందర్యోత్పత్తి





కాలాన్ని బట్టి మారే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలనుకుంది. ఈ ఆలోచనలన్నీ రంగరించి 'ఫాక్స్‌టేల్' పేరుతో చర్మ సౌందర్య ఉత్పత్తుల వ్యాపారాన్ని ప్రారంభించిందామె. జిడ్డు చర్మతత్వం దగ్గర్నుంచి మొటిమలు-మచ్చలున్న చర్మం దాకా.. ఆయా చర్మతత్వాలను పరిగణన లోకి తీసుకొని విభిన్న సౌందర్యోత్పత్తుల్ని తయారుచేస్తున్నాం. విటమిన్ 'సి' సీరం, సన్‌స్క్రీన్, మాయిశ్చరైజర్, ఫేస్‌వాష్, మొటిమల్ని నివారించే జెల్‌తో పాటు ట్రావెల్ కిట్‌నీ ప్రత్యేకంగా అందిస్తున్నాం. వీటి తయారీ కోసం వాడే ముడి పదార్థాలన్నీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రయోగశాలల్లో పరీక్షించాకే ఉపయోగిస్తున్నాం. ఇక భవిష్యత్తులో ప్రతి మహిళ సౌందర్య అవసరాలు తీర్చే మరిన్ని పదార్థాల్ని, సరికొత్త ఉత్పత్తుల్ని రూపొందించాలన్న దిశగా యోచిస్తున్నాం.' అంటోన్న రోమిత.. మరోవైపు సోషల్ మీడియా వేదికగానూ ఆయా సౌందర్య సమస్యల ద్వారా పరిష్కార మార్గాలు సూచిస్తోంది. 'నా జెండర్‌ని గుర్తించాలని ఎప్పుడూ అనుకో లేదు. కానీ ఇప్పుడు నేను ఒక మహిళా వ్యాపారవేత్తను అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నా.. అంటోన్న రోమిత.. ప్రస్తుతం తన వ్యాపారంలో కోట్లు గడిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతోంది. ❑

# వారానికి మూడు సార్లు ఈ టీ

గ్రీన్ టీ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికి తెలిసిందే. కాగా వారానికి మూడు సార్లు గ్రీన్ టీ తాగితే మనిషి జీవితకాలం పెరగడంతో పాటు గుండెపోటు, స్ట్రోక్ ముప్పులను నివరించవచ్చని ఎన్నో అధ్యయాలు స్పష్టం చేశాయి. కాగా గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్స్‌తో హృదయం పదిలంగా ఉండటంతోపాటు ఎక్కువకాలం ఆరోగ్య కరంగా జీవించేందుకు దోహదపడుతుం దని పరిశోధకులు తేల్చారు. కానీ గ్రీన్ టీ ఏ సమయంలో తీసుకోవాలో కూడా చాలా ముఖ్యమని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. కొన్ని సమయాలలో గ్రీన్ టీని తీసుకోవద్దని నిపుణులు పేర్కొంటున్నారు.

**రాత్రి పడుకునే ముందు :** మీరు నిద్రలేమి సమస్యతో బాదపడుతున్నారా, అయితే గ్రీన్‌టీ తీసుకునే సమయంలో జాగ్రత్త వహించాలి. రాత్రి పడుకునే ముందు గ్రీన్ టీని సేవిస్తే నిద్రలేమి సమస్యలు ఎదురు కావచ్చు. గ్రీన్ టీలోకెఇన్ ఉండడంవల్ల నిద్ర ప్రేరిపిత మెలటోనిన్ విడుదలను అడ్డుకుంటుంది.

**ఉదయాన్నె గ్రీన్ టీ విషయంలో జాగ్రత్త :** ఉదయాన్నే లేచిన వెంటనే ఖాళీ కడుపుతో గ్రీన్ టీని సేవించడం అనారోగ్యమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, పాలీఫినాల్స్ గ్యాస్ట్రిక్ యాసిడ్ లను ప్రేరేపించి, జీర్ణక్రియ సమస్యలు ఎదు రయ్యే అవకాశముంది. అందుకే ఉదయాన టిఫిన్ చేశాక గ్రీన్‌టీని సేవించడం ఆరోగ్యకరం.

**గ్రీన్‌టీతో మందులు వేసుకుంటే అంతే :** ఏదయినా వ్యాధితో బాధపడుతున్నట్లయితే కొందరు ఓ కప్పు గ్రీన్‌టీతో మందులు వేసుకుంటారు. కానీ అలా మందులు వేసుకోవడం ఆరోగ్యానికి హానికరం, మందులలో ఉండే కెమికల్స్ గ్రీన్ టీతో కలిసిన క్రమలో అసిడిటీ సమస్యలు తలెత్తె అవకాశముంది.

**భోజన సమయంలో జాగ్రత్త :** సాధారణంగా గ్రీన్ టీ సేవిస్తే జీర్ణకక్రియ సమస్యలకు ఎంతో ఉపయోగం. కానీ మధ్యాహ్న భోజం తరువాత గ్రీన్‌టీ సేవిస్తే భోజం నుంచి లభించే పోషక విలువలు తగ్గి, పోషకాహార లోప సమస్యలు తలెత్తె అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ❑

### చెలీ చిట్కా

చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి. ❑



# వేసవిలో ఆ సమస్యలు ఇబ్బంది పెట్టకుండా..

జిడ్డు చర్మం, మొటిమలు, వేడి వల్ల చర్మం పొడిబారడం.. ఇలా సమ్మర్ వస్తోందంటే చాలు.. ఇబ్బంది పెట్టే సమస్యలెన్నో! వీటన్నింటి నుంచి విముక్తి పొందడానికి చాలామంది చాలా రకాల ప్రయత్నాలే చేస్తుంటారు. ఈ క్రమంలో సౌందర్య సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టక తప్పదు.



**స్నానానికి ముందు వద్దు...** చర్మ సౌందర్యాన్ని దెబ్బతీసే వాటిలో మృత కణాలు కూడా ఒకటి. వీటివల్ల చర్మం డల్‌గా కనిపిస్తుంది. ఇవి చర్మానికి పోషకాలు అందకుండా చేసి, చెమట గ్రంథుల్ని మూసుకుపోయేలా చేస్తాయి. ఫలితంగా మొటిమలు, మచ్చలు.. వంటివి ఏర్పడతాయి. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా వీటిని తొలగించుకోవడం అవసరం. ఇందుకోసం స్నానం చేయడానికి ముందే ఏదైనా ఎసెన్షియల్ నూనెతో చర్మాన్ని మసాజ్ చేసుకోవాలి. ఆపై స్నానం చేసి.. మీ చర్మతత్వానికి సరిపోయే స్క్రబ్ సహాయంతో మృత కణాలను తొలగించుకోవాలి. ఫలితంగా చర్మానికి ఎలాంటి హానీ కలగకుండా వాటిని సులభంగా వదిలించుకోవచ్చు.

**తేమనందించడం ముఖ్యం....** అవాంచిత రోమాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవడం సహజమే. ఇందుకోసంవివిధ రకాల క్రీములు వాడడం, పదే పదే వ్యాక్సింగ్ ట్రీట్‌మెంట్లు చేయించుకోవడం.. వంటివి చేస్తుంటారు. చాలామంది. అయితే వీటివల్ల చర్మం ఇరిటేట్ అయి ఎరుపెక్కడం, దురద రావడం.. ఇలా పలు సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి అవాంచిత రోమాలను తొలగించుకోవడానికి ముందు, తర్వాత ఆ ప్రదేశంలో చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడం తప్పనిసరి. ఇందుకోసం చర్మతత్వాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ క్రీమ్‌లను ఎంపిక చేసుకోవాలి. వీటిలోని గ్లిజరిన్ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి ఎలాంటి చర్మ సంబంధిత సమస్యలు ఎదురవకుండా చేస్తుంది. అలాగే వ్యాక్సింగ్ చేయించుకునే వారు పదే పదే కాకుండా.. వ్యాక్సింగ్‌కి, వ్యాక్సింగ్‌కి మధ్య కనీసం పదిహేను రోజులైనా గ్యాప్ తీసుకోవడం పదే పదే కాకుండా. వ్యాక్సింగ్‌కి, వ్యాక్సింగ్‌కి మధ్య కనీసం పదిహేను రోజులైనా గ్యాప్ తీసుకోవడం తప్పనిసరి. ఇలా షేవ్ చేసుకున్న వెంటనే పూల్స్, బీచ్‌లలోని నీటిలో ఈతకొట్టడం సరికాదు. దీనివల్ల ఆ నీటిలోని క్లోరిన్, ఉప్పు, సూర్యరశ్మి.. తదితర అంశాల వల్ల చర్మంపై ట్యాన్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబటివ్వ కనీసం 24 గంటల సమయమైన గ్యాప్ తీసుకోవాలి.

చర్మం మెరుపుకోసం.. మనం తీసుకునే ఆహారం సైతం మేని మెరుపుపై ప్రభావం చూపిస్తుంది. అందుకే వేసవి కాంలోనూ చర్మాన్ని తాజాగా మార్చుకోవడానికి, మెరిపించుకోవడానికి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ఫలితంగా మచ్చలేని మెరిసే చర్మం సొంతమవుతుంది.



**ఇరవై నిమిషాల ముందు...** ఏ కాలమైన బయటికి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి. ఎందుకంటే ఇది ఎండ నుంచి మన చర్మాన్ని కాపాడుతుంది. అయితే దీని అవసరం వేసవి కాలంలో మరింత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బయటికి అడుగుపెట్టే ముందు కచ్చితంగా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. అది కూడా బయటికి వెళ్లడానికి కనీసం 20 నిమిషాలు ముందే రాసుకోవాలంట. అంతేకాదు. ఇంటికి చేరుకున్న తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం తప్పనిసరి. అలాగే చర్మాన్ని తేమగా ఉంచుకోవడానికి మాయిశ్చరైజర్ రాసుకోవడమూ మర్చిపోవద్దు. అది కూడా చర్మతత్వాన్ని బట్టి ఎంచుకోవాలి. ❑

# కారప్పొడి రుచులు

## కొబ్బరి పొడి..

కావసలినవి : ఎండుకొబ్బరి చిప్పలు: రెండు, ఎండుమిర్చి: పావుకిలో, వెల్లుల్లి రెబ్బలు : సెనగపప్పు: 3 టేబుల్‌స్పూన్లు, మినపప్పు: టీస్పూను, నూనె: అరటీస్పూను, జీలకర్ర: 3, టేబుల్‌స్పూన్లు, ఉప్పు : తగినంత, కరివేపాకు: పది రెబ్బలు



**తయారుచేసే విధానం :** బాణలిలో నూనె వేసి ఎండుమిర్చి, సెనగపప్పు వేసి వేయించి తీయాలి. తరవాత ఎండు కొబ్బరిముక్కలు, వెల్లుల్లి, కరివేపాకు కూడా వేసి వేయించి చల్లారనివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి.

## పల్లీల పొడి



**కావలసినవి :** పల్లీలు: కప్పు, ఎండుమిర్చి : 12, వెల్లుల్లి రెబ్బలు : ఆరు, జీలకర్ర : 2టీస్పూన్లు, ఎండుకొబ్బరి పొడి : 2, టేబుల్‌స్పూన్లు : ఉప్పు : రుచికి సరిపడా, నూనె : టీస్పూను.

**తయారుచేసే విధానం :** పల్లీలే వేయించి పొట్టు తీసి పక్కన ఉంచాలి. అదే పాన్‌లో నూనె వేసి ఎండుమిర్చి ఓ నిమిషం వేగాక జీలకర్ర వేసి ఓ నిమిషం వేయించి దించాలి. చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. తరవాత వెల్లుల్లి, వేయించిన పల్లీలు కూడా వేసికచ్చాపచ్చాగా పొడి చేసి తీయాలి.

## నల్ల కారం

**కావాలసినవి :** ధనియాలు : కప్పు, మినపప్పు: 3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు : 3 టేబుల్‌స్పూన్లు, ఎండుమిర్చి : 20 కరివేపాకు : 2 రెబ్బలు, చింతపండు : నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, నూనె: 2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడాలి.

**తయారుచేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగాక దనియాలు వేసి వేయించి తీసి చల్లారనివ్వాలి. బాణలిలో సెనగపప్పు, మినపప్పు వేసి వేగనివ్వాలి. తరవాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి తీయాలి. తరవాత చింతపండు, వెల్లుల్లి కూడా వేసి ఓ నిమిషం వేయించి తీయాలి. చల్లారిన తరవాత ఇప్పుడు అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేసి తీయాలి.



## పుదీనా కారం పొడి

**కావలసినవి :** పుదీనా : రెండు కట్టలు (పెద్దవి), నూనె : టీస్పూను మినపప్పు : 3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు: పావుకప్పు, ఎండుమిర్చి : నాలుగు, ఇంగువ : చిటికెడు, చింతపండు : కొద్దిగా, మిరియాలు : అరటీస్పూను, జీలకర్ర : టీస్పూను, ఉప్పు : రుచికి సరిపడా.

**తయారుచేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగాక మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి ఇంగువ, చింతపండు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేసి వేగనివ్వాలి. ఇప్పుడు చల్లారిన తరవాత అన్నీ కలిపి మిక్సీ లో వేసి పొడి చేయాలి.



## వెల్లుల్లి కారం



**కావలసినవి :** ఎండుమిర్చి : 15, వెల్లుల్లి: ఆరు రెబ్బలు, నూనె: 2, టేబుల్‌స్పూన్లు, మినపప్పు : టేబుల్‌స్పూను, చింతపండు : చిన్న నిమ్మకాయంత, ఉప్పు : సరిపడా.

**తయారుచేసే విధానం :** 1. బాణలిలో నూనె వేసి కాగాక ఎండు మిర్చి మినపప్పు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేసి వేగనివ్వాలి. విడిగా మరో పాన్‌లో వెల్లుల్లి రెబ్బలు వేసి వేయించాలి. అన్నీ చల్లారాక మిక్సీలో వేసి పొడి చేయాలి.

## పప్పుల పొడి.

**కావలసినవి :** ఎండు మిర్చి : 30, కొబ్బరి తురుము : 4 టీస్పూన్లు, ఉప్పు : తగినంత, చింతపండు: టేబుల్‌స్పూను, సెనగపప్పు: 2 టేబుల్‌స్పూన్లు, పెసరపప్పు : 2 టేబుల్‌స్పూన్లు, మినపప్పు: 2, టేబుల్‌స్పూన్లు, పంచదార : టీస్పూను, నెయ్యి: 2 టీస్పూను, కరివేపాకు : కొద్దిగా .


**తయారుచేసే విధానం :** బాణలిలో ఎండుమిర్చి, కొబ్బరి వేసి ఐదు నిమిషాలు వేయించి పక్కన ఉంచాలి. తరవాత సెనగపప్పు, పెసరపప్పు, మినపప్పువేసి వేయించి చల్లార నివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మెత్తగా పొడి చేయాలి. బాణలిలో నెయ్యి వేసికాగాక కరివేపాకు వేసి వేయించి పొడిలో కలిపి నిల్వ చేయాలి. ❑



### అంతర్వాణి

# కీడుకు ప్రతికీడు చేయకూడదు..

'అమజ్యా దైవజనుని చూచి-ఇశ్రాయేలువారి సైన్యమునకు నేనిచ్చిన రెండు వందల మణుగుల వెండికి ఏమి చేసెదమని అడిగినందుకు-దీనికంటె మరి యధికముగా యెహోవా నీకు ఇయ్యగలడని ఆ దైవజనుడు ప్రత్యుత్తరమిచ్చెను' (2 దినవృత్తాంతములు 25:9). మననుంచి ఎవరైనా డబ్బుకాని, ఆస్తిపాస్తులు కాని, లేదా ఇతరమైనవి ఏవైనా తీసుకుంటే విశ్వసించడం అన్నివిధాలా మంచిది. కొన్నిసార్లు మనకు నష్టం కలగవచ్చు. అయినా మౌనంగా దేవుడి సన్నిధిలో ప్రార్థించినప్పుడు దేవుడు మరొక మార్గంలో మనకు రెండింతలు ఇస్తాడు. 'యెహోవా మనకు న్యాయాధిపతి యెహోవా మన శాసనకర్త యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును' (యెషయా 33:22), అంతేకాదు 'మనుష్యులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు. రాజులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు' (కీర్తన 118:8).



మనం పోట్లాడం, గొడవలకు దిగడం సహజం. అయితే దేవుడిని విశ్వసించేవారు ఇలాంటి గొడవలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే దేవుడే మనపక్షాన పోరాడి, మనకు న్యాయం చేస్తాడు. లేదా రెండింతలుగా ఇస్తాడు. యోబు గురించి మనకు తెలిసిందే. అతడు తన ఆస్తిపాస్తులన్నింటిని, పిల్లల్ని పోగొట్టుకున్నాడు. కానీ దేవుడియందు విశ్వాసాన్ని విడిచిపెట్టలేదు. తన భక్తిమార్గాన్ని అనుసరించడం మానలేదు. తన నీతిమార్గంలో పయనించడం ఆగిపోలేదు. తద్వారా దేవుడే యోబు పిల్లల్ని బ్రతికించడంతోపాటు ఆస్తిని మరింత అధికంగా పెంచాడు. చాలామంది విశ్వాసులు తమ ఆస్తిపాస్తుల కోసం, డబ్బు కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తుంటారు. అయితే కోర్టులు, పోలీసులను నమ్ముకోవడం కంటే దేవుడిని దేవుడిని నమ్ముకొంటే, ఆయన మనకు న్యాయం చేస్తాడు. కాబట్టి తమకు అన్యాయం జరిగిందని విశ్వాసులు చింతించాల్సిన అవసరం లేదు. దానికోసం పోరాడాల్సిన పని అంతకన్నా లేదు. దేవుడి సన్నిధిలో ప్రార్థిస్తే చాలు, ఆయనయందు విశ్వాసం ఉంచితే తప్పకుండా న్యాయం జరుగుతుంది. ఇది సత్యం. 'ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది' (రోమా 12:19). అలాగని మన శత్రువులు నాశనం కావాలని కోరుకోకూడదు. వారు రక్షణ పొందాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాలి. అప్పుడే దేవుడి దీవెనల్ని మనం పొందగం.

-పి.వాణిపుష్ప



# తొలి టి20లోనే పాక్‌కు అఫ్ఘాన్ షాక్

## పాక్ జట్టుపై అవలీలగా గెలిచిన పసికూన

**షార్జా:** పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ జట్లమధ్య జరిగిన తొలి టి20 మ్యాచ్‌లోనే పసికూన అఫ్ఘాన్ పాకిస్తాన్‌కు చుక్కలుచూపించింది. షార్జా వేదికగాజరిగిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్‌టీమ్ ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ల దెబ్బకు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 92 పరుగులే చేసింది. లక్ష్యఛేదనలో అఫ్ఘాన్ టీమ్ 17.5 ఓవర్లలోనే నాలుగు వికెట్లనష్టంతో 98 పరుగులుచేసి పాక్‌కు చుక్కలు చూపించింది. టి20 క్రికెట్‌చరిత్రలో పాకిస్థాన్‌పై ఆఫ్ఘన్‌జట్టు గెలవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన పాక్ కెప్టెన్ షదాబ్‌ఖాన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కొన్నేళ్లుగా షార్జాలో పాక్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఆఫ్ఘన్ బౌలర్లధాటికి టీమ్ బ్యాటర్లు చేతులెత్తేసారు. ఓపెనర్ మహ్మద్ హ్యారిస్ ఆరుపరుగులతో తొలివికెట్‌గా క్రీజువీడాడు. తర్వాత తాహిర్ 16 పరుగులు,ఇమాద్ వసీమ్ 18, షదాబ్‌ఖాన్ 12, అస్రఫ్ రెండు,నసీమ్‌షా రెండు పరుగులతోపాటు సాఫిక్, ఆజామ్‌ఖాన్‌లు పరుగులులేకుండానే పెవిలియన్‌కు చేరారు. టీమ్‌లో ఇమామ్ వసీమ్‌చేసిన 18 పరుగులే టాప్‌స్కోరుగా నిలిచింది. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫరూఖీ, ముజీబ్, నబీ తలోరెండు అజ్రతుల్లా నవీన్ ఉల్‌హాల్, రషీద్‌ఖాన్ ఒక్కో వికెట్‌తీసారు. లక్ష్యఛేదనలో ఆఫ్ఘన్‌టీమ్ కూడా మొదట తడబడింది.ఓపెనర్లు రహ్మాతుల్లా216, ఇబ్రహీం తొమ్మిదితోపాటు గుల్బుద్దీన్‌నబీ పరుగులు లేకుడానే తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. మహ్మద్‌నబీ మాత్రం 38 బంతుల్లో మూడు ఫోర్లు ఒక సిక్స్‌తో 38 పరుగులు సాధించాడు. చివరివరకూ క్రీజులో నిలిచాడు. ఆతడికి కరీమ్ (7), నజీబుల్లా జర్దాన్(17) అండగా నిలిచారు. దాంతో 17.5 ఓవర్లలో ఆఫ్ఘనిస్తాన్ నాలుగు వికెట్లనష్టానికి 98 పరుగులతో విజయం సాధించింది. పాక్ బౌలర్లలో ఇస్రానుల్లా రెండు, నసీమ్‌షా, ఇమాద్‌వసీమ్ చెరో వికెట్ తీసారు.

## శ్రీలంకపై తొలి వన్డేలో

# కివీస్ సూపర్ విక్టరీ

## 198 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి




**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌గడ్డపై శ్రీలంకతో జరుగుతున్న వన్డేసిరీస్‌లో కివీస్‌జట్టు తొలి వన్డేలో విజయం సాధించింది. ఆక్లాండ్ వేకదిగా జరిగిన తొలి వన్డేలో కివీస్ బౌలర్ల దెబ్బకు శ్రీలంక టీమ్ 198 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో కివీస్ ప్రస్తుతం ఆధిక్యంలో ఉంది. రెండో వన్డే మంగళవారం జరుగుతుంది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 49.3 ఓవర్లలో 274 పరుగులుచేసింది. జట్టులో ఓపెనర్ ఫిన్ అలెన్ 51పరుగులు చేసాడు. డారలనఈమిచెల్ 47, గ్లెన్ ఫిలిప్స్ 39, రచిన్‌రవీంద్ర 49 పరుగులతోచెప్పుకోదగిన స్కోరుచేసారు. మరో మూడు బంతులు మిగిలి ఉండగానే కివీస్ ఆలౌట్ అయింది. శ్రీలంక బౌలర్లలో కరుణరత్నే నాలుగు, రజిత లాహిరుకుమార రెండేసి వికెట్లు, మధుశంక, శనక చెరోవికెట్‌తీసారు. 275 పరుగుల లక్ష్యఛేదనలో శ్రీలంక టీమ్ మొదటినుంచి వికెట్లు నష్టపోయింది. ఓపెనర్లు నిశాంక తొమ్మిది, ఫెర్నాండో నాలుగు పరుగులుచేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. తర్వాత వచ్చిన కుశాల్‌మెండిస్ 16 బంతులు ఆడినా పరుగులు రాలేదు. అసలంక తొమ్మిది, కెప్టెన్ శనక వంటివారు సైతం క్రీజును వీడారు. వనిందు హసరంగ రెండు, రజిత ఐదు, తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. ఏంజెలో మాథ్యూస్ 18 పరుగులుచేస్తే చమిక కరుణరత్నె 11, లాహిరుకుమార పదిపరుగులు మాత్రమే డబుల్ డిజిట్‌స్కోరును చేసారు. కివీస్ బౌలర్లలో హెనీ సిప్లీ ఐదు వికెట్లు తీస్తే డార్లీ మిచెల్,టిక్నర్ చెరో రెండు వికెట్లుతీసారు. ఓవరాల్‌గా 19.5 ఓవర్లలోనే శ్రీలంక 76 పరుగులకే ఆలౌట్ అయింది.



# బాక్సింగ్‌లో తొలిస్వర్ణం

## 48 కిలోల విభాగంలో నీతూఘంగాన్ విజయం

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోజరుగుతున్న మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలి స్వర్ణం సాధించింది. 48 కిలోల విభాగం ఫైనల్ బౌట్‌లో నీతూ ఘంగాన్ మంగోలియాకు చెందిన లుట్సాయ్‌ఖాన్ అల్‌టాంట్ సెట్‌సెగ్‌పై 5:0 తేడాతో విజయంసాధించి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తొలి స్వర్ణం కైవసంచేసుకుంది. హర్యానాకు చెందిన 22 ఏళ్ల నీతూ 2022 బర్మింగ్ హామ్ కామన్వెల్త్ క్రీడల్లోనూ స్వర్ణం గెలిచి వెలుగులోకి వచ్చింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో తొలి బౌట్‌నుంచి ఆధిపత్యంతో ఉన్న నీతూ తొలిమూడు బౌట్‌లను రిఫరీమ్యాచ్‌ను నిలిపివేయడంతో (ఆర్‌ఎస్‌సి) విజయం సాధించింది. సెమీస్‌లో కజకిస్తాన్‌కు చెందిన అలువా బాల్కిబెకోవాపై 5:2 తేడాతో విజయం సాధించిన ఘంగాన్‌ఫైనల్‌లో మంగోలియా బాక్సర్‌ను మట్టికరిపించి పసిడిపతకం పట్టింది. ఈరోజే జరిగిన మరో పసిడిపోరులో సావిటీ బూరా 81 కిలోల విభాగంలో తన అదృష్టం పరీక్షించుకోనుంది. ఆదివారం జరిగే మరో రెండు పసిడిపోరాటాల్లో లవ్లీనా బోర్గోహైన్ 75 కిలోలు, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో వేరువేరు ప్రత్యర్థులతో తలపడనున్నారు.

# ఉప్పల్ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ ప్రాక్టీస్ షురూ



**హైదరాబాద్:** క్రికెట్ అభిమానులను ఎంతో అలరించే క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 మరికొన్నిరోజుల్లోప్రారంభం అవుతుండగా జట్లు అన్నీ కూడా ప్రాక్టీస్‌సెషన్‌లో మునిగి తేలుతున్నాయి. ఆహ్మదాబాద్ వేదికగా తొలిమ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, సీఎస్కే జట్లమధ్య జరుగుతుంది. ఇప్పటికే మెగా లీగ్‌కోసం జట్లు అన్నీ కూడా నెట్‌ప్రాక్టీస్‌చేస్తున్నాయి. అదేదారిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుసైతం ఉప్పల్ మైదానంలో నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్‌చేస్తోంది. జట్టు బ్యాటర్ హ్యారీబ్రూక్ నెట్‌ప్రాక్టీస్ విడియోను ఎస్సార్‌హెచ్ ట్వీట్‌చేసింది. నెట్స్‌లో ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్న బ్రూక్ భారీసిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఐపిఎల్ 2023 మినీ వేలంలో ఇంగ్లండ్ విధ్వంసకర ఆటగాడు హ్యారీబ్రూక్‌ను 13.25 కోట్లభారీ ధర వెచ్చించి ఎస్సార్‌హెచ్ కొనుగోలుచేసింది. బ్రూక్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. తన సూపర్‌ఫామ్‌ను ఐపిఎల్‌లో కూడా కొనసాగించాలని ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఎస్ఆర్‌హెచ్‌తన తొలిమ్యాచ్ ఏప్రిల్ రెండున ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది.

# మ్యాక్స్‌వెల్‌కు ఫిట్‌నెస్ సమస్య!



**బెంగళూరు:** పంజాబ్‌కింగ్స్ తరహాలోనే ఆర్జీబీ ఫ్రాంచైజీకి షాక్ తగులుతోంది. ఆర్సీబీ పవర్‌హిట్టర్ గ్లెన్ మాక్స్‌వెల్ తాను పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తోలేనని స్వయంగాప్రకటించాడు. ఎడమకాలిగాయానికి గత ఏడాది సర్జరీచేయించుకున్న ఈ ఆసీస్‌క్రికెటర్ కొన్ని నెలలపాటు ఆటకి దూరంగా ఉన్నాడు. ఇటీవలే భారత్ ఆస్ట్రేలియా మధ్య ముగిసిన మూడు వన్డేల సిరీస్‌తో టీమ్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చినా ఒక్క మ్యాచ్‌లోమాత్రమే ఆడాడు. అదికూడా తొలి వన్డేలోకావడంతో మళ్లీ గాయపడినట్లు అనుమానాలు వచ్చాయి.

ఈనెల 31నుంచి ఐపిఎల్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో ఇప్పటికే బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ టీమ్‌ప్రాక్టీస్ ప్రారంభించింది. మాజీ కెప్టెన్ కోహ్లీతోపాటు సీనియర్లు శనివారమే బెంగళూరుకు చేరుకున్నారు.

ఆర్సీబీ టీమ్‌కి సుదీర్ఘకాలం ఆడిన ఎబి డివిలియర్స్, గ్రిస్‌గేల్‌లేని హాఫ్‌ఆఫ్‌ఫేమ్‌లో ఆజట్టు ఫ్రాంచైజీ చేర్చబోతోంది. వారి జెర్సీనెంబర్లు 17, మరోటి 333కి కూడా రిటైర్మెంట్ ఇస్తోంది. ఈ ఇద్దరితోపాటు ఈరోజు విరాట్‌కోహ్లీకూడా బెంగళూరుకి చేరాడు.

ప్రాక్టీస్‌లో ఉన్న గ్లెన్ మాక్స్‌వెల్ తన ఫిట్‌నెస్‌పై స్పందించాడు. తన కాలు బాగుపడినా పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌కు మరికొన్ని నెలలు పడుతుందని, టోర్నీ మొత్తం ఆడాలనే ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు. ఫిట్‌నెస్‌లేకపోవడంతోనే అన్ని మ్యాచ్‌ల్లో ఆడలేకపోయాడు.

# వాణిజ్యం

# క్రెడిట్ స్యూయిస్‌పై యుబిఎస్ విలీనం ఎఫెక్ట్

**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా బ్యాంకింగ్ రంగంలోకి వచ్చిన సంక్షోభం సెగలు అటుతిరిగి ఇటు తిరిగి ఇప్పుడు భారతదేశాన్ని కూడా తాకుతున్నాయి. అయితే ఈ క్రమంలో నష్ట పోతున్నది మాత్రం వేల సంఖ్యలో ఉద్యోగులే. మరోపక్క ఈ గందరగోళం ఇన్వెస్టర్లకు భారీగా ఆర్థిక నష్టాలను కలిగిస్తోంది. తాజాగా యూరప్‌లోని అతిపెద్ద బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ కుప్పకూలడంతో దానిని కాపాడేందుకు రెగ్యులేటరీలు చర్యలు చేపట్టాయి. దీంతో క్రెడిట్ స్యూయిస్-యుబిఎస్ విలీనమై ఒకే సంస్థగా మారిపోనున్నాయి.





వివరాల ప్రకారం ఈ మెర్జర్ డీల్ 3.25 బిలియన్ డాలర్లకు జరిగిందని తెలుస్తోంది. స్విస్ అధికారులు దీనిని దగ్గరుండి పూర్తి చేసినట్లు సమాచారం. అయితే రెండు బ్యాంకులను విలీనం చేయాలనే నిర్ణయం భారతదేశంలోని ఉద్యోగాలపై పెద్ద ప్రభావాన్ని చూపుతోంది. దేశంలోని మూడు నగరాల్లో ఈ కంపెనీలకు చెందిన దాదాపు 14వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశంలో యుఎస్‌బి, క్రెడిట్ స్యూయిస్ రెండింటి సాంకేతిక కేంద్రాలు స్విస్ ప్రభుత్వ మద్దతుతో స్వాధీనం చేసుకున్న తర్వాత భారీ దెబ్బకు గురవుతాయి. ఈ టెక్నాలజీ సెంటర్లలో దాదాపు 7వేల మంది భారతీయులు పనిచేస్తున్నారు. తాజా విలీనం తర్వాత ఖర్చులను తగ్గించేందుకు యుబిఎస్ దృష్టిసారించవచ్చని తెలుస్తోంది. ఉద్యోగుల కోతల గురించి కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయనప్పటికీ, 2027నాటికి కంబైన్డ్ కంపెనీ వార్షిక వ్యయాన్ని 8 బిలియన్ డాలర్లకుపైగా తగ్గించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మొత్తం గత సంవత్సరం క్రెడిట్ స్యూయిస్ చేసిన ఖర్చుల్లో సగం. చర్చలు ముగిసి డీల్ పూర్తియ్యేంత వరకు క్రెడిట్ స్యూయిస్ ఉద్యోగులను ప్రత్యర్థులుగానే చూడాలని, వారిని వ్యాపారానికి సంబంధించిన ఎలాంటి రహస్యాలను వెల్లడించొద్దని యుబిఎస్ సిఇఒ రాల్ఫ్ హామర్స్ ఉద్యోగులకు మెమో ద్వారా వెల్లడించారు. ఇదే సమయంలో బ్యాంకుపై ఎలాంటి ఆందోళనలు వద్దని క్రెడిట్ స్యూయిస్ చైర్మన్ ఆక్సెల్ లెమాన్, సిఇఒ ఉల్రిచ్ కోర్నర్ ఉద్యోగులను కోరారు. అయితే ఎలాంటి ఉద్యోగాలను తొలగించడానికి అవకాశం ఉందో గుర్తించే పనిలో కంపెనీ ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇంటెల్ సహ వ్యవస్థాపకుడు మృతి




**శాన్‌ఫ్రాన్సిస్కో, మార్చి 25:** ఇంటెల్ కార్పొరేషన్ సహ-వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ అయిన గోర్డాన్ మూర్ 94 సంవత్సరాల వయస్సులో మరణించినట్లు కంపెనీ ప్రకటించింది. శుక్రవారం హవాయిలోని తన ఇంట్లో కుటుంబసభ్యుల సమక్షంలో తుదిశ్వాస విడచినట్లు గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ చిప్‌ల రూపకల్పన, తయారీలో ముఖ్యమైన పాత్ర పోషించిన మూర్, సిలికాన్ వ్యాలీ మార్గదర్శకుడిగా, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులలో కొత్త ఆవిష్కరణలకు నాంది పలికారు. మూర్, అతని సహచరుల రాబర్ట్ నోయిస్, ఆండ్రూ గ్రోవ్‌తో కలిసి జులై 1968లో ఇంటెల్‌ను స్థాపించారు. తర్వాత కాలంలో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సెమీకండక్టర్ల తయారీ సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం ప్రపంచంలోనే 80శాతం కంప్యూటర్లకు ఈ సంస్థే మైక్రోప్రాసెసర్‌లను సరఫరా చేస్తుంది. మూర్ 1975 వరకు ఇంటెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా, 1979లో బోర్డ్ చైర్మన్‌గా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, 1997 వరకు చైర్మన్‌గా ఉన్నాడు. 2023లో ఫోర్బ్స్ మ్యాగజైన్ మూర్ నికర సంపదను 7.2బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. 2000 సంవత్సరంలో తన భార్యతో కలిసి, గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. మూర్ 2002లో అప్పటి అమెరికా ప్రెసిడెంట్ జార్జ్ డబ్ల్యూడాట్ బుష్ నుంచి ఆ దేశ అత్యున్నత పురస్కారం మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను అందుకున్నాడు. మూర్ 1965లో రాసిన ఒక వ్యాసం ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందింది. ముఖ్యంగా రానున్న కాలంలో టెక్నాలజీ పెరుగుదలలో భాగంగా మైక్రోచిప్‌లపై ట్రాన్సిస్టర్ల సంఖ్య ప్రతి యేడాది పెరుగుతుందని, కంప్యూటర్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రెట్టింపవుతుందంటూ ఆయన చెప్పిన సిద్ధాంతం 'మూర్స్ లా' గా పేరుగాంచింది. అలాగే చిప్‌ల కారణంగా ఆటోమొబైల్, కంప్యూటర్లు, కమ్యూనికేషన్‌తో సహా వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని అప్పుడే మూర్ తన వ్యాసంలో పేర్కొన్నాడు.

# బ్యాంకులకు 15 రోజులు సెలవులు




**ముంబై, మార్చి 25:** వచ్చే నెలలో ఏకంగా 15 రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. సెలవులు, పండుగలు కలిసి ఏప్రిల్‌లో మొత్తం 15 రోజుల పాటుబ్యాంకులు తెరుచుకోవు. ఏయే రోజుల్లో సెలవు ఉందో తెలిస్తే, మనం బ్యాంకు పనులకు ఎటువంటి ఆటంకాలూ లేకుండా జరుపుకోవచ్చు. ఏప్రిల్ 1 కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజు బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 2, 9, 16, 23, 30 ఆదివారం కాబట్టి దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. మహావీర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 4నవివిధ నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఏప్రిల్ 5 బాటూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 7న గుడ్‌ఫ్రైడే కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 8 రెండో శనివారం, 22 నాలుగో శనివారం కావడంతో ఆ రోజుల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బ్యాంకులకు సెలవు. ఏప్రిల్ 15న వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పండుగలు జరుపుకుంటారు. కాబట్టి ఆయా ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవులు ప్రకటించారు. షాబ్ ఇ బకర్ కారణంగా ఏప్రిల్ 18న జమ్మూ అండ్ శ్రీనగర్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఈద్ ఉల్ ఫీతర్‌తో ఏప్రిల్ 21న అగర్తల, జమ్ము, కొచ్చి, శ్రీనగర్, తిరువనంతపురం ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవు.

# ఎల్‌ఐసి పెట్టుబడులపై పరిమితి!

**న్యూఢిల్లీ, మార్చి 25:** అదానీ గ్రూప్ వ్యవహారంలో ఎల్‌ఐసిపై విమర్శలు వచ్చిన వేళ ఆ సంస్థ అప్రమత్తమైంది. రుణ, ఈక్విటీ పెట్టుబడులపై పరిమితి విధించాలని యోచిస్తోంది. దీనిపై తర్వాత బోర్డులో నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ వెలువరించిన నివేదికతో అదానీ షేర్లు భారీగా పతనం అయిన సంగతి విదితమే. దీంతో ఈ గ్రూప్ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన ఎల్‌ఐసి కూడా భారీగా తన పెట్టుబడుల విలువ కోల్పోయింది. దీంతో ఎల్‌ఐసిపై విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సంస్థలు, గ్రూప్ కంపెనీలు, ఒకే ప్రమోటర్ కలిగిన కంపెనీలకు ఇచ్చే రుణ, ఈక్విటీ పెట్టుబడులపై పరిమితి విధించాలని ఎల్‌ఐసి యోచిస్తోందని తెలిసింది. ఆ కంపెనీ మొత్తం ఈక్విటీల్లో 10 శాతం, రుణాలో 10 శాతం వరకు మాత్రమే పెట్టుబడి పెట్టేందుకు ప్రస్తుతం వీలుంది. అయితే ఈ పెట్టుబడులపైనా ఓ పరిమితి విధించుకోవాలని ఎల్‌ఐసి భావిస్తోంది. ఎంత శామనేది బోర్డులో నిర్ణయించే అవకాశం ఉంది. అదానీ గ్రూప్ కంపెనీలో ఎల్‌ఐసి 30వేల కోట్లు పెట్టుబడి పెట్టింది. దాదాపు రూ.6వేల కోట్ల మేర రుణాలు ఇచ్చింది. పరిమితి విధించే అంశంపై అటు ఎల్‌ఐసి గానీ, ఆర్థిక శాఖ గానీ స్పందించలేదు.

# ఈవీలకు సబ్సిడీలు పొడిగింపునకు సిఫారసులు



**న్యూఢిల్లీ, మార్చి 25:** ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను పెంచడానికి, ప్రజలకు వీటి పట్ల అవగాహన కల్పించడానికి ఫేమ్ ఇండియా పథకం కింద ప్రయోజనాలను మరో రెండేళ్లు పొడిగించాలని పార్లమెంటరీ కమిటీ ప్రభుత్వానికి సూచించింది. పార్లమెంటరీ ప్యానెల్ లోక్‌సభలో ఈవీల గురించి సమర్పించిన నివేదికలో ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. ఫేమ్ ఇండియా పథకం ద్వారా ఈవీలను ప్రోత్సహించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని తొలగించడం వల్ల మార్కెట్లో ఈ రంగంలో భారీ మార్పులు వస్తాయి. ఈవీల ధరలు భారీగా పెరుగుతాయి. ఇప్పటికే పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లు కూడా దీనిలో పాలుపంచుకున్నాయి. ఈ పథకాన్ని ఆపివేయడం వల్ల స్టార్టప్‌లు, వివిధ ఈవీ పరిశ్రమలు భారీ ఎత్తున నష్టపోతాయి. కాబట్టి ఫేమ్-2 పథకాన్ని మార్చి 31, 2024 తర్వాత అదనంగా రెండేళ్లపాటు పొడిగించాలని కమిటీ తన నివేదికలో తెలిపింది. కమిటీ నివేదిక ప్రకారం, ఫేమ్-3ని ప్రవేశపెట్టి బ్యాటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్, గ్రీన్ మొబిలిటీ లక్ష్యాలను ప్రజలకు చేరవేయాలని సూచించింది. తక్కువ వడ్డీ, తక్కువ జిఎస్‌టి వంటి ప్రోత్సాహకాల ద్వారా హైబ్రిడ్, హైడ్రోజన్ ఇంధన సెల్ వాహనాలు వంటి ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ప్రచారం చేయాలని తెలిపింది. సోలార్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు గురించి కూడా ప్రభుత్వం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని పేర్కొంది.

# మూడేళ్లలో ఇ-కామర్స్ మార్కెట్ విలువ రూ.15 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారతీయ ఇ-కామర్స్ మార్కెట్ విలువ రాబోయే మూడేళ్లలో సుమారు రూ.15.20 లక్షల కోట్లకు పెరుగుతుందని ఓ నివేదిక అంచనా వేసింది. గతేడాది నాటికి ఇది రూ.6.82 లక్షల కోట్లు ఉండగా, యుపిఐ లావాదేవీల ద్వారా ఈ వృద్ధి సాధ్యమవుతుందని గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ సొల్యూషన్స్ సంస్థ ఎఫ్ఐఎస్ తన నివేదికలో వెల్లడించింది. రియల్ టైమ్ పేమెంట్స్‌కు సంబంధించి మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయడం ద్వారా భారత్ యుపిఐచెల్లింపుల విభాగంలో గ్లోబల్‌లీడర్‌గా ఎదిగిందని ఎఫ్ఐఎస్ అభిప్రాయపడింది. దేశంలో నగదు వినియోగం క్రమంగా తగ్గుతోంది. 2019లో పాయింట్ ఆఫ్ సేల్ వాటా మొత్తంలావాదేవీల్లో 71శాతం ఉండగా, 2022నాటికి ఇది 27శాతానికిదిగివచ్చింది. 2023 జనవరిలో యుపిఐ లావాదేవీల సంఖ్య 74శాతం వృద్ధి చెందింది. దీనికి ఇ-కామర్స్ చెల్లింపుల్లో 53 శాతం పెరుగుదల ఎంతో దోహదపడిందని 2026 నాటికి 195 శాతం వృద్ధిని సాధించగలదని నివేదిక తెలిపింది. 2020 మార్చి నుంచి 2022 ఆగస్టు మధ్య యుపిఐ లావాదేవీల సంఖ్య 427శాతంతో భారీ వృద్ధిని సాధించింది. డిజిటల్ వ్యాలెట్ల లావాదేవీలు 2026 నాటికి విలువపరంగా 88శాతం పెరుగుతాయని అంచనా వేస్తున్నట్లు నివేదిక పేర్కొంది.

# నామినేషన్ లేకుంటే డీమ్యాట్ ఖాతా క్లోజ్

**ముంబై, మార్చి 25:** డీమ్యాట్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఈ విషయంపై దృష్టిపెట్టాల్సిందే. మార్చి 31 నాటికి ప్రతి ఒక్కరూ తమ ఖాతాకు సంబంధించిన నామినేషన్ ఇవ్వాలి. లేదంటే నామినేషన్ ఆప్ట్ అవుట్ ఆప్షన్‌ను అయినా ఎంపిక చేసుకోవాలి. లేదంటే అటువంటి డీమ్యాట్ ఖాతాలను ఫ్రీజ్ చేస్తారు. దాంతో డీమ్యాట్ ఖాతలోఉన్న షేర్లను విక్రయించడానికి వీలుండదు. నామినేషన్ సమర్పించిన తర్వాతే ఫ్రీజ్ చేసిన ఖాతాలను తిరిగి యాక్టివేట్ చేస్తారు. మార్చి 31 నాటికి మీ డీమ్యాట్ ఖాతాకు సంబంధించి నామినేషన్ ఆప్ట్ ఇన్ లేదా ఆప్ట్ అవుట్ ఎంపిక చేసుకోవాలని ఎన్ఎస్ డీఎల్ తన కస్టమర్లకు సూచించింది. నిజానికి 2022 మార్చితో తొలి గడువు ముగిసింది. సెబి మరో యేడాది దీనికి గడువు ఇచ్చింది. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సింది ఏమిటంటే, ఇప్పటికే తమ డీమ్యాట్ ఖాతాకు సంబంధించి నామినేషన్‌ను రిజిస్టర్ చేసిన వారు, తాజాగా ఏమీ చేయనక్కర్లేదు. మార్చి 31 తర్వాత కూడా వారి ఖాతాలు పనిచేస్తాయి. ఇప్పటి వరకు నామినేషన్ ఇవ్వని వారికే తాజా నిబంధనలు వర్తిసాయి. నామినేషన్‌కు ఉన్న ప్రాధాన్యం ఏ పాటిదో అందరికీ తెలిసే ఉంటుంది. ఖాతా తెరిచే సమయంలో దీని గురించి చాలా మంది పట్టించుకోరు. దీంతో ఖాతాదారు మరణించిన సందర్భాల్లో దాన్ని క్లెయిమ్ చేసుకోవడానికి కుటుంబసభ్యులు లేదా వారసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకునే సెబి ఈ నిబంధన తీసుకొచ్చింది. ప్రతి ఒక్కరూ తమ డీమ్యాట్ ఖాతాలో మై అకౌంట్ లేదా ప్రొఫైల్‌కు వెళితే నామినేషన్ ఆప్షన్ కనిపిస్తుంది. ఆన్‌లైన్‌లో అంతా డిజిటల్ గానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. గట్టిగా 5 నిమిషాలు పట్టదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.